అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 11-10-2024
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి: 10 | సంచిక: 283 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల: 6.50

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ - కరీంనగర్

గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో గీత కార్మికులకు ఆధునిక టెక్నాలజీతో తయారుచేసిన కాటమయ్య రక్ష కిట్లు (సేఫ్టీ కిట్లు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గీత కార్మికులు చెట్టుపై నుంచి పడకుండా ఈ సేఫ్టీ కిట్లను పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. గురువారం వంద అసెంబ్లీ నియోజకవర్గాల్లో పదివేల కిట్లను గీత కార్మికులకు పంపిణీ చేసినట్టు తెలిపారు. గీత కార్మికులందరూ కిట్లను సద్వినియోగం చేసుకునేలా సంఘం నాయకులు, అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో వేయి మంది గీత కార్మికులకు పైగా సేఫ్టీ కిట్ల వినియోగంపై శిక్షణ ఇచ్చామన్నారు. ఐఐటీ హైదరాబాద్ వారు ఈ కిట్టు నాణ్యతను ధ్రువీకరించారని, రాష్ట్రంలోని 1,85,000 మంది గీత కార్మికులందరికీ అందిస్తామన్నారు. ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నదని శుక్రవారం హుస్నాబాద్, ధర్మపురి, మానకొండూర్, మంథనిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ.180 కోట్లు ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. వసతి గృహాలను, గురుకులాలను అధికారులు సందర్శించి విద్యార్థులకు సౌకర్యాలు అందుతున్నాయో, లేదో తెలుసుకోవాలన్నారు.

విద్యా స్వేచ్ఛను హరిస్తున్నారు

- వర్సిటీలలో హిందుత్వ ఎజెండా
- విద్యార్థుల నిరసనలకు కళ్లెం
- ఉన్నత విద్యపై పట్టు కోసం రాష్ట్రాలతో లడాయి
- గత దశాబ్ద కాలంలో దిగజారిన సూచిక



న్యూఢిల్లీ : గత పదేండ్ల కాలంలో విద్యా స్వేచ్ఛకు సంబంధించిన సూచికలో మన స్థానం పడిపోతూ వస్తోంది. స్కాలర్స్ ఎట్ రిస్క్ (సార్) అకడమిక్ ఫ్రీడం మానిటరింగ్ ప్రాజెక్ట్ ప్రచురించిన వార్షిక నివేదిక ఈ విషయాన్ని తెలియజేసింది. సార్ నెట్‌వర్క్‌లో కొలంబియా యూనివర్సిటీ, డ్యూక్ యూనివర్సిటీ, న్యూయార్క్ యూనివర్సిటీ సహా వివిధ దేశాలకు చెందిన 665 విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. భారత్, ఆఫ్ఘనిస్తాన్, చైనా, కొలంబియా, జర్మనీ, హాంగ్‌కాంగ్, ఇరాన్, ఇజ్రాయిల్, నికరాగ్వువా, నైజీరియా, ఆక్రమిత పాలస్తీనా భూభాగం, రష్యా, టర్కీ, సూడాన్, ఉక్రెయిన్, బ్రిటన్, అమెరికా దేశాలలో పరిస్థితులను ఈ నివేదిక విస్తృతంగా పరిశీలించింది. గతేడాది జూలై 1వ తేదీ నుంచి ఈ ఏడాది జూన్ 30 వరకూ 51 దేశాల్లో ఉన్నత విద్యా సంస్థలపై జరిగిన 391 దాడులను నివేదికలో ప్రస్తావించింది.

నివేదికలో ఏముంది?

2013-2023 మధ్యకాలంలో భారత్‌లో విద్యాపరమైన స్వేచ్ఛ 0.6 పాయింట్ల నుంచి 0.2 పాయింట్లకు పడిపోయిందని నివేదిక ఎత్తిచూపింది. 'భారతదేశంలో విద్యార్థులు, అధ్యాపకుల స్వేచ్ఛకు ముప్పు వాటిల్లుతోంది. విశ్వవిద్యాలయాలు, వాటి విధానాలపై హిందూ జాతీయతావాద ఎజెండాను రుద్దేందుకు, వాటిపై రాజకీయ ఆధిపత్యం చెలాయించేందుకు అధికార బీజేపీ ప్రయత్నిస్తోంది. విద్యార్థుల నిరసనలకు కళ్లెం వేయాలని చూస్తోంది' అని తెలిపింది. భారతదేశంలో విద్యాపరమైన స్వేచ్ఛ పూర్తిగా పరిమితం చేయబడిందని సూచిక వివరించింది. 1940వ దశకం మధ్య కాలం తర్వాత ఈ సూచిక ఇంతలా దిగజారడం ఇదే మొదటిసారి. విశ్వవిద్యాలయ ప్రాంగణాలలో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు అమలు చేస్తోందంటూ నివేదిక కొన్ని ఉదాహరణలను ప్రస్తావించింది.

రాష్ట్రాలతో కయ్యం

విద్యార్థుల భావ ప్రకటనా స్వేచ్ఛపై ఆంక్షలు విధిస్తూ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, సౌత్ ఆసియన్ యూనివర్సిటీ నూతన విధానాలు ప్రకటించాయి. అకడమిక్ భవనాల సమీపంలో విద్యార్థులు నిరసన తెలపకూడదని జేఎన్‌యూ అంటుంటే క్యాంపస్‌లో అసలు నిరసన ప్రదర్శనలే జరపకూడదని ఎస్ఏయూ నిషేధం విధించింది. ఉన్నత విద్యపై పట్టు కోసం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో తలపడుతోంది. ఉదాహరణకు కేరళలో గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఒక చట్ట సవరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో లడాయి పెట్టుకున్నారు. రాష్ట్ర యూనివర్సిటీల ఛాన్సలర్ పదవి నుంచి గవర్నరును తప్పించడమే ఆ సవరణ ఉద్దేశం. ప్రతిపాదిత సవరణకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపకుండా మీనమేషాలు లెక్కించడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లో కూడా రాష్ట్రాలతో కేంద్రం ఇలాంటి పేచీలే పెట్టుకుంటోందని నివేదిక తెలిపింది.

అధ్యాపకులపై వేధింపులు

కేంద్ర ప్రభుత్వ ఒత్తిడి కారణంగా ఓ ప్రొఫెసర్ తన ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అశోకా యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సవ్యసాచి దాస్ గత సంవత్సరం జూలై 25న ఓ పత్రాన్ని సమర్పించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆయన అందులో ఆరోపించారు. అమెరికాకు చెందిన ప్రయివేటు సంస్థ నేషనల్ బ్యూరో ఆఫ్ రీసెర్చ్ నిర్వహించిన ఓ సదస్సులో ఆయన ఈ పత్రాన్ని సమర్పించారు. ఈ పత్రంపై ప్రజలు ఆసక్తి చూపడంతో బీజేపీ నేతలు దానిపై నేరుగా దాడి చేశారు. విద్యా సంబంధమైన కార్యకలాపాలపై విధించిన మరికొన్ని ఆంక్షలను కూడా నివేదిక ప్రస్తావించింది. ఆర్ఎస్ఎస్‌ను విమర్శించినందుకు బ్రిటన్‌కు చెందిన ప్రొఫెసర్ నటాషా కౌల్‌ను దేశంలోకి అనుమతించలేదు. పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతున్న జేఎన్‌యూ, జామియా మిల్లియా యూనివర్సిటీ, ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన 200 మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. జేఎన్‌యూలో రాజకీయ సిద్ధాంత ప్రొఫెసర్ నివేదితా మీనన్ ఉదంతాన్ని కూడా నివేదిక ఎత్తిచూపింది. ఏబీవీపీకి చెందిన విద్యార్థులు మార్చి 12న ఆమెను అవహేళన చేసి వేధించారు. బాంబే ఐఐటీలో అచిన్ వనాయక్ ప్రసంగాన్ని రద్దు చేశారు. ఆయన రచనలు విమర్శనాత్మకంగా ఉంటాయి. వనాయక్ యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీలో రాజకీయ శాస్త్ర విభాగం అధిపతిగా పనిచేశారు.

ఫోర్బ్స్ జాబితాలో మళ్లీ టాప్ ప్లేస్‌లోకి ముకేశ్

- 119.5 బిలియన్ డాలర్లకు చేరిన సంపద
- రెండోస్థానంలో అదానీ

న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మెన్ ముకేశ్ అంబానీ మరోసారి ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈసారి టాప్-100లో చోటు సంపాదించిన సంపన్నులు సంపద తొలిసారి నికర విలువలో ట్రిలియన్ డాలర్లు దాటినట్టు నివేదిక పేర్కొంది. ఇది భారత్‌లో వ్యాపార వృద్ధి, ఆర్థిక శక్తిని ప్రదర్శిస్తుందని నివేదిక పేర్కొంది. రిలయన్స్ ఇన్వెస్టర్లకు దీపావళి కానుకగా ముకేశ్ అంబానీ ఇటీవల బోనస్ షేర్లను ప్రకటించారు. గత సంవత్సరంలో ముకేశ్ అంబానీ భారీ లాభాలను ఆర్జించారు. ఆదాయం 27.5 బిలియన్ డాలర్లు పెరిగి 119.5 బిలియన్లకు చేరుకుంది. ప్రస్తుత నికర విలువ 108.3 బిలియన్ డాలర్లతో ప్రపంచంలో 13వ సంపన్న వ్యక్తిగా నిలిచినట్లు ఫోర్బ్స్ పేర్కొంది.

ఫోర్బ్స్ సంపన్నుల జాబితాలోని టాప్ వంద మంది వ్యక్తుల్లో 2024లో మొత్తం సంపద 1.1 ట్రిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరిందని పేర్కొంది. 2023లో 799 బిలియన్ డాలర్ల ఉండేదని.. ఇది ప్రస్తుతం 40శాతం వరకు పెరిగిందని చెప్పింది. బలీయమైన స్టాక్ మార్కెట్, ఐపీఓలు, మ్యూచువల్ ఫండ్స్ ధనవంతులను కుబేరులుగా మారుస్తందని ఫోర్బ్స్ పేర్కొంది. గత ఏడాది నుంచి బీఎస్ఈ సెన్సెక్స్ 30శాతం లాభపడడంతో మార్కెట్ రికార్డు స్థాయికి చేరుకుంది. ఫలితంగా జాబితాలో ఉన్న వారిలో 80శాతం కంటే ఎక్కువ మంది సంపన్నులు, 58 మంది తమ నికర విలువకు బిలియన్ డాలర్ల సంపదను జోడించినట్లు ఫోర్బ్స్ పేర్కొంది. ఇక ఈ జాబితాలో 116 బిలియన్ డాలర్ల సంపదతో అదానీ గ్రూప్ చైర్మెన్ గౌతమ్ అదానీ రెండోస్థానంలో నిలిచారు. ఆయన సోదరుడు వినోద్ అదానీతో కలిసి 48 బిలియన్ డాలర్ల సంపదను జోడించి.. ఈ ఏడాది అత్యధిక డాలర్ గెయినర్స్‌గా నిలిచారని పేర్కొంది.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో అపశృతి

- ఓ వ్యక్తికి విద్యుద్ఘాతం
- ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి



నవతెలంగాణ - నెక్కొండ

సద్దుల బతుకమ్మ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. విద్యుద్ఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఓ చిన్నారి తృటిలో తప్పించుకుంది. ఈ ఘటన హన్మకొండ జిల్లా నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అలంకానిపేటకు చెందిన చీకటి యాకయ్య(40) తన కూతురి కొడుకును తీసుకొని బతుకమ్మ వేడుకలను చూసేందుకు వెళ్లాడు. వీరు వేడుకలు చూస్తున్న క్రమంలో.. ఓ వాహనం అటువైపు రాగా వెనక్కి జరిగిన క్రమంలో కాలు జారి పక్కనే ఉన్న సీరియల్ బల్బుల వైర్లను పట్టుకున్నారు. దాంతో యాకయ్యకు విద్యుత్ షాక్ తగిలి ఇద్దరూ పడిపోయారు. పక్కనే ఉన్న గ్రామస్తులు గమనించి ఏడాదిన్నర వయసున్న ఆ బాలుడిని తీసుకోగా యాకయ్య అపస్మారక స్థితిలోకి పోయాడు. వెంటనే ఆయనను నెక్కొండలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య లలిత, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

జ్యోత్స్నకు కన్నీటి వీడ్కోలు

- మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రికి భౌతికకాయం అప్పగింత



విజయవాడ : రాజస్థాన్ రోడ్డు ప్రమాదంలో మరణించిన గుళ్లపల్లి జ్యోత్స్నకు ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సీపీఐ(ఎం) తదితర రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు, న్యాయవాదులు, పలువురు డాక్టర్ల అశ్రునయనాల నడుమ అంతిమయాత్ర గురువారం జరిగింది. నగరంలోని కస్తూర్బాయిపేట సన్‌రైజ్ హాస్పిటల్ సమీపంలోని కడియాల వారి వీధిలో గల ఆమె స్వగృహం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర డాక్టర్ బి రామారావు రోడ్డు, పుష్పా హోటల్ సెంటర్, బెల్లపు శోభనాద్రి గ్రంథాలయం (రెడ్ సర్కిల్), గోపాల్‌రెడ్డి రోడ్డు, సివిల్ కోర్టుల మీదుగా మ్యూజియం రోడ్డు, డాక్టర్ క్షీరసాగరం రోడ్డు (హెల్ప్ హాస్పిటల్ రోడ్డు) మీదుగా గవర్నరు పేటలోని బాలోత్సవ్ భవన్‌కు చేరుకుంది.

గ్రూప్-1 మెయిన్స్ ఆపాలి

- గ్రూప్-2,3పరీక్షలు నిర్వహించొద్దు
- గ్రూప్-4 ఫలితాలు ప్రకటించొద్దు
- వైద్యారోగ్య శాఖలో నోటిఫికేషన్లను రద్దు చేయాలి
- ఎస్సీ వర్గీకరణ అమలయ్యాకే ఉద్యోగాలు భర్తీ చేయాలి
- సీఎం రేవంత్‌ను నమ్మేది లేదు, మోసపోయేది లేదు
- ప్రజల్లో ఉంటాం.. ప్రభుత్వంపై పోరాడతాం
- 16న వరంగల్ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం : ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో ఈ నెల 21 నుంచి జరిగే గ్రూప్-1 మెయిన్స్ రాతపరీక్షలను తక్షణమే ఆపాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూప్-2, గ్రూప్-3 రాత పరీక్షలను నిర్వహించొద్దని చెప్పారు. గ్రూప్-4 ఫలితాలను కూడా ప్రకటించొద్దని అన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తర్వాతే పరీక్షలను నిర్వహించి, ఫలితాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని పార్శిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిందని గుర్తు చేశారు. గత నెల 30న డీఎస్సీ ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. కానీ వర్గీకరణను అమలు చేయకుండానే ఉపాధ్యాయ నియామకాలను చేపట్టిందని విమర్శించారు. దాని వల్ల మాదిగలు, మాదిగ ఉపకులాల అభ్యర్థులు నష్టపోయారన్నారు. ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణను అమలు చేస్తామన్న హామీ ఏమైందని ఉపాధ్యాయ నియామకాలకు ఎస్సీ వర్గీకరణను ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఉపాధ్యాయ పోస్టుల్లో మాలలకు, మాదిగలకు ఎన్ని పోస్టులు వచ్చాయో శ్వేతపత్రం ప్రకటించాలని కోరారు. ఏక సభ్య కమిషన్ పేరుతో మరో రెండు నెలలు వృథా చేయడానికి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. రాబోయే రెండు నెలల్లో ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ల ఉద్యోగాలను భర్తీ చేసి మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం రేవంత్‌రెడ్డి విధించిన 60 రోజుల గడువును పరీక్షలు నిర్వహించకుండా, ఫలితాలు ప్రకటించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్, భట్టి కలిసి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మాదిగ మంత్రి దామోదర రాజనర్సింహ పరిధిలో ఉన్న వైద్యారోగ్య శాఖలోనే ఎస్సీ వర్గీకరణ లేకుండానే పలు నోటిఫికేషన్లను జారీ చేశారని చెప్పారు. ఆ పోస్టుల భర్తీకి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అనుమతి ఇచ్చారని వివరించారు. ఆ నోటిఫికేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా చేస్తున్న ర్యాలీని అడ్డుకుని తమను అరెస్టు చేయడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలో, ఇప్పుడు ప్రజాస్వామ్యం లేదనీ, పౌరహక్కుల్లేవని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా అరెస్టులు, నిర్బంధాలతో రేవంత్ ప్రభుత్వం ఎక్కువకాలం పాలన సాగించలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని నమ్మేది లేదనీ, మోసపోయేది లేదని అన్నారు. ప్రజల్లోనే ఉంటామనీ, వర్గీకరణను అమలు చేయాలంటూ ప్రభుత్వంపై పోరాటం సాగిస్తామని చెప్పారు. ఈ నెల 16న ఎంఆర్‌పీఎస్ అన్ని విభాగాలకు చెందిన జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులతో వరంగల్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. సీఎంపై యుద్ధం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ, లక్ష్మణ్, పరమేశ్వర్, కొమ్ము శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి, ఉత్పాదకత పెంచకపోతే సింగరేణికి నష్టం

- విద్యుత్ అమ్మకాలు, ఆర్థిక నిర్వహణతోనే లాభాలు
- భూగర్భ బొగ్గు టన్నుకు రూ.6000 నష్టం
- ప్రయివేటుకు దీటుగా పోటీ పడాలి : సింగరేణి ఎండీ బలరామ్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్ కోసం సంస్థ ఆర్థిక స్థితిగతులపై ఉద్యోగులకు పూర్తి అవగాహన ఉండాలని ఆ సంస్థ ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా 'ఉజ్వల సింగరేణి - ఉద్యోగుల పాత్ర' అన్న అంశంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు గురువారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ సీఎండీ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కంపెనీ ఆర్థిక పరిస్థితులు, పనితీరును ఉద్యోగులకు వివరించారు. సింగరేణి ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగు పరుచుకోకపోతే కంపెనీ మనుగడ చాలా కష్టమన్నారు. పని సంస్కృతిలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి కార్మికులతో పాటు కార్మిక సంఘాలు కూడా సహకరించాలని కోరారు. ఇప్పటి వరకు సింగరేణి సంస్థ సాధిస్తున్న లాభాలు కేవలం బొగ్గు ఉత్పత్తి వల్లేనని చాలామంది భావిస్తున్నారనీ, కానీ వాస్తవానికి బొగ్గు వల్ల వస్తున్న లాభాల కన్నా ఇతరత్రా ఆర్థిక నిర్వహణతో సమకూరుతున్న నిధులతోనే లాభాలు పెరిగాయని గుర్తు చేశారు. సంస్థ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడం కోసం గత నాలుగేండ్లల్లో అనేక విప్లవాత్మక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్థిక పరపతి గతంలో ఉండేదని, దీనిని చక్కదిద్దడం కోసం చేసిన కృషి ఫలితంగా ఇప్పుడు సింగరేణి అగ్రస్థానానికి చేరిందన్నారు. గతంలో సింగరేణి సంస్థ అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగేదనీ, ఇప్పుడు ఆర్థిక పరపతి పెరిగినందున బ్యాంకులే స్వయానా సింగరేణి సంస్థకు రుణాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని గుర్తు చేశారు. గతంలో సింగరేణి సంస్థ ఎక్కువ వడ్డీలకు తెచ్చిన అప్పులను తక్కువ వడ్డీలకు ఇచ్చే బ్యాంకులకు బదలాయించడంతో వడ్డీ భారం తగ్గిందన్నారు. సింగరేణి సంబంధించిన బకాయిలు దాదాపు రూ. 20 వేల కోట్లు వసూలు అయ్యాయని వివరించారు. కంపెనీ భవిష్యత్ కోసం చేసిన డిపాజిట్ల వల్ల వచ్చే వడ్డీ ఆదాయం రూ.900 కోట్లకు పైగా ఉంటుందన్నారు. అలాగే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఏడాదికి సుమారు రూ. 500 కోట్ల మేర లాభం సమకూరుతుందన్నారు. భూగర్భంలో టన్ను బొగ్గు ఉత్పత్తికి రూ. 10 వేలు ఖర్చవుతుండగా, బొగ్గు అమ్మకం ధర కేవలం రూ.5000 లోపే ఉందన్నారు. టన్నుకు సుమారు రూ. 5000 నుంచి రూ. 6000 రూపాయల నష్టం వస్తున్నదని చెప్పారు. సింగరేణి ఉద్యోగులంతా డ్యూటీ సమయం 8 గంటలు సద్వినియోగం చేసుకోవాలనీ, యంత్రాలను పూర్తిగా వినియోగిస్తూ ఉత్పత్తులతోపాటు ఉత్పాదకత పెంచాలని కోరారు. కంపెనీని కాపాడుకోవాల్సిన బాధ్యత యావత్తు సింగరేణి కార్మికులు, అధికారులపైనా ఉందన్నారు. కార్మికులు కష్టపడటానికి సిద్ధంగా ఉంటారనీ, వారిని నడిపించాల్సిన బాధ్యత అధికారులదేనని అభిప్రాయపడ్డారు. చాలామంది అధికారులు టీమ్‌వర్క్‌గా పనిచేయటంలేదన్నారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్‌డి ఎం.సుభానీ అధ్యక్షత వహించగా కనీస వేతనాల సలహామండలి చైర్మెన్ జనక్‌ప్రసాద్, జీఎం(మార్కెటింగ్) రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 11-10-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 283 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 16 పేజీలు వెల : 6.50



ఆడపిల్లను బతకనిద్దాం.. చెరువుల్ని కాపాడుకుందాం



- తల్లిదండ్రుల్లారా..మహిళలను గౌరవించడాన్ని పిల్లలకు నేర్పండి : సద్దుల బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క
- బతుకమ్మకు కుల,మతాల్లేవ్ : విమలక్క
- హుస్సేన్‌సాగర్ అలలసాక్షిగా సాగిన బతుకమ్మ సంబురాలు
- ఆకట్టుకున్న నృత్యప్రదర్శనలు, లేజర్‌లైటింగ్ షో
- ప్రత్యేక ఆకర్షణగా బాణాసంచా మెరుపులు
- అమరవీరుల స్మారకచిహ్నం నుంచి బతుకమ్మ ర్యాలీ

వివరాలు 6లో



జమిలీకి నో

కేరళ అసెంబ్లీలో ఏకగ్రీవంగా వ్యతిరేక తీర్మానం

ఇది ప్రజాస్వామ్య విరుద్ధం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటరీ వ్యవస్థను మంటగలుపుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యకు కేరళ అసెంబ్లీ నిరాకరించింది. జమిలీకి వ్యతిరేకంగా ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. అధికార వికేంద్రీకరణను ధ్వంసం చేసి, ప్రజాస్వామ్యంలో ప్రజా భాగస్వామ్యాన్ని ధ్వంసం చేసే ...15లో

కుదరదు..వెళ్లాల్సిందే

ఏపీకి కేటాయించిన ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను వెంటనే రిలీవ్ చేయండి

తెలంగాణ ప్రభుత్వానికి డీఓపీటీ ఆదేశం

తెలంగాణ, ఏపీ సీఎస్‌లకు లేఖలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌లో ఎంపికై, తెలంగాణలో పని చేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను రిలీవ్ చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు డీఓపీటీ లేఖలు రాసింది. ప్రత్యుష్ సిన్హా కమిటీ ఏపీకి కేటాయించిన 11 మంది ఐఏఎస్ అధికారుల్ని తక్షణమే సొంత రాష్ట్రాల్లో విధుల్లో చేరేందుకు రిలీవ్ చేయాలని ఆదేశించింది. 2023 జనవరిలో అప్పటి తెలంగాణ సీఎస్ సోమేష్ కుమార్ విషయంలో కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన అధికారులకూ వర్తిస్తుందని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో డీఓపీటీ కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో పని చేస్తున్న 11మంది ఆలిండియా సర్వీస్ అధికారులు హైకోర్టు తీర్పు నేపథ్యంలో తమకు తెలంగాణ క్యాడర్ కావాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. తాజాగా డీఓపీటీ అందుకు అనుమతించలేదు. ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ప్రత్యుష్ సిన్హా కమిటీ అధికారుల విభజన చేపట్టింది. 52: 48 నిష్పత్తిలో అధికారులను రెండు రాష్ట్రాలకు కేటాయించింది. అయితే కొంతమంది అధికారులు తమకు కేటాయించిన రాష్ట్రాలు కాకుండా ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారు. ఇలా పనిచేస్తున్న వారిలో కొందరు రిటైర్డ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో 11మంది ఐఏఎస్‌లను సొంత రాష్ట్రాలకు బదిలీ చేస్తూ డీఓపీటీ రాష్ట్రాలకు లేఖ రాసింది. సోమేష్ కుమార్ వ్యవహారంలో హైకోర్టు తీర్పు తర్వాత మిగిలిన అధికారుల విషయంలో కేంద్రం స్పష్టతనిచ్చింది. మాజీ డీజీపీ అంజనీకుమార్, రోనాల్డ్ రాస్, జె.అనంతరాము, ఎస్.ఎస్.రావత్, ప్రశాంతి ఆమ్రపాలి, అభిలాష బిస్త్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, తదితరుల కేటాయింపులకు సోమేశ్‌కుమార్ వ్యవహారంలో వెలువరించిన తీర్పే వర్తిస్తుందని తెలిపారు.

ధరణిలో నిర్లక్ష్యం

పెండింగ్‌లోనే వేలాది దరఖాస్తులు

ధరణి పోర్టల్, ఆర్వోఆర్ 2020 అమలు ద్వారా లక్షలాది మంది అష్టకష్టాలు పడుతున్నారని గుర్తించి కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా దీన్ని ఎత్తివేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ధరణి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లో సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయి. స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నా ఆశించిన స్థాయిలో పురోగతి ఉండటం లేదని పలువురు దరఖాస్తుదారులు వాపోతున్నారు. అంతకు ముందున్న పహణీలు, పాస్ పుస్తకాల్లో వివరాలు సరిగ్గా ఉన్నా ధరణి పోర్టల్‌లో అనేకం తప్పుగా నమోదయ్యాయి. సర్వే నంబర్లు, భూ విస్తీర్ణాలు తప్పుగా ఆన్‌లైన్ కావడంతో వాటిని సరి చేసుకునేందుకు లక్షలాది మంది కలెక్టరేట్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.



- కారణాల్లేకుండా తిరస్కరణ
- దరఖాస్తుదారుల అష్టకష్టాలు
- కొత్త ఆర్వోఆర్ చట్టంతోనైనా పరిష్కారం లభించేనా?

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఇప్పట్లో తీరేలా కనిపించటం లేదు. వేలాదిమంది దరఖాస్తుదారులు నిరీక్షిస్తున్నారు. ధరణిలో తప్పులను సరిదిద్ది, పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి నెలలో వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ సైతం చేపట్టారు. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రావడం, ఎమ్మెల్సీ ఎన్నికలు.. రకరకాల కారణాలతో జూన్ 6వ తేదీ వరకు కోడ్ అమల్లోనే ఉంది. ఆ తర్వాత నుంచి కొంత వేగం పుంజుకున్నా.. వరదలు, ఇతరత్ర కారణాలతో ఇంకా పరిష్కారం కావాల్సినవి వేలల్లోనే ఉన్నాయి. ఖమ్మం జిల్లాలోనే 1400 దరఖాస్తుల వరకు పరిష్కరించాల్సి ఉంది. వందలాది దరఖాస్తులను అధికారులు రిజెక్ట్ చేశారు. వీటిలో అనేక దరఖాస్తులను ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉంచి చివరికి కారణం కూడా తెలపకుండా తిరస్కరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు.

పెండింగ్‌లో డేటా కరెక్షన్

టీఎం 33 మాడ్యూల్‌లో డేటా కరక్షన్ కోసం చేసిన దరఖాస్తులే ఎక్కువగా పెండింగ్‌లో ఉంటున్నాయి. జిల్లాలోనే ...5లో


(ఫైల్)

కారణం లేకుండా రిజెక్ట్

తిరుమలాయపాలెం మండలం బంధంపల్లి రెవెన్యూలో బండారు పుల్లారెడ్డి కుమారుడు వెంకటరెడ్డి పాస్‌బుక్ కరెక్షన్ కోసం 2022లో దరఖాస్తు చేశాడు. కొన్ని నెలల పాటు అదనపు కలెక్టర్ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న ఆ దరఖాస్తు (నంబర్ 2300144985) స్టేటస్‌ను దరఖాస్తుదారుడు ఎప్పటికప్పుడు చెక్ ...5లో

మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు

నాంపల్లి క్రిమినల్ కోర్టులో కేటీఆర్ వ్యాజ్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. గురువారం నాంపల్లి క్రిమినల్ కోర్టులో ఈ కేసుని విచారించిన న్యాయస్థానం కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం దురుద్దేశపూర్వకంగా, అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన మంత్రిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనీ, తగిన శిక్ష వేయాలని కేటీఆర్ తన న్యాయవాదుల ద్వారా కోర్టులో కేసు వేశారు. ఇప్పటికే కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ లీగల్ నోటీసులిచ్చారు. వారం రోజుల్లోగా బహిరంగ క్షమాపణ ...15లో

కొండా సురేఖకు కోర్టు నోటీసులు

23కు విచారణ వాయిదా

నాగచైతన్య-సమంత విడాకులపై వ్యాఖ్యల నేపథ్యంలో 15లో

పండుగవేళ పస్తులే..!

ఆ టీచర్లకు అందని జులై వేతనం | వేలాది మంది ఎదురుచూపు

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పదోన్నతులు, బదిలీల వల్ల రంగారెడ్డి జిల్లాలో 4వేల మంది ఉపాధ్యాయులకు జులై వేతనం అందలేదు. రెండు నెలలు దాటినా వారి ఖాతాల్లో వేతనం పడకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. దసరా పండుగ నేపథ్యంలో తమకు పెండింగ్‌లో ఉన్న వేతనం వెంటనే చెల్లించాలని వారు కోరుతున్నారు.

ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయుల డిమాండ్ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నెలలో ఈ ప్రక్రియ పూర్తయింది. అయితే రంగారెడ్డి జిల్లాలో మాత్రం బదిలీ ప్రక్రియ జులై మొదటి వారంలో జరిగింది. రంగారెడ్డి జిల్లాలో సుమారు 6 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ఇందులో సుమారు 4 వేల మంది ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులు పొందారు. వీరిలో 80 శాతం మందికి జులై నెల వేతనాలు అందలేదు. ప్రతి నెలా 25వ తేదీన వేతనాలకు సంబంధించి లెక్కలు పూర్తిచేస్తారు. ఇదే క్రమంలో జులై మొదటి వారంలో జరిగిన బదిలీలకు సంబంధించి.. గతంలో విధులు నిర్వహించిన సెంటర్ నుంచి వేతనం రిపోర్టు చేయడంతో ఆ సెంటర్‌లో పనిచేసిన ఒకట్రెండు రోజుల వేతనం మాత్రం చెల్లించారు. జులై నెలలో బదిలీల క్రమంలో కొత్త సెంటర్‌లో టీచర్లు విధులు నిర్వహించిన క్రమంలో ఆ ప్రాంతంలో బిల్లు చేయడానికి సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో వేతనం పెండింగ్‌లో పడింది. ఆ నెలలో నిలిచిపోయిన వేతనం ఇప్పటి వరకు చెల్లించలేదు. దాంతో ఉపాధ్యాయులు ఇబ్బంది ...15లో

- ఈ-కుబేరులో నిరీక్షణ
- ప్రభుత్వ ఆమోదం కోసం పడిగాపులు



ఈ-కుబేరులో పెండింగ్

ఉపాధ్యాయుల జులై నెల పెండింగ్ వేతనం ఈ-కుబేరులో ఉండటం ఉపాధ్యాయులను నిరీక్షణకు గురిచేస్తోంది. ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌కు నోబెల్

సాహిత్యంలో విశేష కృషికి అవార్డు

స్టాక్ హోం: సాహిత్యంలో విశేష కృషి చేసిన దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌కు ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతి లభించింది. మానవ జీవితపు దుర్బల త్వాన్ని, చారిత్రక విషాదాలను ...15లో



అల్విదా

రతన్ టాటాకు కడసారి వీడ్కోలు

ఎన్సీ ఎల్పీ నేతగా ఒమర్ ఏకగ్రీవం

ఎన్సీకి స్వతంత్రుల మద్దతు



వివరాలు 15లో

ప్రజా గొంతుకగా పనిచేస్తా

మరో అవకాశం కల్పించండి : ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ రంగ విద్యను సంరక్షించడంతోపాటు ప్రజల గొంతుకగా పని చేస్తానని, 2025లో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మరోసారి అవకాశం కల్పించాలని ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయులను కోరారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు జంగయ్య, చావ రవితో కలిసి ఆయన మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులకు ఇచ్చిన హామీ మేరకు తాను నిరంతరం ప్రభుత్వ విద్యను కాపాడటం కోసం పనిచేసినట్టు చెప్పారు. ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలను సైతం నిరంతరం శాసనమండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశానని అన్నారు. విద్యారంగంలో వివిధ స్థాయిల్లో ఉన్న ప్రభుత్వ, మోడల్ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసినట్టు చెప్పారు. ఇక ముందు కూడా ప్రభుత్వ విద్యారంగంలో ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యల పరిష్కారం కోసం వారి వెంట నిలుస్తానని స్పష్టం చేశారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జంగయ్య, చావ రవి మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2025 మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోమారు నిలపాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ఐదున్నర సంవత్సరాలుగా శాసన మండలి సభ్యునిగా నర్సిరెడ్డి.. విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రశంసనీయమైన కృషి చేశారని అన్నారు. వివిధ యాజమాన్యాల, ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలతో పాటు వివిధ వర్గాల ప్రజాసమస్యలను కౌన్సిల్‌లో ప్రస్తావించినట్టు గుర్తు చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా మరోసారి శాసన మండలి అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. అనంతరం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్స్ సంఘం, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపక సంఘం, మోడల్ స్కూల్ సంఘం, ఐదు ...15లో



అమ్మకానికి డేటా

స్టార్ హెల్త్ పాలసీదారుల గోప్యతకు భంగం

హ్యాకరే కారణం..కంపెనీ అధికారే లీకు వీరుడు!

- లక్షన్నర డాలర్లకు అమ్మకానికి పెట్టిన తీరు !
- విచారణ జరిపిస్తున్నామన్న బీమా కంపెనీ


చెన్నై : స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన పాలసీదారుల సమాచారం పెద్ద ఎత్తున లీక్ అయిన ఉదంతంలో ఆ సంస్థకు చెందిన చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అధికారి (సీఐఎస్ఓ) ప్రమేయం బయటపడింది. సీఐఎస్ఓ అందించిన స్టార్ పాలసీదారుల డేటాను సెన్‌జెన్ అనే హ్యాకర్ తన వెబ్‌సైటులో అమ్మకానికి పెట్టాడు. వినియోగదారుల పూర్తి సమాచారాన్ని ఆ అధికారి ఈ-మెయిల్ ద్వారా అందజేశాడని హ్యాకర్ చెప్పాడు. బ్రిటన్‌కు చెందిన సైబర్ సెక్యూరిటీ పరిశోధకుడు జాసబ్ పార్కర్ ఈ లీకేజ్ తంతును కనిపెట్టారు. హ్యాకర్ వెబ్‌సైటును చూసిన పార్కర్...ఆ సమాచారంపై ఆరా తీశారు. డేటాను ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. దీంతో అతను సీఐఎస్ఓతో జరిపిన ఛాటింగ్‌ను, ఈ-మెయిల్ సంభాషణను, స్క్రీన్ రికార్డింగును చూపాడు.

గంపగుత్తగా బేరం పెట్టి...

'నేను ఈ వీడియోను క్షుణ్ణంగా పరిశీలించాను. అది నకిలీ వీడియో కాదని, అందులో మార్పులేవీ చేయలేదని భద్రతా పరిశోధకుడిగా నాకు తెలుసు. బ్రౌజింగ్ చేస్తున్నప్పుడే ఈ-మెయిల్స్‌ను లోడ్ చేశారు. కాబట్టి మోసగించడం లేదా ఎడిట్ చేయడం సాధ్యం కాదు. ఈ వ్యవహారంపై స్వతంత్ర ప్రభుత్వ సంస్థ చేత విచారణ జరిపించాల్సిన అవసరం ఉన్నదని నేను అభిప్రాయపడుతున్నాను' అని పార్కర్ తెలిపారు. పాలసీదారులు, వారి క్లెయిములకు సంబంధించి తన వద్ద 7.24 టీబీ డేటా ఉన్నదని హ్యాకర్ చెప్పాడు. అందులో పాలసీదారుల పేర్లు, ఫోన్ నెంబర్లు, చిరునామాలు, వైద్య రికార్డులు, పాన్, పాలసీ వివరాలు, క్లెయిమ్ మొత్తాల సమాచారం ...15లో

సంపాదకీయం

బాదుడే పరిష్కారమా?



గోడదెబ్బ.. చెంపదెబ్బ... సొంతూళ్లలో దసరాను ఆనందంగా జరుపుకుందామనుకున్న సామాన్య జనాలకు ఇప్పుడు ఈ రెండుదెబ్బలు కలిసి పడుతున్నాయి. పిల్లాజెల్లాతో కలిసి ఊరెళదామ నుకుంటే కిక్కిరిసిపోతున్న బస్సులు, రైళ్లు, అయినా అవస్థలు పడుతూనే ఎలాగోలా ఎక్కిపోదామను కుంటే పండగ పేరుతో రెట్టింపు ఛార్జీల బాదుడు... వెరసి ప్రయాణమంటేనే ఆందోళన వ్యక్తమవు తోంది. గతేడాది వరకు పండగల సమయాల్లో అదనపు ఛార్జీలు వసూలు చేయని ఆర్టీసీ...ఈ సంవత్సరం మాత్రం చడీచప్పుడు లేకుండా వాటిని వడ్డించింది. దసరాకు నడుపుతున్న ప్రత్యేక సర్వీ సుల బేసిక్ ఛార్జీలపై 50శాతం పెంచేసి ప్రయాణీకులపై తీవ్ర భారం మోపింది. దీంతో హైదరాబాద్- ఆదిలాబాద్, హైదరాబాద్- మంచిర్యాల, హైదరాబాద్-సత్తుపల్లి లాంటి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల ఛార్జీలు ఇప్పుడున్న దానికంటే సగటున రూ.150 నుంచి రూ.200 వరకు పెరగటంలో ఆయా సర్వీసుల్లో వెళ్లే జనాలకు చుక్కలు కనబడుతున్నాయి.

బస్సుల సంఖ్య పెరక్క పోవటం, ఈ విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో ప్రస్తుతం సామర్థ్యానికి మించి 150 మంది వరకూ ప్రయాణిస్తున్నారు. దీంతో జనాలు తోసుకుంటూ, తొక్కుకుంటూ, కనీసం గాలి కూడా పీల్చుకునే వెసులుబాటు లేకుండా అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణి స్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అనేక అవాంఛనీయ సంఘటలు చోటుచేసుకున్నాయి. ముున్ముందు జరగరానిదే మైనా జరిగితే దానికి బాధ్యులెవరు?

పండగలు, ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే ఇలా అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నా మంటూ ఆర్టీసీ ఉన్నతాధికారులు సెలవిస్తుండటం ఇక్కడ గమనార్హం. ఆయా సందర్భాల్లో ఒక రూట్‌లో వెళ్లేట ప్పుడు నిండుగా వెళుతున్న బస్సులు, తిరిగొచ్చేటప్పుడు ఖాళీగా రావాల్సి వస్తోందన్నది వారి వాదన. అందువల్ల ఆ నష్టాన్ని కొంతలో కొంత తగ్గించుకునేందుకే అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నామన్నది అధికారగణ వివరణ. వారి వాదనలో, వివరణలో నిజంగా సహేతుకత, శాస్త్రీయత ఉందా? అంటే నూటికి నూరు శాతం లేదనే అంటున్నారు రవాణారంగ నిపుణులు. ప్రజా రవాణా అయిన ఆర్టీసీని నష్టాల ఊబిలోంచి గట్టెక్కించి, లాభాల బాటలో పయనింపజేయాలంటే తాత్కాలిక రాబడి కోసం జనాలను బాదటం మాని, శాశ్వత ఆదాయాన్ని రాబట్టేందుకు మార్గాలను అన్వేషించాలన్నది నిపుణుల సూచన. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నిటి అయోగ్ లెక్కలను తీసుకున్నా, రాష్ట్రంలోని ప్రయాణీకులు, బస్సుల సంఖ్య, ఆక్యుపెన్సీ రేషియో ప్రకారమైనా ప్రభుత్వం, ఆర్టీసీ చేపడుతున్న చర్యలు ఆ సంస్థను గట్టెక్కించకపోగా, ప్రజా రవాణా వ్యవస్థను ప్రయాణీకులకు దూరం చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో పెరగటమే కాదు, ఆ సంస్థ లాభాల బాటలోకి వచ్చిందనేది అధికారిక లెక్కల సారాంశం. ఈ పథకానికి ముందు ఆర్టీసీ బస్సుల్లో ప్రతీరోజూ సగటున 35 లక్షల మంది ప్రయాణిస్తే, ఇప్పుడు ఆ సంఖ్య 55 లక్షలకు చేరింది. అంటే రోజువారీ ప్రయాణీకుల సంఖ్య 20 లక్షలు పెరిగిందన్నమాట. కానీ పెరిగిన పాసింజర్ల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచకపోవటం గమనార్హం. మహాలక్ష్మిని ప్రవేశపెట్టకముందు 9,100 బస్సులుంటే, ఇప్పుడు కూడా వాటి సంఖ్య అంతే ఉండటం ప్రయాణీకుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. నిటి అయోగ్ లెక్కల(దేశ సగటు ప్రకారం)ను బట్టి జనాభాలో ప్రతీ వెయ్యి మందికి 1.2 బస్సులుండాలి. ఆ చొప్పున ప్రతీ పది వేల మందికి 12 బస్సులు, అదే లెక్క ప్రకారం నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు 48 వేల బస్సులను ఆర్టీసీ తిప్పాలి. కానీ ఇప్పుడు మన తెలంగాణ రోడ్ల మీద తిరుగుతున్నది కేవలం 9 వేల బస్సులే. సర్కారుకు ప్రయాణీకుల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే 40 వేల బస్సులను కొనుగోలు చేసి, ప్రజా రవాణాను మెరుగుపరచాలి.

మహాలక్ష్మి పథకం తర్వాత బస్సుల్లో ఆక్యుపెన్సీ రేటు 100 నుంచి 137 శాతానికి పెరిగిందని సాక్షాత్తూ ఆర్టీసీ పెద్దలే చెబుతున్న క్రమంలో ఇక్కడ మనం ఓ విషయాన్ని గమనించాలి. నిబంధనల ప్రకారం ఒక్కో బస్సులో 50 మందికి మించి ప్రయాణించకూడదు. కానీ బస్సుల సంఖ్య పెరక్క పోవటం, ఈ విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో ప్రస్తుతం సామర్థ్యానికి మించి 150 మంది వరకూ ప్రయాణిస్తున్నారు. దీంతో జనాలు తోసుకుంటూ, తొక్కుకుంటూ, కనీసం గాలి కూడా పీల్చుకునే వెసులుబాటు లేకుండా అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణి స్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అనేక అవాంఛనీయ సంఘటలు చోటుచేసుకున్నాయి. ముున్ముందు జరగరానిదే మైనా జరిగితే దానికి బాధ్యులెవరు?

ఇలా గణాంకాలు, లెక్కలు, వాస్తవ పరిస్థితులన్నింటినీ చూస్తే... ప్రజల అవసరాలకు అను గుణంగా, ప్రయాణీకుల సంఖ్య, ఆక్యుపెన్సీ రేషియో ఆధారంగా బస్సుల సంఖ్యను పెంచటం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాల్సిన ఆర్టీసీ, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని చెప్పక తప్పదు. ఇదే సమ యంలో 'పండగలప్పుడు ప్రయివేటు ట్రావెల్స్ ఛార్జీలను బాదితే తప్పులేదుగానీ, ప్రజా రవాణా వ్యవస్థను కాపాడుకోవటానికి మేం కొంచెం పెంచితే గగ్గోలెందుకు..?' అంటూ ఆర్టీసీ ఉన్నతాధికారులు వితండ వాదన చేయటం విడ్డూరం. అయినా ప్రయివేటు ట్రావెల్స్ అడ్డగోలు దందాను అడ్డుకుని, వాటిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, ఆర్టీసీదే కదా? ఆ పని చేయకుండా ప్రయాణీకులపై భారాలు మోపితే ఏం లాభం?

నిజమేకదా...
విప్లవం
ఓ సజీవ సిద్ధాంతం
ఓ పోరాట ఆచరణ
సిద్ధాంతంలో ఆచరణ రాటుతేలు
ఆచరణతోనే సిద్ధాంతం పరిపుష్టం
ఇదో నిరంతర
సంగమ చక్రభ్రమణం
నిర్దిష్ట పరిస్థితుల్లో
నిర్దిష్ట విశ్లేషణా కార్యాచరణ


పోరు పతాక



సమాంతరంగా చైతన్యస్ఫోరకంగా
క్రమించవలసిందే.
వ్యక్తిగత సృజనశీలత
సామూహిక సామర్థ్యతలో
అంతరాగం కావాల్సిందే...
ఆహానికి ఆధిపత్యానికి
ఇక స్థానమెక్కడ?
శాంతి సమతల స్థాపనే
అంతిమలక్ష్యం కదా...
అదే ప్రజాస్వామ్య ఉద్యమం
అదే పోరు పతాక.
పూవు నుండి కాయ
కాయ నుండి పండు
పరిణామాత్మక మార్పు నుండి
గుణాత్మక మార్పు
విప్లవాత్మక మార్పు
నీలో కావచ్చు నాలో కావచ్చు
మనలో కావచ్చు జనంలో కావచ్చు
నీ నుండి జనం వైపునకు
ప్రయాణిస్తున్నావా మరి!

- కె.శాంతారావు,
9959745723

వేద గణితం అబద్ధం : 'సున్నా'ను కనుగొంది బౌద్ధులే!


డాక్టర్ దేవరాజు మహారాజు

బౌద్ధుల ఆదర్శ పద్ధతులను, మానవీయ సిద్ధాంతాలను అనుసరించకుండా బ్రాహ్మణులు వారికి ఎదురు నిలవడం అసాధ్యమని తేలిపోయింది. బుద్ధుని మహా పరినిర్వాణం తర్వాత, బౌద్ధులు ఆయన స్ఫూర్తిమంతమైన మూర్తిని శిల్పించుకుని ప్రతిష్ఠించుకున్నారు. అనేక స్థూపాలను నెలకొల్పుకున్నారు. ఇక, తప్పని పరిస్థితుల్లో వైదిక మతస్థులయిన ఆర్య బ్రాహ్మణులు బౌద్ధారామాల్ని నాశనం చేసి, దేవాలయాలను నిర్మించుకున్నారు. బుద్ధుడి మూర్తిని మార్చి, వాటితో శివుడు, విష్ణువు, రాముడు, కృష్ణుడు వంటి వారి ఇష్టదైవాల విగ్రహాలనే ఏర్పాటు చేసుకున్నారు.


- డా. బి.ఆర్. అంబేద్కర్.

ఈ చిన్న ప్రకటన విస్తృతమైన చరిత్రను మన కండ్ల ముందుంచుతుంది. మధ్య ఆసియా, చైనా ప్రాంతం నుంచి వచ్చిన మంగోలాయిడ్ జాతికి చెందిన చెంఘీజ్ ఖాన్ వారసులు కుషాణులు, కుషాణుల్లో మూడవ రాజైన కనిష్కుడి నాణాలను 'దీవార్'లని అనేవారు మొదటిసారి తన బంగారు నాణాలపై అంటే దీవార్‌లపై కనిష్కుడు బుద్ధుడి రూపాన్ని ముద్రించాడు. ఈచర్య వలనే బుద్ధుడి విగ్రహాల తయారీ, ఆ తరువాత విగ్రహారాధన మొదల య్యాయి. ఒక రకంగా ఆలయాల నిర్మాణం, విగ్రహాల తయారీ, విగ్రహారాధన, పూజలు- అన్నీ బౌద్ధం నుంచే మొదలయ్యాయనడానికి చారిత్రక ఆధారాలున్నాయి. వాటిని కొల్లగొట్టి వైదిక మతస్థులు తాము కల్పించుకున్న దేవుళ్లను పూజించడం ప్రారంభించారు. అయితే వారు ఆ విషయం ఒప్పుకోరు. తమదే ప్రాచీన సంస్కృతి అని, తమదే సనాతన ధర్మమనీ ప్రకటించుకుంటూ ఉంటారు. మరి సాధారణ శకానికి ముందు, తాము తమదేవుళ్లకు కట్టుకున్న ఆలయాలు ఎందురు లేవన్న ప్రశ్నకు జవాబు చెప్పలేరు. బౌద్ధారామాల విధ్వంసంతోనే తమ ఆలయాల నిర్మాణం ప్రారంభమైందని ఒప్పుకుంటే గొడవే ఉండదు. కానీ, వారు ఆ పనిచేయరు. ఏపీలోని పంచారామాలది కూడా అదే పరిస్థితి.

1.ద్రాక్షారామం 2.భీమారామం 3.సర్పారామం 4.అమరారామం. 5.కొమరారామం. ఈ పంచారామాలలో బౌద్ధ భిక్షువులు ఉండేవారు. కొన్నింటిలో బౌద్ధ భిక్షువులు ఉండేవారు. ఏకాంత నివాస స్థలాన్ని బౌద్ధులు 'ఆరామమం' - అని పిలిచేవారు. ఇందుకు వారు ఉచితంగా బౌద్ధ ధమ్మాన్ని (బుద్ధుని బోధనల్ని) బోధించేవారు. వీటిలో గదులు నిర్మించబడి ఉండేవి. ఈ పంచారామాలలో 1.సిద్ధార్థుడి జననం 2. మహాభినిష్క్రమణం 3.సంబోధిని పొందుట 4. సత్యాన్ని బోధించుట 5.మహా పరినిర్వాణం వంటి అయిదు ప్రధానమైన ఘట్టాలను తెలియజేసే విధంగా ఈ పంచారామాలలో బౌద్ధులు అయిదు స్థంబాలు నిర్మించారు. అయితే వీటిని తొలగించిన బ్రాహ్మణులు పైన గుండ్రటి ఆకారాన్ని రూపొందించి 'శివలింగం' అంటూ నమ్మించారు. అందుకు తగినట్టుగా కట్టుకథలు ప్రచారం చేశారు. శ్రమ చేయకుండా జీవించాలన్న దురుద్దేశంతో శ్రమన సంస్కృతిని ఒక పథకం ప్రకారం నాశనం చేస్తూ వచ్చారు. ఆంధ్రదేశంలో సాధారణ శకం 9-10(C.E) శతాబ్దాలలో తూర్పు చాళుక్య ప్రభువైన చాళుక్య భీముని కాలంలో బౌద్ధారామాలను శైవ దేవళాలుగా మార్చారు.

బ్రాహ్మనిజం చేసిన ఘోరాలు విద్యారంగంలో, భాషా సాహిత్యాల విషయంలో కూడా ఎంత దారుణంగా ఉండేవో అర్థం చేసుకోవాలంటే ఈ ఉపోద్ఘాతం అవసరమనిపించింది. ఈ నేపథ్యంలోంచి ఆయా విషయాలు చూద్దాం! 'వేదగణితం' అని చెప్పబడుతున్నది అసలు వేదాలలో లేదు. మరి ఈవేదగణితం అనే రోగం ఎలా మొదల య్యిందీ? అంటే కొన్ని పూర్వాపరాలు తెలుసుకోవాలి! భారతదేశంలో సింధూ నాగరికత నాటి గణిత పరిజ్ఞానం కాలగర్భంలో కలిసిపోయింది. వేదకాలంలో గణితశాస్త్రం అభివృద్ధి కానేలేదు. గణితాన్ని అభివృద్ధి చేసినవారు. గణి తంలో సున్నాను (0) కనుగొన్న వారు- బౌద్ధులే! బౌద్ధుల గణిత పరిజ్ఞానమే అరబ్బులకు చేరింది. అతి పెద్ద సంఖ్యల వివరాలు, గణిత పరికర్మలు సాధారణ శకానికి ముందు మూడవ శతాబ్దం (BCE) నాటి బౌద్ధ గ్రంథం 'లలిత విస్తరం'లో విస్తారంగా ఉన్నాయి. ఆ తర్వాత సాధారణ శకంలో ఆర్యభట్ట (476-550 C.E) చేసిన కృషి ఎంతో విలువైనది. ఆర్యభట్ట మొదట నలందా విశ్వవిద్యాలయ విద్యార్థి. తరువాత కాలంలో అందులో అధ్యాపకు డయ్యాడు. కాలక్రమంలో ఒక విభాగానికి అధిపతి ఆయి-ఖగోళ శాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రాలలోనే కాక - జీవశాస్త్రం, వైద్యశాస్త్రాలలో ఎంతో మంది పరిశోధకులను ప్రోత్సహించాడు. మొసపోటేమియా, గ్రీకు ప్రాంతాల నుండి వచ్చిన పరిశోధనల సారాంశాన్ని అర్థం చేసుకుని, వాటిని మెరుగుపరిచాడు. ఆర్యభట్ట గణిత శాస్త్రంలో ముఖ్యంగా అర్థమెటిక్ (అంకగణితం) ఆల్‌జీబ్రా (బీజగణితం) ప్లేన్ ట్రిగనామెట్రీ, స్పెరికల్ ట్రిగనామెట్రీ, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, పవర్ సీరీస్, టేబుల్ ఆప్‌సైన్ వంటి వాటిని విస్తరించాడు.

బ్రాహ్మనిజం చేసిన ఘోరాలు విద్యారంగంలో, భాషా సాహిత్యాల విషయంలో కూడా ఎంత దారుణంగా ఉండేవో అర్థం చేసుకోవాలంటే ఈ ఉపోద్ఘాతం అవసరమనిపించింది. ఈ నేపథ్యంలోంచి ఆయా విషయాలు చూద్దాం! 'వేదగణితం' అని చెప్పబడుతున్నది అసలు వేదాలలో లేదు. మరి ఈవేదగణితం అనే రోగం ఎలా మొదల య్యిందీ? అంటే కొన్ని పూర్వాపరాలు తెలుసుకోవాలి! భారతదేశంలో సింధూ నాగరికత నాటి గణిత పరిజ్ఞానం కాలగర్భంలో కలిసిపోయింది. వేదకాలంలో గణితశాస్త్రం అభివృద్ధి కానేలేదు. గణితాన్ని అభివృద్ధి చేసినవారు. గణి తంలో సున్నాను (0) కనుగొన్న వారు- బౌద్ధులే! బౌద్ధుల గణిత పరిజ్ఞానమే అరబ్బులకు చేరింది. అతి పెద్ద సంఖ్యల వివరాలు, గణిత పరికర్మలు సాధారణ శకానికి ముందు మూడవ శతాబ్దం (BCE) నాటి బౌద్ధ గ్రంథం 'లలిత విస్తరం'లో విస్తారంగా ఉన్నాయి. ఆ తర్వాత సాధారణ శకంలో ఆర్యభట్ట (476-550 C.E) చేసిన కృషి ఎంతో విలువైనది.



అర్థం చేసుకోవల్సిన ముఖ్యమైన విషయమేమంటే, నాటి పరిశోధకులు, శాస్త్రవేత్తలు అందరూ బౌద్ధులే. వారి చిత్రపటాలకు నిలువుబొట్లు అడ్డంబొట్లు పెట్టి - వారు వైదిక మతస్థులయినట్లు ప్రచారం చేశారు. ఒక రకంగా వైజ్ఞానిక శాస్త్ర చరిత్రను కూడా బ్రాహ్మణీకరించిన ఘన చరిత్ర వైదిక మతస్థులదే - తర్వాత కాలంలో వచ్చిన బ్రహ్మ గుప్త (598 C.E) భాస్కర (1114 C.E) వంటి వారంతా ఈ కోవలోని వారే. భాస్కరుడు 'సిద్ధాంత శిరోమణి' (1150C.E)కరణ కుతూహలం (1177 - C.E) వంటి గ్రంథాలు రచించాడని తెలుస్తోంది. సిద్ధాంత శిరోమణి లోని తొలిభాగం "శుద్ధగణితం" - దీన్నే తర్వాత కాలంలో 'అంకగణితం' అని అన్నారు. అదే లీలావతి గణితంగా ప్రసిద్ధి పొందింది. అయితే అంతకు ముందే 814 C.Eలో కర్నాటకు చెందిన వీరాచార్యుడు 'గణిత సార సంగ్రహం' అనే గ్రంథం రచించాడు. కవి తిక్కన మిత్రుడైన పావులూరి మల్లన్న ఇదే గణితసార సంగ్రహాన్ని చక్కటి పద్య కావ్యంగా తెలుగులోకి అనువదించాడు. ఈ విధంగా బౌద్ధులతో ప్రారంభించబడ్డ గణిత శాస్త్రం - వారి తర్వాత అదే పేరుతో సామాన్య ప్రజలకు అందుబాటులో కొచ్చింది.1965లో భవతీ తీర్థ అనే అతను "వేదిక్ మేథమేటిక్స్" అనే గ్రంథం వెలువరించాడు. అబద్ధంతో సమాజాన్ని కలుషితం చేశాడు. ఆనాటి నుండి కొందరు 'కుహనా గణిత శాస్త్ర వేత్తలు వేదగణితం పేరుతో ఉన్నవీ లేనివీ కలిసి - వ్యాపారం చేసుకుంటున్నారు. అందుకే, విషయాలు మూలాల్లోకి వెళ్లి గ్రహించడం అవసరం!

ఆ కాలంలో దేశంలో ఉన్నవి మూడు భాషలు - పాలి, ప్రాకృతం, సంస్కృతం. పాలి భాషను బ్రహ్మీలిపిలో రాసేవారు. జైనులు ప్రాకృతాన్ని ఉపయోగించే వారు. ఆనాటి ప్రజల భాష అయిన పాలి భాషలో బుద్ధుడు బోధనలు చేసేవాడు. ఈ భాషల్ని సంస్కరించుకుని ఏర్పరుచుకున్నదే సంస్కృతం. దీన్ని బ్రాహ్మణులే ఎక్కువగా ఉపయోగించే వారు. పైగా అది ప్రజలకు అందకుండా అడ్డుకునేవారు. ఆ రకంగా తమ ఆధిపత్యం కొనసాగాలని తాపత్రయ పడ్డారు. కానీ, ఆ కారణంగానే అది ప్రజలకు చేరువ కాకుండా క్షీణిస్తూ వచ్చింది. మరో ముఖ్యమైన విషయమేమంటే సంస్కృతం మాట్లాడటానికి పనికొచ్చేది మాత్రమే! రాసుకోవడానికి వీలయ్యేది కాదు. ఎందుకంటే అది లిపిలేని భాష. అయితే వారు, భారతదేశంలో చలామణిలో ఉన్న 'నాగరి' భాషలో రాసుకుని కాపాడుకున్నారు. దాన్నే ఉన్నతీకరించి 'దేవనాగరి లిపి' అని చెప్పకున్నారు. ఏకంగా ఆ భాషను 'దైవభాష' అని కూడా ప్రచారం చేసుకున్నారు.

ఆ కాలంలో దేశంలో ఉన్నవి మూడు భాషలు - పాలి, ప్రాకృతం, సంస్కృతం. పాలి భాషను బ్రహ్మీలిపిలో రాసేవారు. జైనులు ప్రాకృతాన్ని ఉపయోగించే వారు. ఆనాటి ప్రజల భాష అయిన పాలి భాషలో బుద్ధుడు బోధనలు చేసేవాడు. ఈ భాషల్ని సంస్కరించుకుని ఏర్పరుచుకున్నదే సంస్కృతం. దీన్ని బ్రాహ్మణులే ఎక్కువగా ఉపయోగించే వారు. పైగా అది ప్రజలకు అందకుండా అడ్డుకునేవారు. ఆ రకంగా తమ ఆధిపత్యం కొనసాగాలని తాపత్రయ పడ్డారు. కానీ, ఆ కారణంగానే అది ప్రజలకు చేరువ కాకుండా క్షీణిస్తూ వచ్చింది. మరో ముఖ్యమైన విషయమేమంటే సంస్కృతం మాట్లాడటానికి పనికొచ్చేది మాత్రమే! రాసుకోవడానికి వీలయ్యేది కాదు. ఎందుకంటే అది లిపిలేని భాష. అయితే వారు, భారతదేశంలో చలామణిలో ఉన్న 'నాగరి' భాషలో రాసుకుని కాపాడుకున్నారు. దాన్నే ఉన్నతీకరించి 'దేవనాగరి లిపి' అని చెప్పుకున్నారు. ఏకంగా ఆ భాషను 'దైవభాష' అని కూడా ప్రచారం చేసుకున్నారు.

మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించిన చంద్రగుప్త మౌర్యుడు. జైన మతాభిమాని. తరువాత వచ్చిన బిందు సాగుడూ అదే మతాన్ని అవలంబించాడు. ఆ తరువాత వచ్చిన అశోకుడే, బౌద్ధమతం స్వీకరించి - దాన్ని దేశంలో ఉధృతంగా ప్రచారం చేశాడు. తన కుమారుడు మహేంద్రను, కూతురు సంఘమిత్రలను శ్రీలంకకు పంపి, అక్కడ బౌద్ధం వ్యాపింపజేయడంలో చొరవ తీసుకున్నాడు. సర్వ మానవ సమానత్వ, సౌభ్రాతృత్వం, శాంతి, అహింస, వంటి బుద్ధుడి సూత్రాల్ని చక్రవర్తిగా అశోకుడు విస్తృతంగా ప్రచారం చేశాడు. ప్రపంచంలో భారతదేశానికి గౌరవ ప్రతిష్టలు పెరిగాయంటే ఈ సూత్రాల వల్లనే - సాధారణ శకానికి పూర్వం 3వ శతాబ్దం (దీజఋ)లో సమ్రాట్ అశోక్ మౌర్య చేసిన ప్రకటన ఇలా ఉంది. "నా పుత్ర పౌత్రాదులు జీవించునంత కాలం, సూర్య చంద్రులు వెలుగొందునంత కాలం, బౌద్ధ ధమ్మం మహోజ్వలంగా భాసిల్లుతుంది బుద్ధుణ్ణీ, అతని ధమ్మ మార్గాన్నీ అనుసరించే ప్రజలు తమ జీవితాంతం సుఖశాంతులను పొందగలుగుతారు!!" యజ్ఞయాగాల వల్లగానీ, జంతుబలుల వల్లగానీ, వేద పురాణాల వల్ల గానీ, కల్పించుకున్న దేవీ దేవతల వల్లగానీ ఈ దేశప్రతిష్ట ప్రపంచంలో పెరగలేదు. పైగా అంధ విశ్వాసాలు మాత్రం విపరీతంగా పెరిగాయి. సమకాలీనంలో కూడా మన దేశ నాయకులు ఇతర దేశాలకు వెళ్లినపుడు తాము 'బుద్ధభూమి' నుండి వచ్చామని గర్వంగా చెప్పుకుంటున్నారు కదా? తాము యుద్ధభూమి నుండి రాలేదని తమ శాంతి కాము కత్వాన్ని ప్రకటిస్తున్నారు కదా? తప్పదు - వారికి మరో మార్గం లేదు.

నాగార్జునుడి 'శూన్యవాదం'లోని సారాన్ని పిండుకుని శంకరుడు అద్వైతాన్ని తయారు చేశాడంటారు. నిజం చెప్పాలంటే మహాయాన బౌద్ధం - మొదటి భాగమైతే, అద్వైతం- రెండవ భాగమవుతుంది! విశ్వంలో ప్రతిదీ పరస్పర ఆధారితం- ఏదీ స్వత సిద్ధం కాదు గనక, అంతా శూన్యమేననే నాగార్జునుడి వాదనను శమకరుడు 'జగన్మిథ్య'గా మార్చుకున్నాడు. బుద్ధుడు బోధించిన నిర్మాణంతో 'కార్యకారణ బంధ:' అంతమవుతుంది. నిర్వాణం వైదిక పరిభాషలో 'మోక్షం' అయ్యింది. బ్రహ్మ మొక్కటే- అని తెలుసుకోవడమే మోక్ష సాధనం అంటాడు. శంకరుడు. అందువల్ల ఎంత నిరాకరించినా శంకరుడి ఆలోచనలు బౌద్ధంలోంచి వెలువడినవే ! ఆయనను 'ప్రచ్ఛన్న బుద్ధ' డన్నది కూడా అందుకే!

"బౌద్ధాన్ని శ్రద్ధగా అధ్యయనం చేసే, ఇది హేతువు (కారణం/రుజువు)పై ఆధారపడి ఉందని స్పష్టమౌతుంది. ఏ ఇతర మతాలలో లేని సరళత బౌద్ధ జీవన విధానంలో మాత్రమే ఉంది" అని అన్నారు డా. బి.ఆర్. అంబేద్కర్:

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త, (మెల్బోర్న్‌నుంచి)

లౌకికతత్వం-లౌకిక రాజ్యం


సంగిరెడ్డి హనుమంత రెడ్డి
9490204545

'తల్లి సత్యం..తండ్రి నమ్మకం' అన్నది పాత నానుడి. "పిల్లలు మన ద్వారా వస్తారు..మన కోసం రారు" అన్న లెబనీస్ అమెరికన్ కవి, రచయిత, దార్శనిక కళాకారుడు ఖలీల్ గిబ్రన్ అర్థతాత్వికతలను గ్రహించాలి. మతం, దేవుడు మనిషి సృష్టి. వ్యక్తిగతాలు. బాహ్య ప్రపంచంలో మనిషి లౌకిక మానవునిగా మారాలి. పూర్తిగా భౌతిక ప్రపంచంపై ఆధారపడిన అర్థసూత్రాలను ప్రకృతి, ప్రాణకోటి జీవితాలకు అన్వయించడం లౌకికతత్వం. ఇది దైవమతాల ఆశ్రయం, రక్షణ, సహాయం కోరదు. దైవమత విశ్వాసాల నుండి భౌతిక, ప్రాకృతిక, పాదార్థిక విషయాలపై ఆలో చనలను మరలిస్తుంది. మనిషి వ్యవహారాలు, జీవన విధానం విజ్ఞానశాస్త్రం, హేతువాదాల ఆధారంగా ఉంటాయంటుంది. లౌకికీకరణ మత విశ్వాసాలను, ఆచరణలను నిరాకరిస్తుంది. చారిత్రక సత్యాలను నమ్ముతుంది.మతరహిత పౌర, నైతిక భావంలో ఆంగ్లజ్ఞాన చింతకుడు, రచయిత జార్జ్ హోల్యోక్ 1851లో లౌకికత్వం పదాన్ని వాడారు. క్రీ.పూ.1200 నుండి ప్రాచీన గ్రీకు సామ్రాజ్యంలో, ఇండియాలో క్రీ.పూ.300 నాటి అశోక చక్రవర్తి, క్రీ.శ.1556-1605ల మధ్య అక్బర్ చక్రవర్తి కాలంలో, క్రీ.శ.1299-1922ల మధ్య ఇస్లామిక్ ఒట్టొమాన్ వ్యవస్థలో లౌకికరాజ్య పాలన సాగింది.

'బతుకు చావులిక్కడే. వీటి కోసం ఎక్కడికి వెళ్లాలి? స్వర్గమిదే నరకమిదే. వీటి కోసం ఎక్కడికి పోవాలి?' మేరా నామ్ జోకర్ సినిమా కోసం శైలేంద్ర రాసిన పాటలో ఒక చరణమిది. మన జీవన్మరణాలు ఈ భూమ్మీదే. స్వర్గనరకాలు పౌరాణిక కల్పనలలో కాదు కాని, సుఖ దు:ఖాలని అర్థం. రాజ్యం సుఖాలను సంపన్నులకే అందిస్తుంది. తొంభై శాతం మందికి దు:ఖాలను పంచుతుంది. పూర్వజన్మను ఎవరూ చూడలేదు. మరో జన్మ ఉందో లేదో తెలియదు. ఈ జన్మ సత్యం. కర్మ సిద్ధాంతం అబద్ధం. మోక్షం మోసం. ఈ జీవితంలోని ఆనందాన్ని, సంతోషాన్ని, మాధుర్యాన్ని క్రమశిక్షణతో, హక్కులు, బాధ్యతలతో, ఇతరులకు, సమాజానికి నష్టం కలిగించకుండా నిరాడంబరంగా అనుభవించడమే లౌకికత్వం.మతంతో సంబంధంలేని రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలలో జోక్యం లేని ప్రకృతిపై ఆధారపడి ఇహలోక అంశాలను మాత్రమే పట్టించుకునేదే లౌకికరాజ్యం. మతాన్ని రాజ్యం నుండి వేరుచేయడమే లౌకికత్వం. మతం, లౌకికత్వ ఆలోచనలు క్రైస్తవ గ్రంథం బైబిల్‌లో మత ప్రభావం నుండి పుట్టిన లాటిన్ భాషా మూలాల పాశ్చాత్య అవగాహనలు. భారతీయ భాషల లో వీటికి సమానాత్మక పదాలు లేవు. లౌకికత్వం దగ్గరి అర్థాన్నిచ్చే పదమే. లౌకికత్వం ఐరోపా భావమని దీని అర్థం కాదు. సమానార్థక పదం లేకపోయినా మనకు లౌకికత్వం ఉంది. పౌరాణిక సమాజాల చార్వాక, లోకాయత, ద్రౌపద ఆలోచనలు లౌకికత్వాలే. మతాలకు సమదూరం, సర్వధర్మతత్వం మోసాలు. ప్రజాస్థలాల్లో అన్ని మత దేవతల బొమ్మలు పెట్టడం కాక ఏ దేవుని బొమ్మనూ పెట్టకపోడం లౌకికత్వం. ఇది మత సంబంధమో మత వ్యతిరేకమో కాదు. భౌతికవాదానికి, మత రాహిత్యానికి దారితీసే బహుళస్థాయి ఆలోచన. మతభావాల తగ్గింపు, ప్రత్యా మ్నాయ భావజాల నిర్మాణం, మతాన్ని వ్యక్తిగతం చేసి ఇంటికే పరిమితం చేయడం వంటి ప్రక్రియలతో లౌకికత్వాన్ని పెంచవచ్చు. జాతీయోద్యమంలో గాంధీ మతాలన్నిటిని కలుపుకున్నారు. నెహ్రూ, నేతాజీలు తప్ప గాంధీ, ఇతర స్వాతంత్రో ద్యమ నాయకులు లౌకిక సమాజ నిర్మాణ అవసరాన్ని గుర్తించలేదు. అందుకే ఉద్యమ, దేశ విభజన సమయాలలోనే గాక నేటికీ మతోన్మాదాన్ని తప్పించుకోలేకున్నాము.



మతంతో సంబంధంలేని రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలలో జోక్యం లేని ప్రకృతిపై ఆధారపడి ఇహలోక అంశాలను మాత్రమే పట్టించుకునేదే లౌకికరాజ్యం. మతాన్ని రాజ్యం నుండి వేరుచేయడమే లౌకికత్వం. మతం, లౌకికత్వ ఆలోచనలు క్రైస్తవ గ్రంథం బైబిల్‌లో మత ప్రభావం నుండి పుట్టిన లాటిన్ భాషా మూలాల పాశ్చాత్య అవగాహనలు. భారతీయ భాషలలో వీటికి సమానాత్మక పదాలు లేవు. లౌకికత్వం దగ్గరి అర్థాన్నిచ్చే పదమే. లౌకికత్వం ఐరోపా భావమని దీని అర్థం కాదు. సమానార్థక పదం లేకపోయినా మనకు లౌకికత్వం ఉంది. పౌరాణిక సమాజాల చార్వాక, లోకాయత, ద్రౌపద ఆలోచనలు లౌకికత్వాలే.

రాజ్యాంగ నిర్మాతలలో వైదికవాదులు మన దేశాన్ని హిందుదేశంగా ప్రకటించాలన్నారు. అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూల వాదనల ఫలితంగా అలా జరగలేదు. 'భారత దేశం మతాలను గుర్తించి, అంగీకరిస్తుంది. ఆచరణ, ప్రచార అవకాశాలను కల్పిస్తుంది. కానీ ఒక మతానికి అనుకూలంగా ఉండదు.' అని రాజ్యాంగం చెప్పింది. మత మైనారిటీలకు విద్య సాంస్కృతిక హక్కులనిచ్చింది. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలందరూ పెంచాలని పేర్కొంది. మన పాలకులు ఓట్ల రాజకీయాలతో లౌకికత్వాన్ని తుంగలో తొక్కారు. ఫలితంగా లౌకికత్వమే మతాంతీకరణ చెందింది. భారత రాజ్యాంగం లౌకికత్వ అత్యుత్తమ భావాల ఆధారంగా రచించబడింది. ప్రజాజీవితంలో మతప్రభావం తగ్గాలని భావించింది. కుల, మత, వర్గ లింగాలతో సంబంధం లేకుండా అందరికీ పౌరసత్వం ఇచ్చింది. శతాబ్దాల తరబడి సామాజిక, ఆర్థిక సంబంధాలను నియం త్రించిన హిందూ చట్టాలు, ఆచార సాంప్రదాయాలు, దళిత నిషేధాలను తుడిచేసింది. జాతీయ లౌకికత్వాన్ని ఆవిర్భవించింది. మతాధార లౌకికత్వాన్ని ప్రతిపాదించలేదు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వ, సౌభ్రాతృత్వ సూత్రాల నాస్తిక రాజ్యంగా అవతరించింది. వెంకట రెడ్డి, విష్ణు శర్మ, వీరయ్య చౌదరిల కులం చెప్పనవసరం లేదు. రాజ్యాంగ ప్రతి అధికరణలో లౌకికత్వం నిక్షిప్తమయింది. అందుకే రాజ్యాంగ రచయితలు దానికి లౌకిక పదాన్ని జోడించలేదు.

రాజ్యాంగం 3వ భాగంలో ప్రాథమిక హక్కులు, 4వ భాగం రాజ్య విధాన ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక భాద్యతలు వంటి నిబంధనలు లౌకికత్వ భావాలను ప్రతిబింబిస్తాయి. మతాతీత సమానత్వాన్ని, సమాన అవకాశాలను, మత స్వీకరణ, ఆచరణ, ప్రచార, విద్య, సాంస్కృతిక హక్కులను, సౌభ్రాతృత్వ, శాస్త్రీయ దృక్పథ బాధ్యతలను కల్పించాయి. సుప్రీంకోర్టు 1973లో కేశవానంద భారతి కేసులో రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంలో లౌకికత్వం భాగమని తీర్పిచ్చింది. 1994 బొమ్మై కేసులో లౌకికత్వ అర్థాన్ని విశదీకరించింది. పాశ్చాత్య లౌకికత్వం రాజ్యం నుండి మతాన్ని వేరుచేయాలని సూచించింది. మత విద్యా సంస్థలకు సాయం చేయదు. స్థానిక చట్టాల పరిధిలో తప్పితే మత కార్యాలను అడ్డుకోదు. మత సంస్కరణలకు రాజ్యం మద్దతివ్వదు. వ్యక్తుల హక్కులకు ముందంజ. భారత లౌకికత్వంలో రాజ్యాంగం అన్ని మతాలకు సమాన గౌరవా న్నిచ్చింది. మత పాఠశాలలకు, భవనాలకు, మౌలిక సౌకర్యాలకు పాక్షిక సహాయాన్ని అనుమతిచ్చింది. రాజ్య మద్దతు మత సంస్కరణలకు అనుకూలం. (దీని వల్ల అంటరానితనం, బాల్యవివాహాల వంటి సామాజిక దురాచారాల రద్దుకు అవకాశం కలిగింది. మత ప్రస్తావన లేకుండానే ఈ చట్టాలు చెయ్యచ్చు.)వ్యక్తుల మత స్వేచ్ఛకేగాక మైనార్టీ సమూహాల మత స్వేచ్ఛకూ అవకాశం ఇస్తుంది. అన్ని మతస్తుల, మైనార్టీ మతాల హక్కులను రక్షించినట్లు కనిపించినా ఇవి లౌకికత్వ వక్రీకరణలే. మైనారిటీల అభివృద్ధికి మతాతీతంగా సాయపడచ్చు.

1976 అత్యయిక పాలనలో ఇందిరాగాంధీ 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా 'లౌకిక' పదాన్ని పీఠికలో చేర్చారు. కాని లౌకికత్వ అమలు విధానాన్ని ప్రస్తావించలేదు. సంఘ్ భావజాలవాదులకు మన రాజ్యాంగం నచ్చదు. మనుస్మృతి విశ్వవ్యాపిత, సర్వజనామోదిత వైదిక రాజ్యాంగమని, అదే మన రాజ్యాంగమని వాదించారు.2013లో పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌ల నుండి వచ్చిన వైదికులకు బీజేపీ పాలిత రాష్ట్రాలలో పౌరసత్వమే కాక ఓటు హక్కు కూడా ఇచ్చారు. దాంతో 2014లో పందొమ్మిది పార్లమెంటు సీట్లు పొందారు. ఈ అనుభవంతో లాభాపేక్షతతో అసాంలో జనాభా నమోదు జాబితా ప్రక్రియను మొదలు పెట్టారు. పాకిస్థాన్, బర్మా బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్‌ల నుండి వచ్చిన, రాబోయే ముస్లిమే తరులకు మాత్రమే పౌరసత్వం, ఓటు హక్కు ఇవ్వాలని 2019 రాజ్యాంగ వ్యతిరేక పౌరసత్వ సవరణ చట్టం చేశారు. మోడీ ప్రభుత్వం భారత్‌ను అప్రకటిత ఆచరణ హిందుదేశంగా మార్చింది.రాజ్యాన్ని, మతం, కార్పొరేట్లతో కలగాపులగం, దేశాన్ని అలౌకికం చేసింది.

చెరుపల్లి సీతారాములుకు మాతృ వియోగం



- లక్ష్మమ్మకు ప్రముఖుల నివాళులు
- పలువురు నేతల సంతాపం
- చిట్యాలలో ముగిసిన అంత్యక్రియలు

నవతెలంగాణ - హయత్ నగర్/నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తల్లి చెరుపల్లి లక్ష్మమ్మ (97) హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని సహారా ఎస్టేట్‌లో గురువారం ఉదయం మృతిచెందారు. లక్ష్మమ్మ కొంతకాలంగా సీతారాములు ఇంటి వద్ద ఉంటున్నారు. లక్ష్మమ్మకు ఆరుగురు సంతానం. ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. చెరుపల్లి సీతారాములు రెండవ సంతానం. ఆమె భౌతికకాయాన్ని వారి స్వస్థలమైన నల్లగొండ జిల్లా చిట్యాలకు తరలించారు. సాయంత్రం చెరుపల్లి లక్ష్మమ్మ అంత్యక్రియలు ముగిశాయి. కుమారులు చెరుపల్లి సీతారాములు, రామచంద్రు, లింగయ్య, నరేందర్, జానకి రాములు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మమ్మకు ప్రముఖుల నివాళులు

చెరుపల్లి లక్ష్మమ్మను కడసారి చూసేందుకు ప్రముఖులు తరలివచ్చారు. హైదరాబాద్, చిట్యాలకు పలువురు చేరుకుని నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, లక్ష్మమ్మ భౌతికకాయాన్ని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, నవతెలంగాణ దినపత్రిక సీజీఎం ప్రభాకర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జాన్‌వెస్లీ, ఆ పార్టీ నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎండీ జహంగీర్, మల్లు నాగార్జున్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, కొండమడుగు నర్సింహ, ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అరుణజ్యోతి, మల్లు లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అశాలత, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గంజి మురళీధర్, వనం శాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు గణేష్, హయత్ నగర్, సరూర్‌నగర్, ఎల్బీ నగర్ సర్కిల్ కార్యదర్శులు కీసరి నర్సి రెడ్డి, వెంకన్న, ఎల్లయ్య, సుందరయ్య విజ్ఞాన కేంద్రం సిబ్బంది కృష్ణ ప్రసాద్, వెంకన్న, నవతెలంగాణ హైదరాబాద్ జనరల్ మేనేజర్ లింగారెడ్డి, ఎల్బీ నగర్ జోన్ ఇన్‌చార్జి శేఖర్, ఏడీవీటీ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, సహారా ఎస్టేట్స్ అధ్యక్షులు జానీ, సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నారి ఐలయ్య, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, బట్టుపల్లి అనురాధ, మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు, ఇతర పార్టీ నాయకులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీఐటీయూ సంతాపం

లక్ష్మమ్మ మృతి పట్ల సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్‌లు సంతాపం తెలియజేస్తున్నట్టు ప్రకటన విడుదల చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ భౌతికకాయాన్ని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్ సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

తమ్మినేని సంతాపం

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ మరణం పట్ల ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపం తెలిపారు. నవతెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



మద్యం విక్రయిస్తే జరిమానా

- సంగారెడ్డి జిల్లా బొబ్బిలి గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం బొబ్బిలి గ్రామంలో ఎవరైన మద్యం అమ్మినా, కొన్నా జరిమానా విధించనున్నట్టు బుధవారం గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో బెల్ట్ షాపులను నిషేధించినా మద్యం తాగడం మాత్రం ఆపడం లేదని, ఈ క్రమంలో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాపోయారు. ఈ మేరకు మద్యం అమ్మకూడదని గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. గ్రామంలో మద్యం అమ్మితే రూ. 10 వేలు, మద్యం కొన్న వారికి రూ.5 వేల జరిమానా విధిస్తూ గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

ధరణిలో నిర్లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

693 దరఖాస్తులు ఈ రకంగా అపరిష్కృతంగా ఉన్నాయి. నిషేధిత జాబితా (పీవోబీ) దరఖాస్తులు సైతం భారీగానే ఉన్నాయి. మ్యుటేషన్ కావాల్సిన భూములు కూడా వందల సంఖ్యలోనే పెండింగ్‌లో ఉంటున్నాయి. ఖమ్మం జిల్లాలో అత్యధికంగా కొణిజర్ల, కూసుమంచి, తిరుమలాయపాలెంలో వందల సంఖ్యలో దరఖాస్తులు అపరిష్కృతంగా ఉంటున్నాయి. రాష్ట్రవ్యాప్తం గా 18 లక్షలకుపైగా దరఖాస్తులు రాగా ఇంకా లక్షలాది దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉంటున్నట్టు సమాచారం. ప్రభుత్వం వైపు నుంచి నిర్లక్ష్యం లేకున్నా కొందరు ఆఫీసర్లు అప్లికేషన్‌ల విషయంలో పట్టనట్టే వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మండలస్థాయి అధికారులకు అధికారం కట్టబెట్టినా కొత్త ఆర్‌ఓఆర్ 2024 చట్టం వస్తుందని కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

నెలల తరబడి అదనపు కలెక్టర్ల లాగిన్‌లు పెండింగ్

రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారానికి పడుతున్న సమయం, దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్న తీరుపై జనం విసిగిపోయారు. ఇప్పటికీ కొన్ని దరఖాస్తుల విషయంలో సరైన కారణాల ను చూపట్లేదు. అడిషనల్ కలెక్టర్, కలెక్టర్ లాగిన్‌లో నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్న ఫైల్స్‌ను ఆ తర్వాత రిజెక్ట్ చేస్తున్నారు. తిరస్కరణకు తగిన కారణాలను కూడా ధరణి పోర్టల్‌లో పొందుపరచడం లేదు. తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆన్‌లైన్‌లో టోటల్ ఫైల్ పంపించినా ఫిజికల్ ఫైల్ రాలేదన్న కారణంతో కొన్నింటిని రిజెక్ట్ చేస్తున్నారు. లేదంటే పెండింగ్‌లో ఉంచు తున్నారు. దరఖాస్తుదారుడు పదేపదే అడిగితేనో.. అంతో ఇంతో ముట్టజెప్పితేనో ఆ ఫైల్ ముందుకు కదులుతోంది. లేదంటే నెలల తరబడి అదనపు కలెక్టర్, కలెక్టర్ లాగిన్‌లలో పెండింగ్‌లోనే ఉంటోంది. ఒక్కో జిల్లాలో ఇలా వందలాది ఫైల్స్ పెండింగ్‌లో ఉంటున్నట్టు సమాచారం. తహసీల్దార్ ఆఫీసుల్లో అధికారులకు అంతో ఇంతో ఇస్తేనే చొరవ తీసుకుని ఫైల్స్ ఆర్డీవో, కలెక్టరేట్లకు పంపుతున్నారు. లేదంటే పైరవీలు ఉంటేనే ఆ ఫైల్‌కు మోక్షం లభిస్తోంది.

కొత్త ఆర్వోఆర్ చట్టంతోనైనా సమస్య పరిష్కారమయ్యేనా..?

కొత్త ఆర్వోఆర్‌తోనైనా సమస్యలు పరిష్కారం అవుతాయా? లేదా? అనే సందేహాలు కలుగుతున్నాయి. నిజానికి ఇది కేవలం రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టం మాత్రమే. అంటే రికార్డులను సవరించే సౌకర్యం మాత్రమే దీనిలో ఉంటుంది. కానీ దీని ద్వారా హక్కుల కల్పన సాధ్యం కాదని నిపుణులు అంటున్నారు. అయితే ఈ చట్టంలో సమూల మార్పులు తెచ్చి దేశానికే రోల్‌మోడల్‌గా ఉండేలా ఆర్వోఆర్ చట్టం 2024ను రూపొందిస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇప్పటికే కొత్త చట్టం డ్రాఫ్ట్‌ను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి అభిప్రాయాలు సేకరించా మన్నారు. 2000 ఎకరాలకు పైగా ఉన్న పెద్ద సర్వే నంబర్లను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని సర్వే చేయాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. ఇవన్నీ పూర్తి చేసి కొద్దిరోజుల్లోనే కొత్త ఆర్వోఆర్ 2024 చట్టాన్ని తీసుకొస్తామన్నారు. ధరణి సమస్యల పరిష్కారంతో పాటు రిజెక్ట్ కారణాలను కూడా తెలపాల్సిందేనని చెప్పారు.

కారణం లేకుండా రిజెక్ట్

(మొదటిపేజీ తరువాయి)

చేసుకుంటున్నాడు. కాగా ఆగస్టు నెలలో కలెక్టర్ రిజెక్ట్ చేసినట్టు ధరణి పోర్టల్ స్టేటస్‌లో కనిపించింది. దీనికి కారణాలేంటి.. అనేది మాత్రం అందులో లేదు. దరఖాస్తుదారుడు దీనిపై అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్‌ను సంప్రదిస్తే తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లమన్నారు. అక్కడికి వెళ్తే 'మీరు ఏ మీసేవలో అప్లై చేశారో అక్కడికి వెళ్తే దానిలో రిజెక్ట్ కారణాలు ఉంటాయి' అని అన్నారు. అక్కడికి వెళ్తే కూడా కారణాలు చూపట్లేదు. ఇదేంటని మళ్లీ అదనపు కలెక్టర్‌ను సంప్రదిస్తే 'కలెక్టర్ గారు ఎందుకు రిజెక్ట్ చేశారో మాకు తెలియదు. ఆ వివరాలు ఏవైనా ఉంటే కలెక్టర్ లాగిన్‌లోనే ఉంటాయి' అంటూ దాటవేసే సమాధానం చెప్పి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు ఆ దరఖాస్తుదారుడు మళ్లీ అప్లై చేయాలా? పాత అప్లికేషన్‌తోనే సమస్య పరిష్కారం అవుతుందా? అన్ని ధ్రువీకరణ పత్రాలు ఇచ్చినా అసలు రిజెక్ట్ ఎందుకు చేసినట్టు? వీటిలో ఏ ఒక్క దానికీ అధికారుల నుంచి సమాధానం లేదు. ఇలా అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. కొందరికి మాత్రమే కారణాలను చూపుతున్నారు.

ఏఎంవీఐ పోస్టులకు 113 మంది ఎంపిక

- టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఏఎంవీఐ) పోస్టులకు 113 మంది అభ్యర్థులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఎంపిక చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వారి వివరాలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఇతర వివరాల కోసం www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. రవాణా శాఖలో 113 ఏఎంవీఐ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 31న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఎడ్‌సెట్ ప్రత్యేకవిడతలో 3,222 మందికి సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా గురువారం సీట్లు కేటాయించారు. ఈ మేరకు ఎడ్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ పి రమేష్‌బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 5,114 మంది వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని తెలిపారు. బీఎడ్ కోర్సుల్లో కన్వీనర్ కోటాలో 5,439 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఎడ్‌సెట్ ప్రత్యేక విడతలో 3,222 మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. ఇంకా 2,217 సీట్లు మిగిలిపోయాయని తెలిపారు. ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు.

మల్ల యోధురాలు వినేశ్ ఫోగట్‌కు ఐద్వా శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన మల్ల యోధురాలు వినేశ్ ఫోగట్‌కు ఐద్వా రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు గురువారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఒక ప్రకటన విడుదల చేశారు. తనను అవమానాలకు గురిచేసిన బీజేపీని ఆమె ప్రజాక్షేత్రంలో ఓడించటం అభినందనీయమని తెలిపారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం

- నేడు కొందుర్గ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన
- మధిరలో భట్టి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలని సర్కారు నిర్ణయించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శుక్రవారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల భవనాల నిర్మాణాలకు శంకు స్థాపనలు జరగనున్నాయి. ఈమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుంటున్నారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలియజేశారు. వివిధ జిల్లాల్లోని 28 ప్రాంతాల్లో శంకుస్థాపనలు చేయనున్నట్టు ప్రకటించారు. తొలిదశలో చేపట్టనున్న ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత జిల్లాల కలెక్టర్లతో గురువారం సాయంత్రం సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, సీఎం కార్యాలయ కార్యదర్శి అజిత్‌రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, మధిర నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్కూలు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని తెలియజేశారు. శుక్రవారం జరిగే ఈ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జి మంత్రుల ఆమోదం పొందిన అనంతరం, ఈ కార్యక్రమాన్ని వేడుకలా ఘనంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులందరినీ ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించాలని సూచించారు. ఈ స్కూళ్ల నిర్మాణాలను రోడ్లు, భవనాల శాఖ చేపడుతుందన్నారు. గురువారం సాయంత్రమే సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో శంకుస్థాపన జరిగే ప్రాంతాన్ని పరిశీలించి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం భూమి అందుబాటులో ఉన్న ఈ 28 ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలకు శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పారు. రెండో దశలో ఇతర ప్రాంతాల్లో భూమిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని సీఎస్ వివరించారు.

28 నియోజకవర్గాల్లో శంకుస్థాపన

రాష్ట్రంలోని కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆందోల్, చాంద్రాయణ గుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్‌ఘన్‌పూర్, తుంగతుర్తి, మునుగోడు, చెన్నూరు, షాద్‌నగర్, పర్కాల, నారాయణ్‌ఖేడ్, దేవరకద్ర, నాగర్‌కర్నూల్, మానకొండూర్, నర్సంపేట తదితర నియోజకవ ర్గాల్లో స్కూళ్లకు శంకుస్థాపనలు జరగనున్నాయి. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించారు.

317 జీవో బాధితుల సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉంది

- మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో బాధితుల సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రితోపాటు సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి బెన్‌హర్ మహేష్‌దత్ ఎక్కాను 317 జీవో బాధిత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పడకంటి అజయ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. న్యాయపరమైన వివాదాల్లేకుండా ఉన్న 317 జీవో బాధితుల సమస్యను పరిష్కరించాలని కోరారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారాల మేరకు సాధ్య మైనంత వరకు 317 జీవో బాధితులకు న్యాయం చేస్తామన్నారు. మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ దామోదర రాజనర్సింహతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు మధుకర్‌రెడ్డి, వామన్‌రావు, ఎం సాయిరాం, రాథోడ్ ప్రకాశ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాపీ ఎడిటర్ ఉద్యోగాల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఆకాశవాణి-దూరదర్శన్ కేంద్రంలో కాంట్రాక్టు, పూర్తికాలపు ప్రాతిపదికన కాపీ ఎడిటర్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఆసక్తిగలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని దూరదర్శన్ కేంద్రం ప్రకటించింది. ప్రసార భారతి వెబ్ చిరునామా https://applications.prasarbharati.org ద్వారా నిర్ణీత గడువులోగా స్పందించాలని ఆ ప్రకటనలో తెలిపారు. కాపీ ఎడిటర్ ఉద్యోగానికి సంబంధించిన విద్యార్హతలు, వయసు, నిర్వహించాల్సిన పనులు, భత్యం వంటి అదనపు సమాచారం కోసం ప్రసార భారతి వెబ్ సైటులోని 'వేకెన్సీ' విభాగంలో ఉన్న నోటిఫికేషనులో చూడొచ్చని తెలిపారు. https://prasarbharati.gov.in/pbvacancies/

సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ బొమ్మరబోయిన కేశవులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం తీసుకొచ్చిందే సమాచార హక్కు చట్టమని చెప్పారు. దేశంలో ఎన్నో చట్టాలున్నాయనీ, కానీ.. యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టం-2005 ఎంతో కీలకమైందని వివరించారు. ప్రజాస్వామ్య పాలనలో సమాచారం తెలుసుకోవడం పౌరుల హక్కని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గ్రంథి భవానీప్రసాద్ మాట్లాడుతూ జీవించే హక్కు, మాట్లాడే హక్కు, ప్రశ్నించే హక్కులను చట్టాలే కల్పించాయని తెలిపారు.

వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి మంగబాబు మాట్లాడుతూ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ పేరుతో సంస్థను స్థాపించి క్షేత్ర స్థాయిలో చట్టంపై అవగాహన కల్పించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సమాచార హక్కు పరిరక్షణ సమితి సెక్రెటరీ జనరల్ డాక్టర్ ధర్మరాజు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయినా ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ పథకాలు భేష్


- నగరంలో ఏపీ మున్సిపల్ అధికారుల బృందం పర్యటన



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న పథకాలు భేష్ అని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అధికారుల బృందం కితాబిచ్చింది. జీహెచ్ఎంసీలో అమలు చేస్తున్న పథకాలపై అధ్యయనం చేయడానికి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన మున్సిపల్ అధికారులు గురువారం జీహెచ్ఎంసీ విధానాలు, అభివృద్ధి పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ట్యాక్స్, ఫైనాన్స్, సీఆర్ఎంపీ (కస్టమర్ రిలేషన్ మేనేజ్‌మెంట్ పోర్టల్), సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి కీలక విభాగాల్లో జీహెచ్ఎంసీ తీసుకుంటున్న చర్యలపై అధికారులు వారికి వివరించారు. జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్ (ట్యాక్స్), గీత రాధిక (ఫైనాన్సు), సీఆర్ఎంపీ విభాగంలో సీఈ భాస్కర్ రెడ్డి, ఫైనాన్స్ అడ్వైజర్ శరత్ చంద్ర, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో యస్ఈ కోటేశ్వరరావు, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి, తదితరులు తమ విధానాలు, ప్రజల సమస్యల పరిష్కరించే విధానాలను ఆంధ్ర అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అధికారులు జీహెచ్ఎంసీ అమలు చేస్తున్న పథకాలను ప్రశంసించారు. ఈ బృందంలో గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు, ఈఈ సుందర రామిరెడ్డి, ఏలూరు కమిషనర్ ఏ. భాను ప్రతాప్, ఏఈ ఎలక్ట్రికల్ శేషగిరిరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నంబూరి రవి, నెల్లూరు మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎస్ఈ గిరిధర్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ కాలూరి వెంకట నాగ రవి, మనోజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఒకే గ్రామంలో ఐదుగురుకి టీచర్ ఉద్యోగాలు



నవతెలంగాణ-వైరా

ఖమ్మం జిల్లా వైరా మండలం సిరిపురం(కేజీ) గ్రామానికి చెందిన ఐదుగురు డీఎస్సీ ఫలితాల్లో ర్యాంకులు సాధించి టీచర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరంతా బుధవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాలు అందుకున్నారు. ఎస్‌జీటీలుగా ఇనపనూరి ఉపేంద్ర, కొత్తపల్లి శివ ప్రసాద్, పూర్ణకంటి రాణి, కంభంపాటి నవ్య ఎంపికయ్యారు. అయినాల భరత్ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

తేనెటీగల దాడిలో రైతు మృతి

- మరొకరికి గాయాలు

నవతెలంగాణ - బోయినిపల్లి

తేనెటీగల దాడిలో రైతు మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో గురువారం జరిగింది. బోయినిపల్లి మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన కందాడి లక్ష్మారెడ్డి(60) గురువారం ఉదయం పొలం పనులకు వెళ్లారు. అక్కడ తేనెటీగలు ఒక్కసారిగా లక్ష్మారెడ్డి, రవీందర్‌రెడ్డిపై దాడి చేశాయి. దాంతో లక్ష్మారెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. అల్లూరి రవీందర్ రెడ్డి తీవ్రంగా గాయపడగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పండుగ వేళ ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ఆడపిల్లను బతకనిద్దాం.. చెరువుల్ని కాపాడుకుందాం

- సద్దుల బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క



హన్మకొండ పద్మాక్షి గుట్ట వద్ద సద్దుల బతుకమ్మ సంబురాల్లో మహిళలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'ఆడపిల్లలను బతకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. మహిళల ఎదుగుదలకు ప్రతి ఒక్కరం సహకరిద్దాం' అని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) పిలుపునిచ్చారు. మహిళలను గౌరవించడాన్ని పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పాలనీ, వారిలో నైతిక విలువలను పెంపొందించాలని తల్లిదండ్రులకు చేతులెత్తి వేడుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం రాత్రి హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి సీతక్క, ప్రజా గాయని విమలక్క, ఎమ్మెల్సీ కోదండరామ్, హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పలువురు కార్పొరేషన్ చైర్మెన్లు హాజరయ్యారు. సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు, పర్యాటక శాఖ డైరెక్టర్ ఇలా త్రిపాఠి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తెలంగాణ అమరవీరుల స్మారక కేంద్రం నుంచి ట్యాంక్‌బండ్ వరకు సీతక్క, విమలక్కతో పాటు మహిళా అధికారులు బతుకమ్మలతో ర్యాలీగా వెళ్లారు. అక్కడ బతుకమ్మ ఆడారు. వేదిక నుంచి అక్కడకొచ్చిన వారినుద్దేశించి సీతక్క మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తన పాట ద్వారా సమానత్వం కోసం ప్రయత్నం చేస్తున్న విమలక్కకు అభినందనలు తెలిపారు. బతుకమ్మ అంటే బతుకునిచ్చే పండుగ అన్నారు. తెలంగాణ అంటేనే చెరువులు, వాగులు, వంకలు, అడవులు, గుట్టలు అని చెప్పారు. చెరువులే వ్యవసాయ ప్రధాన ఆధారమనీ, అవి నిండితేనే పంటలు పండేదని అని అన్నారు. ఆ పంటల నవధాన్యాలు తెచ్చి ఆడిపాడే పండుగే బతుకమ్మ అని చెప్పారు. గునుగు పువ్వు, కట్ల పువ్వు, శంకుపూవులో ఔషధ గుణాలున్నాయనీ, అవన్నీ చెరువులో చేరితే నీరు శుద్ధి అవుతుందని అన్నారు. చెరువులను రక్షించుకుని భవిష్యత్ తరాలకు అందిద్దామనీ, జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు. బతుకమ్మతో మన సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడుకుందామన్నారు. మహిళలకు అండగా ఉంటామని ప్రతి ఇంట్లో సోదరుడు ప్రతిన బూనాలని కోరారు. విమలక్క మాట్లాడుతూ..బతుకమ్మకు కులమతాల్లేవన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగిపోవాలని ఆకాంక్షించారు. చెరువులను, కుంటలను కాపాడుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి పిలుపును ప్రతి ఒక్కరూ స్వాగతించాలని పిలుపునిచ్చారు. హైడ్రాలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.

తల్లిదండ్రుల్లారా..మహిళలను గౌరవించడాన్ని పిల్లలకు నేర్పండి

బతుకమ్మకు పూజ..వేలాదిమందితో ర్యాలీ

బతుకమ్మ సంబురాల్లో భాగంగా తొలుత తెలంగాణ అమరవీరుల స్మారక కేంద్రం వద్ద బతుకమ్మకు పూజను సీతక్క నిర్వహించారు. సీతక్క, విమలక్క, తదితర ఉన్నతాధికారులు, కార్పొరేషన్ల చైర్‌పర్సన్‌లు బతుకమ్మలను ఎత్తుకుని వేలాదిమందితో ర్యాలీగా ట్యాంక్‌బండ్‌పైకి వెళ్లారు. ఒగ్గుడోలు కళాకారులు డోళ్లు కొడుతూ తమ నృత్యప్రదర్శన చేశారు. గుస్సాడీ, కోయ నృత్యాలను ఆదివాసీలు ప్రదర్శించారు. పలువురు మహిళలు కోలాటం ఆడుతూ ముందుకు సాగారు.


ప్రత్యేక ఆకర్షణగా క్రాకర్స్, లేజర్ షోలు



బతుకమ్మ సంబురాల్లో భాగంగా పర్యాటక, సాంస్కృతిక శాఖలు ఏర్పాటు చేసిన ప్రత్యేక లైటింగ్ సిస్టమ్‌తో ట్యాంక్‌బండ్ దేదీప్యమానంగా వెలుగొం దింది. బతుకమ్మ ఆడుతున్న సమయంలో ప్రత్యేకంగా లేజర్‌షో నిర్వహించారు. క్రాకర్స్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐదు నిమిషాల పాటు రంగురంగుల కాంతులతో నక్షత్రాలు నేలరాలు తున్నాయా? అన్నట్టు కనిపించింది. ట్యాంక్ బండ్‌కు కుటుంబస మేతంగా వచ్చినవారు క్రాకర్‌షోను ఆసక్తిగా తిలకిం చారు. సంబురాల ముగింపు సందర్భంగా సీతక్క, విమలక్క బతుకమ్మలను ఎత్తుకుని వేదిక నుంచి కిందకు దిగారు. అక్కడున్న మహిళల కోరికమేరకు మళ్లీ అక్కడ బతుకమ్మ ఆడారు.

గాంధీ స్మారక ట్రస్ట్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్

హైకోర్టులో పిటిషన్ దాఖలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా గాంధీ స్మారక నిధికి చెందిన భూమి ప్రయివేట్ వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేయటాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో ఆరు వారాల్లోగా కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులైన సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, భూపరిపాలన ప్రధాన కమిషనర్, సిద్దిపేట జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ ఇతరులను ఆదేశించింది. సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని కోఠి గాంధీ స్మారక నిధికి చెందిన భూమి అన్యాక్రాంతం అయ్యిందని పేర్కొంటూ అదే గ్రామస్తుడు తుపాకుల బాల రంగం ఇతరులు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ జె. శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారించింది. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలోని సర్వే నెం. 241/ఎ/బి2/1లో 3, సర్వే నెం 241/ఎ/బి2/2లో 2.34.. మొత్తం 5.34 ఎకరాలను 2022 ఆగస్టు 6న చట్ట వ్యతిరేకంగా జరిగిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి. శ్రీనివాసు కొండాయి అనే వ్యక్తికి భూమితో సంబంధం లేని అరిగే శ్రీహరి (రిటైర్డు తహసీల్దార్), హైదరాబాద్‌లో ఉండే అరిగె విజయ్ కుమార్ రిజిస్టర్ చేయటం పాత, కొత్త ఆర్ఓఆర్ యాక్ట్‌కు వ్యతిరేకం. గాంధీ సిద్ధాంతాలు, భగవద్గీత బోధనల వ్యాప్తి కోసం ఒక దాత ట్రస్టుకు ఇచ్చిన భూములను ప్రయివేట్ వ్యక్తులు కాజేయటాన్ని అడ్డుకోవాలి. జాయింట్ సబ్ రిజిస్ట్రార్ (తహశీల్దార్) చేసిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలి... అని పిల్‌లో పిటిషనర్లు పేర్కొన్నారు. విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

పెద్దల సభలో తెలంగాణ గొంతుక

ఎంపీ అభిషేక్ సింఘ్వీ అభినందన సభలో విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీను తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపడం చారిత్రాత్మక అవసరమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పెద్దల సభలో తెలంగాణ గొంతుక వినిపించనున్నారని చెప్పారు. భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని కాపాడటంలో విజయం సాధించిన గొప్ప న్యాయవాది అని కొనియాడాదరు. గురువారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు గిరీష్ సంఘీ ఆధ్వర్యంలో ఎంపీ అభిషేక్ మను సింఘ్వీ ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని కాపా డటంలో విజయం సాధించి దేశంలోనే నిష్ణాతులైన గొప్ప న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు గడించారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం తన గళాన్ని వినిపిం చనున్నారని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రానికి విభజన చట్టం ద్వారా రావాల్సిన హక్కులు దశాబ్దకాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తు చేశారు. చట్టసభల్లో, న్యాయస్థానాల్లో వాదించి నిధులు రాబట్టాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఉన్న అతి కొద్ది మంది నిష్ణాతులైన న్యాయవాదుల్లో ఆయన ఒకరనీ, తెలంగాణ రాష్ట్ర ప్రయో జనాలకు ఉపయోగపడేటువంటి గొప్ప వ్యక్తిని ఎంపీలుగా గెలిపించుకునేందుకు ఓటు వేయడం తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్షానికి చాలా సంతో షంగా ఉందన్నారు. కిష్టమైన కేసులు వాదించాల్సి వచ్చి నప్పుడు వారి వాదనలు వినిపించేందుకు, వారు తీసు కొచ్చిన తీర్పులు చూసేం దుకు దేశ ప్రజలు చాలా ఆసక్తిగా చూసిన సంఘ టనలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. మాజీ మంత్రి కె జానా రెడ్డి, మాజీ ఎంపీ వి.హనుమం తరావుతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఇంకా టీఎస్‌గానే పొగ గొట్టం

అశ్వారావుపేట కొత్త పవర్‌ప్లాంట్‌లో మారని రాష్ట్రం పేరు



నవతెలంగాణ - అశ్వారావుపేట

గత ప్రభుత్వంలో పెట్టిన టీఎస్ పేరును ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని టీజీగా మార్చిన విషయం తెలిసిందే. అయితే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని పామాయిల్ ఫ్యాక్టరీలో నిర్మించిన పవర్‌ప్లాంట్ పొగ గొట్టంపై టీఎస్ అని ఉండటం, దాన్ని ఈ నెల 12న ప్రారంభించనుండటంతో చర్చనీయాంశంగా మారింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రూ.32 కోట్ల వ్యయంతో 2.5 మెగావాట్ల పవర్ ప్లాంట్‌ను నూతనంగా నిర్మించారు. దాన్ని ఈ నెల 12న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించనున్నారు. అయితే ఈ పవర్ ప్లాంట్ పొగ గొట్టంపై టీఎస్‌గానే దర్శనమిస్తుంది. మే 16న తెలంగాణ రాష్ట్ర అధికారిక సంక్షిప్త నామాన్ని టీఎస్ నుంచి టీజీగా మారుస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దాంతో ఆయా ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలను సూచించే బోర్డుల్లో టీజీగా మార్పు చేయాలని సూచించారు. కానీ అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ పవర్ ప్లాంట్‌పై ఇప్పటికీ "టీఎస్" ఆయిల్ ఫెడ్ అని ఉంది. రాష్ట్రవ్యాప్తంగా పామాయిల్ పంటను విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తెలంగాణలో పామాయిల్ ఆదర్శవంతంగా సాగవుతున్న ప్రాంతం అశ్వారావుపేట కావడంతో.. రాష్ట్రం నలుమూలల నుంచి రైతులు పామాయిల్ సాగుపై అవగాహన కోసం అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని సందర్శిస్తుంటారు. దసరా పండుగ రోజున జరుగనున్న పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టీజీ ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి, ఎండీ యాస్మీన్ భాషాతో పాటు ప్రముఖ శాస్త్రవేత్తలు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల రైతులు హాజరుకానున్నారు. ఇందుకోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. దాంతో పొగగొట్టం మీద రాష్ట్రం పేరు మారకపోవడం చర్చనీయాంశమవుతోంది.

మిషన్ భగీరథ ట్యాంక్‌లో కోతి కళేబరం

- వారం రోజులుగా ఆ నీరే గ్రామస్తులకు సరఫరా



నవతెలంగాణ-కుభీర్

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని నిగ్వ గ్రామంలోని మిషన్ భగీరథ ట్యాంక్‌లో కోతి కళేబరం లభ్యమవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ నీటి ట్యాంకు ద్వారా వస్తున్న నీటిని ప్రజలు వివిధ అవసరాలకు వినియోగించుకుంటుండగా.. నీరు దుర్గంధం రావడంతో గ్రామస్తులకు అనుమానం వచ్చింది. గ్రామంలో ఉన్న భగీరథ ట్యాంకుపైకి ఎక్కి గమనించగా, ఆ ట్యాంకులో కుళ్లిన కోతి కళేబరం కనిపించింది. దాంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయ పడ్డారు. గ్రామ నీటి నిర్వాహకులకు సరిగ్గా వేతనాలు అందక పోవడంతోనే ఇలాంటి దుస్థితి ఏర్పడిందని గ్రామస్తులు భావిస్తు న్నారు. మిషన్ భగీరథతో శుద్ధమైన జలం వస్తుందనుకుంటే ఇటువంటి విషపూరితమైన నీరు అందడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకొని ట్యాంక్‌ను శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇన్ని రోజులుగా కుళ్లిపోయిన కళేబరం నీళ్లు తాగినందుకు ప్రభుత్వం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి గ్రామస్తులను పరీక్షించాలని కోరుతున్నారు. లేని పక్షంలో గ్రామస్తులందరూ ఏకమై ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

15న నేవీ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన

- మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం : ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి వెల్లడి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని దామగుండం గ్రామంలో ఈనెల15న నేవీ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నట్టు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను గురువారం మంత్రి నివాసంలో కలిసి ఆయన ఆహ్వానపత్రిక అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ రాడార్ స్టేషన్ నిర్మాణంతో భారత రక్షణ వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందన్నారు. పరిగి నియోజకవర్గ ప్రజ లకు ఈ స్టేషన్ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగు పడటంతోపాటు, దేశంలోనే రెండో రాడార్ స్టేషన్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు లభించనుందని మంత్రి తెలిపారు. రాడార్ స్టేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ బీర్ సింగ్, పలువురు నేవీ అధికారులు మంత్రిని కలిశారు.

ఆ తహశీల్దార్ల వివరాలు పంపండి

- కలెక్టర్లకు సీసీఎల్ఏ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల సమయంలో ఇతర జిల్లాలకు బదిలీ అయి తిరిగి తమ జిల్లాలకు వెళ్లాలనుకునే తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్ల వివరాలను పంపించాలని ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ (సీసీఎల్ఏ) జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇటీవల రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన సమావేశంలో తమను ఎన్నికల ముందు ఉన్న జిల్లాలకు పంపించాలని తహశీల్దార్లు మంత్రికి విన్నవించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీసీఎల్ఏ మూడు పనిదినాల్లో తహశీల్దార్ పేరు, ప్రస్తుతం పని చేస్తున్న జిల్లా, ఎన్నికలకు ముందు పని చేసిన జిల్లా, సొంత జిల్లా వివరాలను పంపించాలని కోరారు.

నలమాద పురుషోత్తమ్‌రెడ్డికి సీఎం శ్రద్ధాంజలి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భారీనీటి పారుదల శాఖ మంత్రి నలమాద పురుషోత్తమ్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. గురువారం మాదాపూర్ హైటెక్స్‌లో నిర్వహించిన దిశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలదండలేసి నివాళులర్పించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పద్మావతి, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు నివాళులర్పించారు.

దసరా తర్వాత కులగణన

- సీఎం రేవంత్ రెడ్డి : జాజుల శ్రీనివాస్ బృందం అభినందనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దసరా తర్వాత కులగణనను ప్రారంభిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ బృందం ముఖ్యమంత్రిని కలిసింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రణాళిక శాఖ ద్వారా కులగణన చేపడతామని చెప్పారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీసీ సంఘాలు కృషి చేయాలని కోరారు. కులగణనకు సర్వం సిద్ధం చేశామనీ, రెండు నెలల్లో ఆ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలు, పార్టీ ఎన్నికల ప్రణాళిక ప్రకారం రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేశామని గుర్తు చేశారు. బీసీ కమిషన్‌ను నియమించి కులగణనకు ఎలాంటి అవరోధాలు, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా పకడ్బందీగా జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కులగణనను రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిర్వహిస్తున్నామనీ, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా, కాంగ్రెస్ ప్రభుత్వం పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా చేపడతామని ఆయన వెల్లడించారు. ఆ ప్రక్రియను రానున్న 60 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. జాజుల మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్ర కులగణను నిర్వహించటానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో, బీసీ కమిషన్ పర్యవేక్షణలో నిర్వహించాలని నిర్ణయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో సీఎంతో భేటీ కావటం సంతోషంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మహేష్ కుమార్ గౌడ్‌కు ఈ సందర్భంగా బీసీ సంఘం నేతలు సత్కరించారు.

ఫ్లోరిడాలో మిల్టన్ బీభత్సం

- అంధకారంలో 15లక్షల మంది

టాంపా (ఫ్లోరిడా) : హరికేన్ మిల్టన్ ఫ్లోరిడాలో బీభత్సం సృష్టించింది. బుధవారం రాత్రి 8.30గంటల సమయంలో ఫ్లోరిడాలోని సియస్టా కే సమీపంలో తీరాన్ని దాటింది. కేటగిరీ 3గా వర్గీకరించిన ఈ తుపాను కారణంగా గంటకు 160 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి,. భారీగా వర్షాలు కురిశాయి. ఆకస్మిక వరదలు సంభవించాయని జాతీయ తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు టోర్నడోలు చోటు చేసుకున్నాయి. ఈ తుపాను ప్రభావంతో 15లక్షల మంది అంధకారంలో మగ్గుతున్నారు. పెద్ద సంఖ్యలో గృహాలు విధ్వంసమయ్యాయని, కొంతమంది మరణించారని వార్తలందాయి. ఎంతమంది అనే వివరాలు ఇంకా పూర్తిగా అందలేదని సెయింట్ లూటీ కౌంటీ షరీఫ్ తెలిపారు. టాంపా బే ఏరియాలో 41 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దాంతో ఆకస్మిక వరదలు సంభవించాయి. పెద్ద ఎత్తున వరద సహాయక చర్యలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు.



20 స్థానాల్లో ఈవీఎంలకు
సీల్ వేయండి
ఈసీని కోరిన కాంగ్రెస్

న్యూఢిల్లీ : కౌంటింగ్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ పూర్తయ్యే వరకు హర్యానాలోని 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం)ను సీల్ చేయాలని కాంగ్రెస్ ఎన్నికల సంఘాన్ని (ఈసీ) కోరింది. హర్యానాలో 90 మంది సభ్యులున్న అసెంబ్లీలో బీజేపీ 48 స్థానాల్లో విజయం సాధించిన ఒక రోజు తర్వాత ఇది జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 37 సీట్లు గెలుచుకున్న విషయం విదితమే. మంగళవారం వెలువడిన ఫలితాల తర్వాత కాంగ్రెస్ నాయకులు పవన్ ఖేరా, జైరాం రమేష్ మాట్లాడుతూ.. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, అనేక జిల్లాల్లో ఈవీఎంల పనితీరుకు సంబంధించిన 'తీవ్రమైన సమస్యలను' ఉటంకిస్తూ.. ఫలితాలు దానికి ఆమోదయోగ్యం కాదన్నారు. బీజేపీ గెలిచిన హిసార్, మహేంద్రగఢ్, పానిపట్ నియోజకవర్గాల నుంచి 99 శాతం బ్యాటరీ లెవెల్స్ ఉన్న ఈవీఎంలపై పార్టీకి ఫిర్యాదులు అందాయని ఖేరా ఆరోపించారు. యూనిట్లు 60 శాతం నుంచి 70 శాతం వరకు బ్యాటరీ స్థాయిలను కలిగి ఉన్న చోట కాంగ్రెస్ గెలిచిందని ఆయన వివరించారు.

అయితే, ఎన్నికల సంఘం కాంగ్రెస్ ప్రకటనలను తోసిపుచ్చింది. దేశ ప్రజాస్వామ్య వారసత్వంలో ఇది ఎన్నడూ వినలేదని పేర్కొన్నది. ఈ మేరకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాసింది. అనంతరం బుధవారం ఖేరా, రమేశ్, కేసీ వేణుగోపాల్, అశోక్ గెహ్లాట్, అజయ్ మాకెన్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపీందర్ సింగ్ హుడాలతో కూడిన కాంగ్రెస్ నేతల బృందం న్యూఢిల్లీలో ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమై అక్రమాలపై మెమోరాండం సమర్పించింది. రాబోయే 48 గంటల్లో మేము ఈసీకి మరికొన్ని ఫిర్యాదులను అందిస్తామని ఆయన అన్నారు.

ధరిత్రి మనుగడకే ముప్పు
అంతరించిపోతున్న వన్యప్రాణులు

- అర్థ శతాబ్దిలో 73 శాతం తగ్గుదల
- ధ్వంసమవుతున్న సహజ సంపద
- వాతావరణంలో అనూహ్య మార్పులు
- ఆవాసాలు, ఆహారానికీ ఇబ్బందే



న్యూఢిల్లీ : ప్రపంచంలో వన్యప్రాణుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే చాలా జాతులు కనుమరుగయ్యాయి. మరికొన్ని జాతులు అక్కడక్కడా కన్పిస్తూ తామూ ఉన్నామని గుర్తు చేస్తున్నాయి. గత అర్థ శతాబ్ద కాలంలో వన్యప్రాణుల సంఖ్య 73 శాతం తగ్గిపోయిందంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉన్నదో అర్థమవుతుంది. రెండు సంవత్సరాల క్రితం వన్యప్రాణుల సంఖ్యలో 69 శాతం తగ్గుదల నమోదు కాగా ఇప్పుడది 73 శాతానికి చేరింది. వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ద్వైవార్షిక నివేదిక ప్రకారం మంచినీటి వనరులపై ఆధారపడి జీవిస్తున్న వన్యప్రాణుల సంఖ్య అత్యధికంగా 85 శాతం తగ్గిపోయింది. భూమి పైన 69 శాతం, సముద్రాలలో 56 శాతం మేర వన్యప్రాణుల సంఖ్య పడిపోయింది. వన్యప్రాణులు నివసించడానికి అనువైన స్థలాలు లభించకపోవడం, పలు జాతులు అంతరించిపోవడం ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కన్పిస్తోంది. ఆహార లభ్యత నానాటికీ తగ్గిపోవడం వన్యప్రాణుల పాలిట పెద్ద శాపంగా మారుతోంది. వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల ప్రభావం సరేసరి. ఇవన్నీ వన్యప్రాణుల జీవనానికి, పర్యావరణానికి పెను సవాలుగా మారాయి.

డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ కిర్‌స్టెన్ ఓ ప్రకటన విడుదల చేస్తూ ప్రకృతి ప్రసాదించిన సహజ సంపద ధ్వంసం కావడం, వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల కారణంగా వన్యప్రాణుల జీవనం దుర్భరంగా మారిందని, దానితో పాటు పర్యావరణ వ్యవస్థ కూడా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామం ధరిత్రి ఉనికిని పరిరక్షించే వ్యవస్థలను నష్టపరిచి, సమాజాలను అస్థిరపరుస్తుందని చెప్పారు.

మన దేశంలో...

నివేదికలో మన దేశానికి సంబంధించి ప్రత్యేకంగా సమాచారమేదీ లేదు. అయితే దేశంలో క్షీరదాలు (పాలిచ్చే జంతువులు), పక్షులు, తేనెటీగలు, ఉభయచరాలు (నీటిలోనూ, నేల పైన జీవించగలిగేవి), తాబేళ్ల సంఖ్య వేగంగా పడిపోతోందని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా మన దేశంలో రాబందులకు చెందిన మూడు జాతుల ఉనికి ప్రశ్నార్థకం కావడం ఆందోళన కలిగిస్తోంది. తెలుపు రాబందులు, భారతీయ రాబందులు, భారతీయ రాబందులను పోలి ఉండే హిమాలయన్ సన్నముక్కున్న రాబందులు... ఈ మూడు జాతులు ఇప్పుడు చాలా అరుదుగా కన్పిస్తుంటాయి. ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినడం, వివిధ జాతుల వన్యప్రాణులు వేగంగా కనుమరుగు కావడం వంటి పరిణామాలను ముందస్తు హెచ్చరిక సంకేతాలుగా భావించవచ్చు.

వేర్వేరు ప్రాంతాలు... వేర్వేరు కారణాలు

మన దేశం సహా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రధానంగా కాలుష్య భూతం వన్యప్రాణుల సంఖ్య తగ్గడానికి కారణమవుతోంది. ఈ ప్రాంతంలో వన్యప్రాణుల సంఖ్య సగటున 60 శాతం తగ్గిపోతోంది. జూలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ అందజేసిన లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ (ఎల్‌పీఐ) ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఎల్‌పీఐలో ప్రపంచంలోని 5,230 జాతులకు చెందిన 32 వేల వన్యప్రాణుల సమాచారం ఉంది. వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోవడానికి కారణాలు అన్ని ప్రాంతాలలో ఒకేలా లేవు. ప్రకృతిలో ఎదురవుతున్న వేర్వేరు ఒత్తిడుల దృష్ట్యా అవి కూడా భిన్నంగా ఉంటున్నాయి. దక్షిణ అమెరికా, కరీబియన్, ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాలలో వన్యప్రాణుల సంఖ్య వేగంగా తగ్గిపోతోంది. యూరప్, ఉత్తర అమెరికాలో 1970కి ముందే సహజ వనరులపై పెద్ద ఎత్తున ప్రభావం కన్పించింది. అందువల్ల ఈ ప్రాంతాలలో వన్యప్రాణుల సంఖ్యలో పెద్దగా తగ్గుదల కన్పించడం లేదు.

పీఠభూమిని కాపాడుకునేందుకు నిర్దిష్ట చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని నివేదిక అభిప్రాయపడింది. ఆ విషయంలో భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించింది. దేశంలో పెద్ద పులుల సంఖ్యను ఉదాహరణగా ప్రస్తావించింది. 2022 నాటికి దేశంలో 3,682 పులులు ఉన్నాయి. 2018లో నమోదైన సంఖ్య 2,967తో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదలే. పర్యావరణ మంత్రిత్వ శాఖ ఇటీవలే మంచు ప్రాంతాలలో చిరుతపులుల సంఖ్యను లెక్కించేందుకు ఓ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రపంచ దేశాలు కూడా వన్యప్రాణుల సంరక్షణ కోసం చర్యలు చేపట్టాలని నివేదిక కోరింది. 2030 నాటికి ప్రకృతిలోని సహజ సంపదలను సాధారణ స్థాయికి తెచ్చేందుకు అవసరమైన అంతర్జాతీయ ఒప్పందాలు, పరిష్కారాలు మన వద్ద ఉన్నాయని గుర్తు చేసింది. అయితే ఆ దిశగా పెద్దగా పురోగతి మాత్రం కన్పించడం లేదని పెదవి విరిచింది.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో వైఫల్యం

ఎస్‌డీజీల సాధనలో 30 శాతం లక్ష్యాలకు సంబంధించి 2015 నుండే ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. వాతావరణంపై జాతీయ స్థాయిలో నిర్దేశించుకున్న కట్టుబాట్ల కారణంగా ఈ శతాబ్దం చివరి నాటికి ప్రపంచ సగటు ఉష్ణోగ్రత దాదాపు మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. వచ్చే నెలలో జరగనున్న కాప్29 సదస్సు, ఆ తర్వాత జరిగే ఐరాస జీవ వైవిధ్య సదస్సు నేపథ్యంలో విడుదలైన ఈ నివేదిక ప్రాధాన్యతను సంతరించుకుంది. రాబోయే ఐదు సంవత్సరాల కోసం తీసుకునే కార్యాచరణలు భూగోళం మనుగడకు ఎంతో కీలకమని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా సీఈఓ, సెక్రెటరీ జనరల్ రవి సింగ్ చెప్పారు.



ఎందుకు ఓడాం?
హర్యానాపై కాంగ్రెస్ పెద్దల సమీక్ష
డుమ్మా కొట్టిన హుడా, పీసీసీ చీఫ్

న్యూఢిల్లీ : హర్యానాలో ఎదురైన పరాజయంపై కాంగ్రెస్ పెద్దలు గురువారం సమీక్ష నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నేతృత్వంలో ఆయన నివాసంలో జరిగిన ఈ సమావేశానికి అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఎన్నికల పరిశీలకులు అశోక్ గెహ్లాట్, అజయ్ మాకెన్, రాష్ట్రానికి చెందిన ఏఐసీసీ కార్యదర్శులు హాజరయ్యారు. అయితే మాజీ ముఖ్యమంత్రి భూపీందర్ సింగ్ హుడా, పీసీసీ అధ్యక్షుడు ఉదయ్ భాన్ ఈ సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. ఫలితాలు అనూహ్యంగా వచ్చాయని, ఎగ్జిట్-ఎగ్జాట్ పోల్స్ మధ్య చాలా తేడా ఉన్నదని, దీనిపై అవసరమైన చర్యలు తీసుకుంటామని సమావేశం అనంతరం మాకెన్ తెలిపారు.

అంతర్గత కుమ్ములాటలే పార్టీ ఓటమికి కారణమా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు మాకెన్ బదులిస్తూ 'చాలా అంశాలు ఉన్నాయి. ఎన్నికల కమిషన్ నుంచి అంతర్గత విభేదాల వరకూ.. వీటన్నింటిపైన చర్చించాం. భవిష్యత్తులో కూడా చర్చిస్తాం. ఎందుకంటే ఇది అతి పెద్ద కుదుపు. ఓ గంటలోనో, గంటన్నరలోనో అన్ని విషయాలు చర్చించలేం' అని తెలిపారు.

కేంద్ర పన్నుల్లో వాటా కింద
తెలంగాణకు రూ.3,745 కోట్లు

- ఏపీకి రూ.7,211 కోట్లు
- దేశంలోని 28 రాష్ట్రాలకుగానూ రూ.1,78,173 కోట్లు విడుదల

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర పన్నుల్లో వాటా కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ. 3,745 కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 7,211 కోట్లు విడుదల చేసింది. అక్టోబర్ నెలకుగానూ రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటాను గురువారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులో భాగంగా దేశంలోని 28 రాష్ట్రాలకుగానూ రూ.1,78,173 కోట్లను విడుదల చేసినట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అక్టోబర్ నెల పన్నుల వాటా కింద రాష్ట్రాలకు కేంద్రం రూ.89,087కోట్లు, దసరా, దీపావళి నేపథ్యంలో మూలధన వ్యయాన్ని వేగవంతం చేసే ఉద్దేశంతోనే అడ్వాన్స్ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రూ.89,086 కోట్లను కలిపి విడుదల చేసినట్టు పేర్కొంది. కాగా పన్నుల వాటాలో ఉత్తరప్రదేశ్‌కు అత్యధికంగా రూ.31,962 కోట్లు విడుదలయ్యాయి. ఆ తరువాత స్థానంలో బీహార్ రూ.17,921కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ. 13,987 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ. 13,404 కోట్లను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అత్యల్పంగా గోవాకు రూ.688 కోట్లు, సిక్కింకు రూ.691 కోట్లు, మిజోరానికి రూ.891 కోట్లను పన్నుల వాటా కింద విడుదల చేసింది. ఈ మూడు రాష్ట్రాలకు మాత్రమే రూ.1,000 కోట్ల లోపు విడుదల చేసింది. నిబంధనల ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరంలో 14 వాయిదాల్లో కేంద్ర పన్నుల వాటాను రాష్ట్రాలకు పంపిణీ చేయొచ్చని తెలిపింది. ఇందుకు భిన్నంగా 11 నెలల్లో పదకొండు వాయిదాలతో పాటు మార్చిలో మూడు సార్లు పన్నుల వాటాను విడుదల చేసినట్టు వెల్లడించింది. కాగా పండగల సీజన్‌లో అభివృద్ధి, సంక్షేమ సంబంధిత వ్యయాలకు ఆర్థిక సాయం చేసే ఉద్దేశంతోనే తాజాగా అడ్వాన్స్ ఇన్‌స్టాల్‌మెంట్‌ను పంపిణీ చేసినట్టు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

భారత్-ఆసియాన్ స్నేహ బంధం విలువైనది
లావోస్ సదస్సులో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



వియాంటియాన్ : ప్రపంచంలో కొన్ని ప్రాంతాలు ఘర్షణలు, ఉద్రిక్తతలతో సతమతమవుతున్న సమయంలో భారత్-ఆసియాన్ స్నేహ బంధం చాలా ముఖ్యమైనదని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం వ్యాఖ్యానించారు. ఇక్కడ ప్రారంభమైన 21వ భారత్-ఆసియాన్ సదస్సు నుద్దేశించి ఆయన ప్రసంగించారు. పదేళ్ళ క్రితం తాను ప్రాచ్య దేశాల విధానాన్ని ప్రకటించానని, దీనివల్ల ఈ దశాబ్ద కాలంలో భారత్, ఆసియాన్ దేశాల మధ్య చారిత్రక సంబంధాలకు కొత్త శక్తి సామర్థ్యాలు, దిశా నిర్దేశం అందాయని చెప్పారు. భారత్-ఆసియాన్ సదస్సు, తూర్పు ఆసియా దేశాల సదస్సులకు హాజరయ్యేందుకు మోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం లావోస్ వచ్చారు. గత దశాబ్ద కాలంలో భారత్, ఆసియాన్ దేశాల మధ్య వాణిజ్యం రెట్టింపు అయిందని, ప్రస్తుతం 13వేల కోట్ల డాలర్లకు పైగానే వుందన్నారు. 21వ శతాబ్దం భారత్, ఆసియాన్ దేశాల శతాబ్దమని తాను నమ్ముతున్నానని చెప్పారు. భారత్-ఆసియాన్ దేశాల మధ్య స్నేహం, సమన్వయం, చర్చలు, సహకార ప్రక్రియ అనేది చాలా కీలకమైనదన్నారు. ప్రపంచంలోని పలు ప్రాంతాలు ఘర్షణలు, ఉద్రిక్తతలతో కునారిల్లుతున్న తరుణంలో ఈ స్నేహ, సహకారాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయని మోడీ పేర్కొన్నారు.



జీతం అడిగినందుకు
దళితుడిపై దాడి
ముఖంపై ఉమ్మి.. ఆపై మూత్ర విసర్జన

బీహార్‌లో ఆగని ఆగడాలు

పాట్నా: బీహార్‌లో దళితులపై ఆగడాలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జీతం అడిగినందుకు ఓ దళితుడిపై యజమాని, అతడి కుమారుడు, మరో వ్యక్తి కలిసి దాడి చేశారు. నేలపైకి తోసి కొట్టడంతో పాటు కులం పేరుతో దూషించారు. ముఖంపై ఉమ్మి ఆపై మూత్ర విసర్జన చేశారని బాధితుడు ఆరోపించాడు. ఈ సంఘటన బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో జరిగింది. చౌపర్ మదన్ గ్రామానికి చెందిన రమేష్ పటేల్ కోళ్ల ఫారంలో దళితుడైన రింకూ మాంఝీ కొన్ని రోజులు పని చేశాడు.

ఇటీవల రోడ్డుపై కనిపించిన యజమానిని తన జీతం డబ్బులు ఇవ్వాలని అడిగాడు. దీంతో ఆగ్రహించిన రమేష్ పటేల్, అతడి కొడుకు రింకూ మాంఝీపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తే చంపుతామని బెదిరించినట్టు బాధితుడు తెలిపాడు. గాయపడిన రింకూ మాంఝీ ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దళితుడిపై దాడి జరిగినట్టు పోలీసులకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీస్ అధికారి వెల్లడించారు.

భారత్‌లో హైస్పీడ్ రైళ్లు సురక్షితమేనా?
వందే భారత్ రైళ్లతో కేంద్రం హడావుడి

- పార్లమెంటరీ ప్యానెల్, కమిటీల నివేదికలు
- పట్టించుకోని మోడీ సర్కారు
- భద్రతా ప్రమాణాలు పాటించటంలో నిర్లక్ష్యం
- దడ పుట్టిస్తున్న రైలు ప్రమాదాలు
- నిపుణులు, విశ్లేషకుల ఆందోళన



న్యూఢిల్లీ : భారత్‌లో చోటుచేసుకుంటున్న రైలు ప్రమాదాలు తీవ్ర ఆందోళనలను కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైస్పీడ్ రైళ్ల భద్రత పైనా అనుమానాలు కలగక మానవు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాలను కలుపుతూ నడిచే వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతూ హడావుడిని ప్రదర్శిస్తున్నదని కొందరు విశ్లేషకులు అంటున్నారు. గతేడాది 16 నాటికి దేశవ్యాప్తంగా 66 వందేభారత్ రైళ్లు సేవలను అందిస్తున్నాయి. వీటి వేగం గంటకు 160 కిలోమీటర్లు (గంటకు 99 మైళ్లు)గా ఉన్నది. ట్రయల్స్‌లో చూపినవిధంగా ఇవి గంటకు 180 కిలో మీటర్ల వేగాన్ని అందుకోగలవు.

వాస్తవానికి వందే భారత్ ప్రాజెక్ట్ గణనీయమైన మార్పులకు గురైంది. 120 ట్రైన్ సెట్‌లను ఉత్పత్తి చేసే అసలు ప్రణాళిక నుంచి అది 16కు తగ్గింది. ఒక్కో రైలు సెట్‌కు దాదాపు రూ.120 కోట్లు ఖర్చు అవుతాయని ఇటీవలి నివేదికలు చెప్తున్నాయి. దేశీయ ఉత్పత్తిపై ప్రణాళికలు చేస్తున్నప్పటికీ.. ప్రాజెక్ట్ ఇప్పటికీ చాలా ఎక్కువ విదేశీ, దిగుమతి చేయబడిన భాగాలను కలిగి ఉండటం గమనార్హం.

ప్రపంచంలోనే అతి పురాతనమైన, అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లలో భారత్ ఒకటిగా ఉన్నది. 67,956 రూట్ కిలోమీటర్ల ట్రాక్‌లను కలిగి ఉన్న ఒకే నెట్‌వర్క్.. దేశం మొత్తం ప్రయాణిస్తుంది. భారతీయ రైల్వే ట్రాక్‌లపై రోజూ 21,648 కంటే ఎక్కువ రైళ్లు తిరుగుతున్నాయని అధికారిక సమాచారం. అలాగే, రికార్డు స్థాయిలో 2.21 కోట్ల మంది ప్రయాణికులను 3.32 లక్షల టన్నుల సరుకును రవాణా చేస్తుంది. ఈ భారీ వ్యవస్థలో నమోదవుతున్న ప్రమాదాల సంఖ్య భద్రత, పని విధానాలపై ప్రశ్నలను లేవనెత్తుతున్నదని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు. ప్రమాదాల తీరు అనేక రకాలుగా ఉన్నది. రైళ్లు పట్టాలు తప్పటం, నడుస్తున్న రైళ్లలో మంటలు, లెవెల్ క్రాసింగ్ వద్ద ప్రమాదాలు, అత్యంత వేగంగా వస్తున్న రైళ్లు ఢీకొనటం వంటివి ఇందులో ఉన్నాయి. అయితే, ఈ ప్రమాదాలన్నీ మానవ తప్పిదాలు, కొన్ని రూల్స్ అతిక్రమించడం, సురక్షిత పద్ధతులను పాటించకపోవటం ద్వారా జరుగుతున్నాయని పలు పరిశోధన నివేదికలు చూపిస్తున్నాయి. ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే రైల్వే ట్రాక్‌ల సరైన నిర్వహణ చాలా ముఖ్యమని నిపుణులు చెప్తున్నారు. సాధ్యమైనంతవరకు యాంత్రిక నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ, మానవ జోక్యాన్ని తగ్గించటానికి పార్లమెంటరీ ప్యానెల్ ఇప్పటికే అనేక సిఫారసులను చేసింది. దేశంలో రైళ్లు పట్టాలు తప్పటాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) తన 132వ నివేదికలో ప్రభుత్వాన్ని కోరింది. ఈ విషయంలో తీసుకున్న చర్యల గురించి ఆరు నెలల్లోగా తెలియజేయాలని ఆదేశించింది. వచ్చే సమావేశాల్లో ఈ నివేదికను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశమున్నదని అధికారిక వర్గాలు అంటున్నాయి.

పరికరాల సేకరణలో జాప్యం జరిగిన సందర్భాలు, వివిధ రకాల నిర్వహణ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యం కలిగిన సిబ్బంది సంఖ్యలో ఖాళీలు, ఈ ఖాళీలను భర్తీ చేయటానికి రిక్రూట్‌మెంట్ లేకపోవటం వంటి అనేక లోపాలను ప్యానెల్ తన వివరణాత్మక నివేదికలో పేర్కొన్నది. అలాగే, ట్రాక్ రికార్డింగ్ కార్లు (టీఆర్సీ) వంటి అత్యాధునిక పరికరాల విస్తరణ, ఇతర విషయాలతో పాటు రైళ్లలో కవచ్ వంటి 'యాంటీ-కొలిజన్' (ఎదురెదురుగా గుద్దుకోవడం) పరికరాలను బిగించడం వంటివి సైతం అందులో పేర్కొన్నది. రైలు ప్రమాదాలకు దారి తీసే పరిస్థితులను గుర్తించటంలో టీఆర్సీ తనిఖీలు కీలకం. తూర్పు మధ్య రైల్వే జోన్‌లో 2019, ఫిబ్రవరిలో సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ఘటనపై వచ్చిన నివేదిక ప్రకారం.. టీఆర్సీ తనిఖీకి నాలుగు నెలల గడువు మించిపోయింది.

తాజా నివేదికల ప్రకారం.. ఆగస్టు ప్రారంభం నాటికి దేశంలోని 68 వేల కిలోమీటర్ల రైలు నెట్‌వర్క్‌లో కేవలం 1465 కిలోమీటర్ల మేర ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది 144 లోకోమోటివ్‌లతో పాటు జాతీయ రైలు నెట్‌వర్క్‌లో కేవలం 3 శాతం మాత్రమే. మరో మూడువేల కిలోమీటర్ల మేర పనులు కొనసాగుతుండగా.. ఈ ఏడాది ప్రారంభంలో 7,228 కిలోమీటర్లకు కవరేజ్‌ను విస్తరించేందుకు అనుమతి లభించింది.

కీలక స్థానాల్లో ఖాళీలు నింపడానికి సంబంధించి రైల్వేల్లో 9 నుంచి 36 శాతం వరకు ఉన్నాయని, మరీ ముఖ్యంగా సివిల్ ఇంజినీరింగ్ శాఖలో ఉన్నాయని ఆడిట్ రిపోర్టు పేర్కొంది. సీమాంచల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం జరిగిన తూర్పు మధ్య రైల్వేలో పనులు ఔట్‌సోర్సింగ్‌కూ ఇవ్వలేదు. శాశ్వత రిక్రూట్‌మెంట్ చేయలేదు. ఇక కార్మికుల కొరత తీరేదెలాగ? రైల్వే మంత్రిత్వ శాఖ ప్రమాదాలపై నిర్వహించిన నివేదికల్లో మొత్తం ఈసీఆర్‌లో పట్టాలు తప్పిన ఘటనల్లో 23 శాతం ట్రాక్ మెయిన్టెనెన్స్ లేకపోవడం వల్లేనన్న సత్యం వెల్లడైంది.

60 శాతం రైలు పెట్టెల్లో అగ్ని ప్రమాద నివారణ యంత్రాలు అమర్చి లేవని ఆడిట్ నివేదిక పేర్కొంది.

> రైలు ప్రమాదాల్లో కవచ్ పనితీరుపై కూడా చర్చ నడుస్తున్నది. అది విస్తరించి ఉన్న దూరం కూడా పలు అనుమానాలకు తావిస్తున్నది. కవచ్ గురించి రైల్వే మంత్రి గొప్పలు చెప్పినప్పటికీ.. అది వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నది. రైలును నియంత్రించటంలో లోకోపైలట్ విఫలమైతే కవచ్ రైలు బ్రేకింగ్ సిస్టమ్‌ను ఆటోమేటిక్‌గా యాక్టివేట్ చేస్తుంది. అయితే, కొన్ని ప్రమాదాల్లో కవచ్ ప్రభావవంతంగా పని చేయలేదనీ, మరికొన్ని చోట్ల అసలు కవచ్ వ్యవస్థే లేదని నిపుణులు ఉదహరిస్తున్నారు. కవచ్ వ్యవస్థను సమర్థవంతమైన భద్రతా సాధనంగా మార్చటానికి అన్ని రైళ్లలో దీన్ని అమలు చేయాలని ప్యానెల్ తెలిపింది. అన్ని డివిజన్లు, రూట్లలో కవచ్ వ్యవస్థాపనకు కాలపరిమితితో కూడిన కార్యక్రమాన్ని ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని సిఫారసు చేసింది. అయితే, అది కార్యరూపందాల్చకపోవటం గమనార్హం.

విక్టరీ ప్లాన్‌పై బ్రిటన్ ప్రధాని, నాటో నేతలతో
జెలెన్‌స్కీ చర్చలు
వచ్చేవారంలో నాటో విన్యాసాలు



లండన్, బ్రస్సెల్స్ : ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ గురువారం లండన్‌లోని బ్రిటన్ ప్రధాని నివాసానికి చేరుకున్నారు. రష్యాపై జరుగుతున్న యుద్ధంలో తన విజయోత్సవ ప్రణాళికపై బ్రిటన్, నాటో నేతలతో చర్చలు జరిపారు. ప్రధాని కెయిర్ స్టార్మర్‌తో, నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూట్‌లతో సమావేశమైన తర్వాత ఆయన పారిస్ వెళ్ళి ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌తో చర్చలు జరపనున్నారు. విజయోత్సవ ప్రణాళిక గురించి మరింత వివరంగా చర్చించడానికి ఈ సమావేశాలు ఒక అవకాశాన్ని కల్పించాయని జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అమెరికా రక్షణ మంత్రి జాన్‌హేలీ, సాయుధ బలగాల చీఫ్ అడ్మిరల్ టోనీ రాడకిన్‌లతోకూడా ఆయన భేటీ అయ్యారు. శుక్రవారం ఆయన జర్మనీ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్‌తో భేటీ కానున్నారు. అనంతరం ఇటలీ వెళతారు. పశ్చిమ దేశాల నేతలతో జరిగే వారాంతపు సమావేశంలో ఆయన తన ప్రణాళికను అందచేయాల్సి వుంది. అయితే మిల్టన్ తుపాను కారణంగా తాను రాలేనని అమెరికా అధ్యక్షుడు బైడెన్ చెప్పడంతో ఆ సమావేశం వాయిదా పడింది. త్వరలోనే ఈ సమావేశం జరగగలదని జెలెన్‌స్కీ ఆశాభావం వ్యక్తం చేశారు. జెలెన్‌స్కీ ప్రణాళిక వివరాలను అత్యంత రహస్యంగా వుంచారు. రష్యాతో ఏ తరహా చర్చలు జరపడానికన్నా ముందుగానే భౌగోళికంగా, రాజకీయంగా, అలాగే కదన రంగంలో ఉక్రెయిన్‌ను పటిష్టపరచాలని ఈ ప్రణాళిక కోరుతోంది.

వచ్చే వారం నాటో వార్షిక అణు విన్యాసాలను ప్రారంభించనున్నట్లు నాటో చీఫ్ గురువారం తెలిపారు. ఉక్రెయిన్‌ను పశ్చిమ దేశాలు మద్దతివ్వకుండా వెనక్కి తగ్గేలా చూసేందుకు రష్యా అణు సిద్ధాంతానికి కొన్ని సవరణలు చేసినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. ఆ ప్రకటన వెలువడిన కొద్ది వారాలకే నాటో విన్యాసాలు చేపడుతోంది.

బిజినెస్

టాటాకు వారసులెవరూ..!



ముంబయి : దాదాపు 166 బిలియన్ డాలర్ల (రూ.14 లక్షల కోట్లు) విలువైన టాటా వ్యాపార సామ్రాజ్యానికి ఎవరు వారసులుగా ఎంపికవుతారనేది పారిశ్రామికవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. టాటా సంస్థలో అత్యంత శక్తిమంతమైన పదవి టాటా ట్రస్ట్స్ చైర్మెన్. వారసులుగా పలువురి పేర్లు కార్పొరేట్ల సర్కిళ్లలో చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుతం టాటా సన్స్‌కు చంద్రశేఖరన్ చైర్మెన్‌గా ఉండగా.. టాటా ట్రస్ట్స్‌కు రతన్ టాటా ఉన్నారు. రతన్ తండ్రి నావల్ టాటాకు ఇద్దరు భార్యలు. పెద్ద భార్య సోని కుమారులు రతన్, జిమ్మి. చిన్న భార్య సిమోనె టాటా కుమారుడు నోయల్. నోయల్ భార్య ఆలూ మిస్త్రీ పల్లోంజి మిస్త్రీ కుమార్తె. రెండువైపుల నుంచి ఈయనకు టాటా గ్రూపుతో బలమైన అనుబంధం ఉంది. టాటా అంతర్జాతీయ వ్యవహారాలను నోయల్ చూసుకుంటున్నారు. చైర్మెన్ రేసులో నోయల్ ఉన్నారని తెలుస్తోంది. ట్రెంట్ గ్రూప్, వెస్ట్ సైడ్ వంటివి ఆయన అధీనంలో ఉన్నాయి. నోయల్ టాటాకు ముగ్గురు పిల్లలున్నారు. మయా టాటా, నెవిల్లే టాటా, లీ టాటాల్లో ఒక్కరైన మాయా టాటా పేరు కూడా వారసురాలుగా వినిపిస్తోంది. మెహెర్జీ పల్లోంజి గ్రూప్ డైరెక్టర్ మెహ్లి మిస్త్రీ పేరు కూడా ఈ రేసులో వినిపిస్తోంది. ఆయన రతన్ టాటాకు అత్యంత సన్నిహితుడు. ఇందులో టాటా ట్రస్ట్‌కి ఎవరు చైర్మెన్ అవుతారో వేచి చూడాల్సిందే!

టీసీఎస్‌కు రూ.11,909 కోట్ల లాభాలు

ముంబయి : దిగ్గజ ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నికర లాభాలు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 5 శాతం వృద్ధితో రూ.11,909 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.11,342 కోట్ల లాభాలు ప్రకటించింది. ప్రతీ ఈక్విటీ షేర్‌పై రెండో మధ్యంతర డివిడెండ్ కింద రూ.10 చెల్లించడానికి సంస్థ బోర్డు ఆమోదం తెలిపింది. అక్టోబర్ 18ని రికార్డ్ తేదీగా తీసుకోగా.. నవంబర్ 5న చెల్లింపులు చేయనుంది. గడిచిన త్రైమాసికంలో కొత్తగా 5,726 మంది ఉద్యోగులను తీసుకుంది. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,12,724కు చేరింది.

రేతన్ టీఎంటీ లాభాల్లో 233 శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో బీఎస్ఈ ఎస్ఎంఈ వేదికలోని రేతన్ టీఎంటీ లిమిటెడ్ నికర లాభాలు 233 శాతం పెరిగి రూ.2.27 కోట్లుగా నమోదయినట్టు తెలిపింది. ఇదే సమయంలో కంపెనీ రెవెన్యూ 52.77 శాతం తగ్గి రూ.4.94 కోట్లుగా చోటు చేసుకుందని పేర్కొంది. కంపెనీ వ్యయం 74.84 శాతం తగ్గి రూ.2.46 కోట్లుగా ఉందని తెలిపింది.

మార్కెట్లకు లాభాలు

ముంబయి : కొనుగోళ్ల మద్దతుతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 144 పాయింట్లు పెరిగి 81,611కు చేరింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 16.50 పాయింట్ల లాభంతో 24,998 వద్ద ముగిసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ సూచీలు ప్రధాన మద్దతును అందించాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ముున్ముందు వడ్డీ రేట్లను తగ్గించనుందన్న అంచనాల్లో ఆసియన్ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్ అయ్యాయి. సెన్సెక్స్-30లో కొటాక్ మహీంద్రా బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. మరోవైపు టెక్ మహీంద్రా, సన్ ఫార్మా, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

ఆర్థిక ప్రగతికి మానవత్వాన్ని అద్దిన రతన్ టాటా : కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రతన్ టాటా మరణంపట్ల తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత సంతాపంకేసీఆర్ సంతాపం తెలిపారు. ఆర్థిక ప్రగతికి మానవత్వాన్ని అద్దిన అరుదైన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని కొనియాడారు. సమాజ హితుడుగా వారి తాత్వికత, దార్శనిక కార్యాచరణ ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని తెలిపారు. భారత సమాజం గర్వించే ప్రపంచ వ్యాపార దిగ్గజం, పద్మ విభూషణ్ రతన్ టాటా మరణం పట్ల ప్రకటించారు. పారిశ్రామిక ప్రగతికి మానవీయ కోణాన్ని అద్దిన మానవతావాది, దార్శనికుడు, పరోపకారి రతన్ టాటా అని చెప్పారు. అభివృద్ధి ఫలాలు కింది స్థాయికి చేరుకోవాలనే సామాజిక ఆర్థిక తాత్వికతను సొంతం చేసుకున్న అరుదైన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని కేసీఆర్ తెలిపారు. సమాజ సంక్షేమం కోసం, రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం జీవితకాలం తపించిన రతన్ టాటా ఆదర్శాలు, కార్యాచరణ ప్రపంచ ఆర్థిక పారిశ్రామిక రంగానికి దిక్సూచిగా నిలవాలని కేసీఆర్ ఆకాంక్షించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఆహ్వానం మేరకు ఒక కార్యక్రమానికి హాజరై., నూతన తెలంగాణ రాష్ట్రం అనతికాలంలో సాధిస్తున్న అభివృద్ధిని అభినందించడం, సాంకేతిక పారిశ్రామిక రంగాల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దార్శనిక కార్యాచరణ పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేయడం తెలంగాణ కు గర్వకారణమని కేసీఆర్ స్మరించుకున్నారు. మానవతావాది రతన్ టాటా మరణం భారత పారిశ్రామిక రంగానికే కాకుండా సమాజ సంక్షేమాన్ని ప్రగతిని కాంక్షించే ప్రతి ఒక్కరికీ తీరని లోటని కేసీఆర్ అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకతప్తులైన ఆయన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అలయ్ బలయ్‌కు సీఎంకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బండారు దత్తాత్రేయ కూతురు బండారు విజయలక్ష్మి ఆహ్వానించారు. గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని ఆమె కలిశారు. సీఎంకు ఆహ్వానపత్రికను అందజేశారు.

రతన్ టాటా మృతిపట్ల మహేష్‌కుమార్‌గౌడ్ సంతాపం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పారిశ్రామికవేత్త రతన్ టాటా మరణం పట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సంతాపం తెలిపారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. దేశం ఒక గొప్ప మానవతావాదిని కోల్పోయిందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మూసీ మురికి కంటే కేటీఆర్ మురికిని వదిలిస్తాం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మూసీ ప్రక్షాళనపై కేటీఆర్ మాట్లాడే మాటలు మూసీ కంపు కంటే దారుణంగా ఉన్నాయని దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు.మూసీ మురికి కంటే ముందే కేటీఆర్‌కు పట్టిన మురికి కంపును వదిలిస్తామని హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తమ కుటుంబ అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు మూసీ ప్రక్షాళనలో రాహుల్‌గాంధీ,రాబర్ట్‌వాద్రా పేరును తీసుకొస్తున్నారని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్ గోబెల్‌ను మించిపోయారని విమర్శించారు.రాష్ట్రంలో పండుగ వాతావరణమే లేదనట్టుగా కేటీఆర్ డ్రామాలాడుతున్నారని తెలిపారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రణాళిక బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళు తుందని చెప్పారు. ప్రభుత్వంపై అబద్ధాలు, అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సర్కారుపై విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్వకుంట్ల తారక రామారావు కాదు...కల్వకుంట్ల గోబెల్స్‌రావు అని ఎద్దేవా చేశారు.

అమరావతి మాస్టర్ ప్లానుకు అడ్డంకులు

- పశ్చిమ జాతీయ రహదారి నిర్మాణంతో దెబ్బతిన్న ప్రణాళిక
- జంక్షన్ల ఏర్పాటుపై కేంద్రం వద్దకు



అమరావతి : రాజధాని నగరం అమరావతి మాస్టర్‌ప్లాను అమలు విషయంలో కొత్త సమస్య వచ్చిపడింది. కొత్తగా చిన అవుటపల్లి నుండి చినకాకాని వరకూ నిర్మించిన విజయవాడ పశ్చిమ జాతీయ రహదారి ఈ సమస్యకు కారణంగా మారింది. రాజధాని మాస్టర్‌ప్లానులో పేర్కొన్న రోడ్లకు చాలాచోట్ల అండర్‌పాసులు వదలకుండానే ఈ రోడ్డును నిర్మించేశారు. దీంతో అమరావతి మాస్టర్‌ప్లాను రెండు ముక్కలుగా మారింది. జాతీయ రహదారికి తూర్పు,పడమర ప్లాన్లుగా చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మరలా కొత్త ప్లాను రూపొందించాల్సిఉందన్న అభిప్రాయాన్ని సిఆర్‌డిఎ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. అమరావతి నిర్మాణానికి ఒకటీ రెండు నెలల్లో నిధులు వస్తాయని ప్రభుత్వం చెబుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కన్సల్టెంట్లు నివేదికలు తయారు చేస్తుండగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అమరావతిలో రోడ్ల గ్రిడ్‌కు సంబంధించి తొలుత ఇచ్చిన మాస్టర్‌ప్లానులో స్వల్ప మార్పులు చేసి 2017 మార్చిలో మరో ప్లాను విడుదల చేశారు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం తొలుత ఇచ్చిన మ్యాపే ప్రచారం జరుగుతోంది. తరువాత ఇచ్చిన మ్యాపు పెద్దగా ప్రచారంలోకి రాలేదు. దీనిలో గతంలో ప్రతిపాదించిన జాతీయ రహదారి వెంకటపాలెం, కృష్ణాయపాలెం, నవులూరు, బేతపూడి, నిడమర్రు గ్రామాల పక్కగా వెళ్లి చినకాకానివద్ద జాతీయ రహదారిలో కలిసే విధంగా ప్రతిపాదించారు. విజయవాడ పశ్చిమదిశలో నిర్మించే జాతీయ రహదారికి మాస్టర్ ప్లానులో పేర్కొన్న ఎన్6 నెంబరు రోడ్డును కలిపారు. అంటే మాస్టర్‌ప్లానులో చూపించిన ఎన్6 ఆర్టిరియల్ రోడ్డును జాతీయ రహదారిగా మార్చారు. దీనిలో సీడ్ యాక్సెస్‌రోడ్డుతో పాటు వెంకటపాలెం చలివేంద్రం(పాత మంగళగిరి-తుళ్లూరురోడ్డు జంక్షన్)- నిడమర్రు సమీపంలో అతిపెద్ద జంక్షన్లు నిర్మించాలని నిర్ణయించారు. ఇక్కడ క్లోవ్‌గానీ, ట్రంపెట్ తరహాలో జంక్షన్లు వేయాలని, ఇది రాజధాని అమరావతి కనెక్టివిటీకి అత్యంత విలువైన కేంద్రంగా మారుతుందని అంచనా వేశారు. అయితే, ఆచరణ మాత్రం దానికి భిన్నంగా జరిగింది. జాతీయ రహదారుల విభాగం రూపొందించిన ప్లాను ప్రకారం పనులు పూర్తి చేశారు.

జంక్షన్లకు బదులు అండర్‌పాసులు

రెండోసారి రూపొందించిన ప్లాన్ ప్రకారం 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న అమరావతికి వెళ్లే జాతీయ రహదారికి మొత్తం 11 రోడ్లు అనుసంధానం కావాల్సి ఉంది. నాలుగు చోట్ల ఫీడర్ యాక్సెస్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం నిర్మించిన రోడ్డులో జంక్షన్ నిర్మాణానికి వీలుగా ఎక్కడా అవకాశం కల్పించలేదు. జంక్షన్లు నిర్మించాలనుకున్న సీడ్‌యాక్సెస్‌రోడ్డు, చలివేంద్రం, నిడమర్రు, చినకాకాని హాయ్‌ల్యాండ్ రోడ్డువద్ద అండర్‌పాస్ సదుపాయం కల్పించి రోడ్డును పూర్తి చేశారు. అలాగే 11 చోట్ల మేజర్ ఆర్టిరియల్ రోడ్లు కొత్త జాతీయ రహదారిని క్రాస్ చేస్తున్నా వాటికి ఎక్కడా కూడా అండర్‌పాస్‌లు అవకాశం కల్పించలేదు. అది తమ ప్లానులో లేదని, అమరావతి రాజధాని ప్లానుకు, జాతీయ రహదారుల విభాగం ప్లానుకు సంబంధం లేదని ఎన్‌హెచ్ఎఐ అధికారులు చెబుతున్నారు. ఆ మేరకే కాంట్రాక్టరు పనులు పూర్తిచేశారనీ తెలిపారు.

కొండవీటివాగు మాయం

వెంకటపాలెం చలివేంద్రం మధ్యలో కొండవీటివాగును జాతీయ రహదారి దాటుతుంది. అక్కడ తూములుగానీ, నీరు వెళ్లేందుకువీలుగా మార్గంగానీ ఏర్పాటు చేయాల్సి ఉండగా అటువంటి దేమీ చేయకుండా వాగును పూడ్చివేశారు. దీంతో అక్కడ కొండవీటివాగు మాయం అయింది. ఇటీవల వరదలు వచ్చిన సమయంలో నీటి ప్రవాహం నిలిచిపోయిందని వెంటనే తూములు ఏర్పాటు చేయాలని కోరగా అప్పటి కప్పుడు తూములు తెచ్చి ఒక వరుస ఏర్పాటు చేసి తాత్కాలికంగా నీటి ప్రవాహం కొనసాగేలా చూశారు. ప్రస్తుతం రెండు వరుసల తూములు నిర్మించారు. అలాగే ప్రస్తుతం వెంకటపాలెం నుండి చలివేంద్రం వరకూ వెళ్లే రోడ్డును కూడా మూసేస్తున్నారు. అక్కడ ఫీడర్ ఏర్పాటు చేస్తున్నారు.

కేంద్రం అనుమతి తప్పనిసరి

మాస్టర్‌ప్లానులో పేర్కొన్న విధంగా ప్రస్తుత జాతీయ రహదారి నిర్మాణం లేకపోవడంతో జాతీయ రహదారిపై ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలా, లేక అండర్‌పాస్‌లు ఏర్పాటు చేయాలా అనేది పెద్ద సమస్యగా మారింది. ఈ రెండిటిలో ఏది చేయాలన్నా కేంద్రం అనుమతి తప్పనిసరి. పైగా ఖర్చుతోనూ కూడుకున్న వ్యవహారం. దీనిపై ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తోంది. రోడ్డు నిర్మాణం జరుగుతున్న సమయంలో దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఇప్పుడు సమస్య మరింత తీవ్రమైందని అమరావతి రైతులు చెబుతున్నారు. అలాగే ప్లాను రూపకల్పన, అమలుపై గతంలో ప్లాను రూపొందించిన సింగపూర్ కంపెనీతో చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది.

గుంటూరులో మిర్చి ధరలు పతనం

- గత పక్షం రోజులుగా నేల చూపులు
- ఇతర రాష్ట్రాలలో ఉత్పత్తి పెరిగిందనే సాకు



గుంటూరు : గుంటూరు మిర్చి యార్డులో గత కొన్ని రోజులుగా ధరలు తగ్గుతున్నాయి. కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉన్న సరుకు ఎక్కువగా యార్డుకు వస్తోంది. ప్రస్తుతం జిల్లాలోని 130 కోల్డ్ స్టోరేజీల్లో దాదాపు 50 లక్షల టిక్కీల నిల్వలు ఉన్నాయి. గత సీజన్‌లో ఉత్పత్తి అయిన పంటను కొంత మంది వ్యాపారులు, ఎక్కువ మంది రైతులు కోల్డ్ స్టోరేజీల్లో భారీగా నిల్వ చేశారు. ఆ సీజన్‌లో ధరలు ఆశాజనకంగా లేకపోవడం వల్ల అన్ సీజన్‌లో మంచి ధరలు వస్తే అమ్ముకోవాలనుకున్న రైతుల ఆశలు నెరవేరడం లేదు. గత కొంత కాలంగా ధరలు తగ్గుతూ వస్తున్నాయి.

రాష్ట్రంలోని మిర్చికి డిమాండ్ తగ్గింది. మధ్యప్రదేశ్, మహరాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తెలంగాణలో మిరప పంట విస్తీర్ణం పెరగడంతో మన రాష్ట్రంలోని మిర్చికి డిమాండ్ తగ్గింది. ఈ ఏడాది ఖరీఫ్, రబీలో కలిపి 6 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తారని అధికారుల అంచనా. కర్నూలు, నంద్యాల, అనంతపురం, ప్రకాశం, గుంటూరు, పల్నాడు, ఎన్‌టీఆర్, ఏలూరు తదితర జిల్లాల్లో ఈ ఏడాది మిర్చి సాగు పెరిగింది. ఇతర ప్రాంతాల నుంచి గుంటూరు యార్డుకు సరుకు ఎక్కువగా రావడంతో స్థానికంగా ఉత్పత్తి అయిన సరుకుకు డిమాండ్ తగ్గిందని వ్యాపారులు తెలిపారు. గత నెలలో ఉన్న ధరలకు ప్రస్తుతం ఉన్న ధరలకు క్వింటాల్‌కు రూ.3 వేల వరకు తగ్గింది. నాన్ ఎసి రకం తేజా బెస్టు క్వాలిటీ రకం కనిష్ఠ ధర రూ.8 వేలు, గరిష్ట ధర రూ.18,500గా ఉందని అధికారులు తెలిపారు. బాడిగ రకం కనిష్ఠ ధర రూ.9 వేలు ఉండగా గరిష్ట ధర రూ.16,500 ఉంది. గత ఏడాది ఇదే సీజన్‌లో గరిష్ట ధర రూ.20 వేల వరకు పలికింది. ఎసి రకాలలో తేజ క్వింటాల్ కనిష్ఠ ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.18,300ల వరకు పలికింది. బాడిగ కనిష్ఠ ధర రూ.10 వేలు, గరిష్ట ధర రూ. 15 వేలుగా ఉంది. గత నెలలో ఈ ధరలు మరో రూ.3 వేలు అదనంగా వచ్చాయి. సాధారణ రకాలు కూడా కనిష్ఠ ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.16 వేల వరకు ఉన్నాయి. రాష్ట్రంలో గతేడాడి అధిక వర్షాలు, తెగుళ్ల వల్ల దిగుబడి తగ్గినా ధరలు పెరగలేదు. ఈ ఏడాది జనవరి నుంచి మే నెల వరకు కూడా ధరలు నిరాశజనకంగానే ఉన్నాయి. దీంతో ఎక్కువ మంది రైతులు కోల్డ్ స్టోరేజీల్లో ఉంచారు.

మొత్తం 70 లక్షల టిక్కిలు కోల్డ్ స్టోరేజీల్లో ఉంచగా గత మూడు నెలల వ్యవధిలో 20 లక్షల టిక్కిలు మాత్రమే అమ్ముడుపోయాయి. మిగిలిన సరుకు ఇంకా రెండున్నర నెలల వ్యవధిలోనే అమ్ముకోవాల్సి ఉంది. డిసెంబరు చివరి నాటికల్లా మళ్లీ కొత్త సరుకు మార్కెట్‌కు రానుంది. దీంతో కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసినా ధరలు ఆశాజనకంగా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంగ్లాదేశ్, చైనాకు ఎగుమతులు లేవని, ఈ ప్రభావం కూడా ధరల పతనానికి కారణమని ప్రముఖ మిర్చి వ్యాపారి పులగం సురేష్ తెలిపారు. మలేషియా, సింగపూర్, శ్రీలంకు మాత్రమే ఎగుమతి ఆర్డర్లు ఉన్నాయన్నారు. ఇతర రాష్ట్రాలో పంట విస్తీర్ణం, ఉత్పత్తి పెరగడం వల్ల దేశీయ మార్కెట్‌లోనే కొంత డిమాండ్ తగ్గిందన్నారు.

ఉద్యోగాల పేరిట రూ.15 కోట్లకు టోకరా..

- మాదాపూర్‌లో బోర్డు తిప్పేసిన సాఫ్ట్‌వేర్ సంస్థ

హైదరాబాద్: నగరంలోని మాదాపూర్‌లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసిన ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ బోర్డు తిప్పేసింది. మాదాపూర్ కావూరి హిల్స్‌లోని వీవీ ఛాంబర్స్ నాలుగో అంతస్తులో ఉన్న సినర్జీ యూనివర్సల్ కంపెనీ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 500 మంది నిరుద్యోగుల నుంచి రూ.3 లక్షలు చొప్పున దాదాపు రూ.15 కోట్లు వసూలు చేసింది. డబ్బులు చెల్లించిన తర్వాత ఆఫర్ లెటర్ ఇచ్చిన సంస్థ.. వర్క్ ఫ్రమ్ హెూమ్ అని చెప్పి ఆరు నెలలు గడిపింది. గత కొద్ది రోజులుగా కంపెనీ యజమాన్యం ఆఫీస్‌కు రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒడిశాలో బాలుడు కిడ్నాప్

- భువనగిరి ప్రాంతంలో ఛేదించిన రాచకొండ పోలీసులు
- బాలుడిని రక్షించి బాధితులకు అప్పగింత



నవతెలంగాణ-సిటీ బ్యూరో

ఒడిశాలో కిడ్నాప్ చేసిన బాలుడిని రాచకొండ ఎస్ఓటీ పోలీసులు . భువనగిరి ప్రాంతంలోని బొమ్మలనాగారంలో రక్షించారు. గురువారం రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరాలను వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం కుక్కురిముడి ప్రాంతానికి చెందిన ఓ బాలుడిని కిడ్నాప్ చేసి బొమ్మల నాగారంలో ఇటికల బట్టి ఏరియాలో దాచారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు రాచకొండ సీపీ సుధీర్ బాబు దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే అప్రమత్తమైన సీపీ భువనగిరి ఎస్ఓటీ బృందాలను, ఐటీ సెల్ బందాలను అప్రమత్తం చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు.. బొమ్మల నగరంలో బాలుడు ఉన్నట్టు గుర్తించి రక్షించారు.ఒడిశా రాష్ట్రానికి చెందిన దుర్యోధన, పద్మిని అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. 24 గంటల్లో కేసును ఛేధించినందుకు బందాలను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.

రతన్ టాటా మరణం పట్ల సీఎం దిగ్భ్రాంతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రముఖ పారిశ్రామిక వేత్త, గొప్ప మానవతావాది రతన్ టాటా మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన నిష్క్రమణ పారిశ్రామిక రంగానికే కాకుండా యావత్ దేశానికి తీరని లోటన్నారు. రతన్ టాటా వ్యాపార రంగంలో నిబద్ధతకు, విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తిగానే కాకుండా దాతత్వానికి ప్రతీక అన్నారు. అని కొనియాడారు. టాటా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆయన ఎనలేని సేవలు అందించారనీ, విద్య, వైద్యం, గ్రామీణాభివద్ధి రంగాల్లో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేసుకున్నారు.రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రతన్ టాటా మరణం పట్ల చిన్నారెడ్డి సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రతన్ టాటా మరణం పట్ల ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. భారత దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందనీ, రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు అని చిన్నారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గొప్ప మేధావి, మానవతావాది అయిన రతన్ టాటా కుటుంబ సభ్యులకు చిన్నారెడ్డి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.


మంచు విష్ణు వాయిస్, సినిమాలు దుర్వినియోగం చేయొద్దు

- పరువు నష్టం దావా కేసులో ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ : హీరో మంచు విష్ణు పేరు, ఆయన గొంతు, తీసిన సినిమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా దుర్వినియోగం చేయొద్దని యూట్యూబర్లకు ఢిల్లీ హైకోర్టు హెచ్చరించింది. అలాంటి అవమానకరమైన సమాచారాన్ని కలిగిన లింకులని నిలిపివేయాలని ఐటీ, టెక్నాలజీ మంత్రిత్వ శాఖలను కోర్టు ఆదేశించింది. ప్రతివాదులుగా ఉన్న(యూట్యూబర్లు) 48 గంటలలోపు ఈ లింక్‌లను తొలగించాలని లేదంటే ఆ యూట్యూబర్లకు సంబంధించి నిషేధిస్తామని హెచ్చరించింది. తన పేరు, గొంతు, సినిమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా యూట్యూబర్లు వాడుతూ తన ఇమేజ్‌ను డ్యామేజ్ చేస్తున్నారని పేర్కొంటూ మంచు విష్ణు ఢిల్లీ హైకోర్టులో పరువు నష్టం దావా కేసు వేసారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన జస్టిస్ మిని పుష్కర్ణ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. మంచు విష్ణుకి వ్యతిరేకంగా యూట్యూబ్ చానెళ్లలో ఉన్న వీడియోలు, కంటెంట్‌ను తొలగించాలని పేర్కొన్నారు. వ్యక్తి ప్రతిష్ట దిగజార్చేలా ఉన్న కంటెంట్‌ను వెంటనే తొలగించాలని తీర్పులో స్పష్టం చేశారు. ఆయన స్వరం, పేరు, ఆయన తీసిన సినిమాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా దుర్వినియోగం చేయొద్దని హెచ్చరించారు. ఈ తీర్పుతో ప్రముఖ వ్యక్తుల డిజిటల్ హక్కులను రక్షించడంలో ఒక కీలక ముందడుగు పడిందని విష్ణు తరపు న్యాయవాది ప్రవీణ్ ఆనంద్ అన్నారు. ఇప్పటికే దాదాపు 75 అవమానకరమైన యూట్యూబ్ లింకులు తొలగించబడ్డాయి.

రష్యన్ విజయం ఐరోపాను విముక్తి చేస్తుంది

అగ్ర ఫ్రెంచ్ చరిత్రకారుడు



ఉక్రేనియన్ ఓటమి ఐరోపా మొత్తానికి విజయాన్ని అందిస్తుందని ఫ్రెంచ్ మానవ శాస్త్రవేత్త ఇమ్మాన్యుయేల్ టాడ్ మంగళవారం నాడు ప్రచురింపబడిన ఇటాలియన్ వార్తా సంస్థ కొరియర్ డి బోలోగ్నాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. తాను మాస్కోకు మద్దతుదారుని కాదని నొక్కిచెప్పిన టాడ్, ఉక్రెయిన్ వివాదంలో రష్యా ఓడిపోతే, ఇది "అమెరికన్లకు యూరోపియన్లు చేస్తున్న దాస్యం ఒక శతాబ్దం పాటు కొనసాగడానికి" దారితీస్తుంది.

పశ్చిమ ఐరోపా పశ్చిమ దేశాల ప్రాతినిధ్యాన్ని అమెరికాకు సమర్థవంతంగా అప్పగించిందని, అప్పటి నుంచి దాని పర్యవసానాలను భరిస్తూనే ఉందని ప్రముఖ మేధావి వాదించాడు. ప్రస్తుతం కొనసాగుతున్న ఉక్రెయిన్ వివాదం కారణంగా ఈ వాస్తవాన్ని మార్చడానికి ఏమీ చేయలేమని అతను ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. అయితే దాని ఫలితం "ఐరోపా భవితను నిర్ణయిస్తుంది" అని ఆయన అన్నాడు. "నేను విశ్వసిస్తున్నట్టుగా, అమెరికా ఓడిపోతే నాటో కూటమి విచ్ఛిన్నమవుతుంది. దానితో ఐరోపాకు స్వేచ్ఛ లభిస్తుంది" అని, డ్నీపర్ నదిని దాటి పశ్చిమ ఐరోపాపై రష్యా సైనిక దాడికి దిగే అవకాశం లేదని కొరియర్ డి బోలోగ్నా వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో టాడ్ చెప్పాడు. "కమ్యూనిస్ట్ పూర్వపు రష్యా సరిహద్దులు పునర్నిర్మించబడిన తర్వాత రష్యాకు విస్తరించడానికి మార్గం ఉండదు. ఐరోపాలో రష్యన్ విస్తరణ కోరిక గురించి పశ్చిమ దేశాలు ఫాంటసైజ్ చేసే రస్సో ఫోబిక్ హిస్టీరియా హాస్యాస్పదంగా ఉంది" అని అతను చెప్పాడు.

ఉక్రెయిన్‌ను ఓడించడానికి రష్యాను అనుమతించినట్టయితే, అది చివరికి ఇతర యూరోపియన్ దేశాలపై దృష్టి పెడుతుందని అనేక మంది పాశ్చాత్య నాయకులు ఇటీవలి నెలల్లో ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఉక్రెయిన్‌లో తన లక్ష్యాలను పూర్తి చేసిన తర్వాత మరే ఇతర దేశాలపై దాడి చేసే ఉద్దేశం లేదని మాస్కో పదేపదే నొక్కి చెప్పింది. పాశ్చాత్య ప్రభుత్వాలు ప్రజల నుంచి "అదనపు ఆదాయాలను సేకరించేందుకు" యూరోపియన్ జనాభాను 'రష్యన్ ముప్పు' గురించి భయపెడుతున్నాయని, అది ఏమాత్రం "అర్థంలేనిది" అని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొట్టిపారేశాడు.

లైంగిక నేరాల కుంభకోణంలో సీఐఏ

సీఎన్ఎన్



సీఐఏ ఉద్యోగుల్లో దాదాపు మూడింట ఒక వంతు మంది తమ కెరీర్‌లో కనీసం ఒక్కసారైనా కార్యాలయంలో అనుచితమైన లైంగిక ప్రవర్తనకు పాల్పడ్డారని అమెరికా గూఢచారి సంస్థ చేసిన మొట్టమొదటి అంతర్గత సర్వేలో తేలిందని సీఎన్ఎన్ తెలిపింది. సీఎన్ఎన్ ప్రకారం, సీఐఏ "తన స్వంత 'మీ టు క్షణం" లో ఉంది. ఇది 2017లో చలనచిత్ర దిగ్గజం హార్వే వైన్‌స్టీన్‌ను దోషిగా నిర్ధారించి జైలు శిక్ష విధించటానికి దారితీసిన వినోద పరిశ్రమలో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా జరిగిన బహిరంగ ప్రచారాన్ని సూచిస్తుంది.

డైరెక్టర్ విలియం బర్న్స్‌తో సంబంధం లేని సీఐఏ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మౌరా బర్న్స్ సీఎన్ఎన్‌తో మాట్లాడుతూ మేము ఉండాల్సిన చోట లేము, అది నాకు చెప్పడానికి సర్వే అవసరం లేదని అన్నది. స్వచ్ఛంద సర్వేలో సీఐఏ ఉద్యోగులు నాలుగోవంతు మాత్రమే పాల్గొన్నారు. అలా చేసిన వారిలో, 28 శాతం మంది తాము సీఐఏలో ఉన్న సమయంలో లైంగికంగా ప్రతికూలమైన పని వాతావరణానికి చెందిన కనీసం ఒక సందర్భాన్ని అనుభవించామని చెప్పారు. అయితే 9 శాతం మంది గతేడాదిలో కనీసం అటువంటి సందర్భాన్ని ఎదుర్కొన్నారు. ఇది "జాతీయ సగటు కంటే కొంచెం ఎక్కువ"గా ఉందని, అమెరికా మిలిటరీ గణాంకాల కంటే తక్కువగా ఉందని సీఎన్ఎన్ పేర్కొంది.

ఇటీవలి వరకు యూరప్‌లో ఉన్న ఒక అధికారి, లైంగికంగా సంక్రమించే వ్యాధితో కనీసం ఐదుగురు మహిళలకు తెలిసి తెలిసి ఆ వ్యాధి సోకేలా చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. అతను ఇప్పటికీ ఏజెన్సీలో ఉద్యోగం చేస్తున్నాడు. అంతర్గత విచారణ ఫలితాల కోసం ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్నాడు. ఒక మహిళా కాంట్రాక్టర్ కూడా ఒక సీనియర్ సీఐఏ అధికారి తనపై లైంగిక సంబంధాల కోసం ఒత్తిడి తెచ్చాడని ఆరోపించిన తరువాత ఆయన, ఆమె ఇంటికి తుపాకీతో వచ్చి, సీఐఏ ప్రాంగణంలో ఉన్నప్పుడు ఆమెకు కత్తిని అందజేసినట్టు ఫెడరల్ వ్యాజ్యం పేర్కొంది. ప్రశ్నించిన అధికారిని తొలగించినట్టు రెండు వర్గాలు సీఎన్ఎన్‌కి తెలిపాయి.

గత నెలలో వర్జీనియాలోని ఫెడరల్ కోర్టు ఒక మాజీ సీఐఏ అధికారికి లైంగిక వేధింపులు, దుర్వినియోగ లైంగిక సంబంధాలు, బలవంతం చేయడం, ప్రలోభపెట్టడం, అశ్లీల వస్తువులను రవాణా చేసినందుకు 30 ఏండ్ల జైలు శిక్ష విధించింది. బ్రియాన్ జెఫ్రీ రేమండ్ నలుగురు మహిళలపై అత్యాచారం చేసినందుకు, ఆరుగురిపై లైంగిక వేధింపులకు పాల్పడినందుకు, 28 మంది మహిళా బాధితుల అశ్లీల ఛాయాచిత్రాలను తీసినందుకు నేరాన్ని అంగీకరించాడు. వివిధ లాటిన్ అమెరికన్ దేశాల్లో దశాబ్దానికి పైగా చేసిన విధి నిర్వహణలో ఆయన ఈ నేరాలను చేశాడు.

సీఐఏలో సమస్యను పరిష్కరించడానికి, లైంగిక వేధింపులు/దాడి ప్రతిస్పందన, నివారణ కార్యాలయాన్ని మౌరా బర్న్స్ ఏర్పాటు చేసినట్టు సీఎన్ఎన్ పేర్కొంది. లైంగిక వేధింపులను వారి కవర్ లేదా క్లాసిఫైడ్ సమాచారంతో రాజీ పడకుండా ఎలా నివేదించాలో అధికారులకు ఆమె సలహా ఇచ్చింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
శుక్రవారం | అక్టోబర్ 11, 2024 | www.navatelangana.com

బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన చిలక ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ -ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో బాక్స్ క్రికెట్ (డీజే స్పోర్ట్స్ హబ్)ను గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చంద్ర శేఖర్ రెడ్డి, నిర్వాహకులు శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా క్రికెట్ కోచ్ రాజశేఖర్ రెడ్డి, పగడాల శ్రీశైలం, శ్రవణ్, అశోక్, శశి యాదవ్, శివ, విప్లవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, అందెల శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు రామిడి మాధురి వీర కర్ణ రెడ్డి, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడి శూరకర్ణ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు శివారెడ్డి, బీజేవైఎం కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శివర్ధన్ రెడ్డి, బంగారు రవికాంత్, శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ చాంపియన్‌షిప్ ప్రారంభం



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరులో 53వ మెన్ అండ్ ఉమెన్ సీనియర్ ఇంటర్ డిస్టిక్ హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ - 2024 ను తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్రెడ్డి రామ్ రెడ్డి, సూదిని పద్మా రెడ్డి, టెస్ కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోర్నమెంటుకు విచ్చేసిన ఉమ్మడి పది జిల్లాల హ్యాండ్ బాల్ క్రీడాకారులందరికీ శుభాభినందనలు తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్‌లో 53వ హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో, ఉత్సాహంగా పాల్గొని రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ వాళ్ల సంతృప్తి కలిగేటట్టు మీ ప్రదర్శన ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు. అదేవిధంగా ఒక జాతీయ చాంపియన్షిప్ కు టీం కూడా సెలెక్ట్ అవుతుందని మంచి ప్రదర్శన ఇచ్చి మన తెలంగాణ రాష్ట్రం జాతీయస్థాయిలో పేరు తీసుకురావాలని హ్యాండ్ బాల్ అసోసియేషన్‌కు చాంపియన్షిప్ గా నేషనల్ చాప్టర్ గా ఎమర్జయితే మంచిదని కోరుకుంటున్నాను అని తెలిపారు. క్రీడలు జీవితంలో ఒక భాగంగా తీసుకోవాలన్నారు. ఆయురారోగ్యాలు పెంపొందాలంటే మీరు ఉత్తమమైన పౌరులుగా ఎదగాలంటే మీకు ఆరోగ్యం ముఖ్యం అని ప్రతిరోజు పాఠశాల, కాలేజీ, యూనివర్సిటీలో ఒక గంట సేపు క్రీడా ప్రక్రియలో పాలు పంచుకోవాలని సూచించారు. ఈ మూడు రోజులు జరిగే క్రీడల్లో మంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను జాతీయస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జాతీయస్థాయిలో మీ ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ క్రీడాకారులుగా తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్ఠలను తీసుకొస్తారని ఆశిస్తున్నానన్నారు. నిర్వాహకులు రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు సోలిపురం వెంకట్రాంరెడ్డి, హ్యాండ్ బాల్ రంగారెడ్డి జిల్లా సెక్రెటరీ సి. తిరుమల రెడ్డిరంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య,ఫ్లోర్ లీడర్ కోసిక ఐలయ్య, కౌన్సిలర్లు నక్క శివలింగం, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్, జాయింట్ సెక్రెటరీ హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా శ్యామల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ప్రజల్లో ఐక్యత, స్నేహాభావాన్ని పెంపొందిస్తాయి





నవతెలంగాణ- నాగోల్

పండగలు ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను స్నేహభావాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహద పడతాయని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర మహిళా విభాగ్ ఆధ్వర్యంలో చైతన్యపురి ప్రసన్న ఆంజనేయ సహిత దేవాలయం లో నిర్వహించిన బతుకమ్మ, కోలాటం దాండియా సంబరాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం మహిళా విభాగ్ ఆధ్వర్యంలో బతుకమ్మ కోలాటం, దాండియా సంబరాలు అత్యంత వైభవంగా, రంగ రంగ వైభవంగా, వేయి మంది మహిళలతో ఉత్సాహంగా నిర్వహించారు.

ఉప్పల మాట్లాడుతూ బతుకమ్మ ఆడి పాడి సందడి చేశారని మహిళలను అభినందించారు. తెలంగాణ సంస్కృతి ,సంప్రదాయాలను చాటేలా బతుకమ్మ సంబరాలను నిర్వహించారని, మహిళలను అభినందించారు. ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ , ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు, వాసవి ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షుడు, డాక్టర్ నీలా శ్రీధర్ పాల్గొని ప్రసంగిస్తూ ఐవీఎఫ్ తెలంగాణ మహిళా విభాగ్ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల జీవితాల్లో, గౌరీదేవి, ఆరోగ్యం, ఆనందం, శ్రేయస్సు, నింపాలని, ఆకాంక్షించారు . బీజేపీనాయకుడు సీనియర్ వైశ్య నాయకులు చకిలం రమణయ్య , ఐవీఎఫ్ మహిళా విభాగ్ చైర్ పర్సన్, ఉప్పల స్వప్న, ప్రెసిడెంట్ చందా భాగ్యలక్ష్మి , ప్రధాన కార్యదర్శి లంకలపల్లి మంజుల రాజు , కోశాధికారి గౌరు జగతి ,తెలంగాణ ఐవీఎఫ్ ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ .అడిషనల్ సెక్రెటరీ కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వనస్థలిపురం



వనస్థలిపురం డివిజన్‌లో సద్దుల బతుకమ్మలతో మహిళలు..

నవతెలంగాణ - నాగోల్



తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా నాగోల్‌లోని తన నివాసంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

అనాజీపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యులు గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



అవగాహనతోనే బాల్య వివాహాలు నివారణ



- ఆశ్రీత సంస్థ నిర్వాహకులు

నవతెలంగాణ - హయత్‌నగర్

అవగాహనతోనే బాల్య వివాహాలను నివారించవచ్చు అని ఆశ్రీత సంస్థ నిర్వాహకులు తెలిపారు. గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆశ్రీత ఆక్సిస్ జస్టిస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ బాల్య వివాహాలపై అవగాహన ఉంటేనే వాటిని రూపుమాపొచ్చని అన్నారు. 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు, 21సంవత్సరాలలోపు అబ్బాయిలకు పెళ్లిళ్ల చేయడం నేరం అని సంస్థ నిర్వాహకులు సూచించారు.

ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్స్ ప్రజ్వల, హేమలత, కాలనీ అధ్యక్షుడు నర్సింహ, సారిక, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన మొద్దు లచ్చి రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి విజయదశమి పండుగ పురస్కరించుకొని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా . కలిసి బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

నాగోల్ నూతన సీఐకు సన్మానం



నవతెలంగాణ -నాగోల్

ఇటీవల బదిలీపై వచ్చిన నాగోల్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ కె సూర్య నాయక్ ను నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ నేతలు, అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా గురువారం పోలీస్ స్టేషన్‌లో కలిశారు. బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, నాగోలు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు డప్పు వినోద్ కుమార్, విజయకుమార్, ఎడ్ల రాజేష్, గట్టు హరి, పిల్లాయిపల్లి నరసింహ, పరమేష్, సగ్గు రాజేష్‌లు సీఐతో పాటు ఎస్సైలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షల తెలియజేశారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారం ఉంటుందని వారు తెలిపారు. మరింత గస్తీని బలోపేతం చేసి చోరీలను అరికట్టాలని వారు కోరారు. వివిధ సమస్యలతో మీ వద్దకు వచ్చేవారికి సత్వర సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు.

నాగోల్‌లో పేకాట స్థావరంపై

మహేశ్వరం ఎస్ఓటీ పోలీసుల దాడి

నవతెలంగాణ - నాగోల్

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మమత నగర్ కాలనీలోని ఓ ఇంట్లో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న పేకాట స్థావరంపై మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు దాడి చేసినట్లు నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ సూర్య నాయక్ తెలిపారు. పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. నిందితుల నుండి 79 వేల నగదు, 9 సెల్‌ఫోన్లు, 159 చిప్స్ కయిన్స్, ఒకటి పొకర్ బాక్స్, 8 సెట్స్ ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కళాకారులకు తెలంగాణ పుట్టినిల్లు

- ఉప్పల శ్రీనివాస గుప్తా

నవతెలంగాణ- సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రం కవులకు కళాకారులకు పుట్టినిల్లు అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. బుధవారం రాత్రి నగరంలోని త్యాగ గాన సభలో శిఖరం ఆర్ట్స్ థియేటర్, ఉప్పల ఫౌండేషన్, కృష్ణ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నమోస్తు దుర్గే విజయ నంది సంగీతం నాట్య పరిమళం పుష్కరాల ప్రధాన కార్యక్రమం నిర్వహించగా కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ కళాకారులను సన్మానించుకోవడం మనందరి బాధ్యతని అన్నారు. కళాకారుల కోసం అవార్డులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. అవార్డ్ గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కళాకారులను అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు.





దసరా కానుకగా అంగన్వాడీకి మోటర్



నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు శాంతి నగర్ లోని అంగన్వాడి కేంద్రంలో నీటి సరఫరాకు ఇబ్బంది అవుతుందని గ్రహించి సులువైన నీటి సరఫరా కోసం సొంత ఖర్చుతో మోటర్ ను కొనుగోలు చేసి స్థానిక కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కల్యాణి,డొమినిక్,మల్లేష్,టీచర్ శ్రీదేవి,పద్మ, హెల్పర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - హస్తినాపురం

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాయి ప్రకాష్ నగర్ కాలనీ నూతన ఆర్చి, సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సత్యంచారి, నాయకులు చీర శ్రీనివాస్, సదానంద్ రెడ్డి, కాలనీవాసులు రాఘవేంద్ర, రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, రాజశేఖర్ రావు, నరోత్తంగుప్తావకాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

ట్రాఫిక్ సీఐ నయిూముద్దీన్



నవతెలంగాణ-చంపాపేట్

విజయదశమి సందర్భంగా మీర్ చౌక్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎండీ నయిూముద్దీన్ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నవ తెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. భక్తులంతా దుర్గామాత అనుగ్రహం కోసం ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారన్నారు. దేశంలో నవరాత్రుల శోభ తుది ఘట్టానికి చేరుకుంటోందని చెప్పారు. ఈ వేడుకలు ముగిసిన తర్వాత వచ్చే విశేషమైన పర్వదినం 'దసరా'కు మరికొన్ని గంటలు మాత్రమే సమయం ఉందన్నారు.చెడుపై మంచి సాధించిన విజయాన్ని ఈ పర్వదినం సూచిస్తుందన్నారు. రావణుడిపై శ్రీరాముడు విజయం సాధించిన రోజుగా, మహిషాసురుడనే రాక్షసుడిపై దుర్గాదేవి సాధించిన విజయానికి గుర్తుగా దసరా వేడుకలు నిర్వహించుకుంటారన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కోరుకున్నారు.

సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కాంట్రాక్టర్లు సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుక రావాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు.గురువారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ శ్రీనిలయ కాలనిలో రోడ్ నెంబర్ 1,2, 6 లలో రూ.18 లక్షల వ్యయంతో ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ తో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసినట్టు తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు రామ్మోహన్, గోపాల్ రెడ్డి, వెంకటాచారి, అనితా రెడ్డి, అరుణ, అమృత, రాబర్ట్, గోవర్ధన్,శివ, యాదయ్య,సంగీత, నివేదిత, కృష్ణ మూర్తి, సూర్య తేజ, కిట్టు, కర్ణకోటనరేష్, మేశ పవన్, రాజు గౌడ్, శ్రీనివాస్, హర్ష తోపాటు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
శుక్రవారం అక్టోబర్ 11, 2024 www.navatelangana.com

మేడ్చల్ ఏఎంసీ చైర్మెన్‌గా బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా మూడుచింతలపల్లి కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు, కేశవరం మాజీ సర్పంచ్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. తనపై నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డికి తదితరులకు నర్సింహులు యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

సీఎం రేవంత్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే మర్రి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తన కూతురు శ్రేయారెడ్డి వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్‌లోని అన్నపూర్ణ కాలనీలో డ్రయినేజీ సమస్యను త్వరగా పరిష్కరించాలని అన్నపూర్ణకాలనీ అసోషియేషన్ సభ్యులు కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డికి గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి స్పందిస్తూ అతిత్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ , మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మరియు అన్నపూర్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పూడూరులో రతన్ టాటాకు నివాళి



నవతెలంగాణ-మేడ్చల్

పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మరణించడంతో మండల పరిధిలోని పూడూరు గ్రామస్తులు సంతాపం తెలిపారు. గురువారం గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టాటా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ యువ నాయకులు తుపాకుల మల్లికార్జున్, కందుకూరి సాయికుమార్ మాట్లాడుతూ.. రతన్ టాటా మరణం యావత్ పారిశ్రామిక రంగానికే కాక దేశానికి తీరని లోటన్నారు. దేశ ఆర్థిక వృద్ధికి వారు చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. తన సంపాదనలో 60శాతం ప్రజాసేవకు వినియోగించిన గొప్ప ఆర్థిక సంస్కరణ యోధుడు రతన్ టాటా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీ.పరమేష్, గౌతమ్, సురేందర్, శ్రీకాంత్, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుంది

- అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు



నవతెలంగాణ-మేడ్చల్

కాంగ్రెస్‌లో పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు దక్కుతోందని మేడ్చల్ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌గా నియామకమైన రేగు రాజు అన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్ మండలంలోని గోసాయిగూడ గ్రామానికి చెందిన తనకు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా 2017 నుండి 2022 వరకు రెండు సార్లు పార్టీ అవకాశం కల్పించిందన్నారు. అప్పటి నుండి పార్టీలో కొనసాగుతూనే ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాని తెలిపారు. నేడు తనకు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా అవకాశం వచ్చిందన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ రైతుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

అగ్రికల్చర్ అండ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాల్‌రెడ్డి నియామకం



నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ మల్కాజిగిరి అగ్రికల్చర్ అండ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాల్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవి రావడానికి సహకరించిన హైదరాబాద్ నగర తొలి మేయర్ డాక్టర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌లకు, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్ బాబుకు, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డికి, ఉప్పల్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిలకు బాల్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సేవలు ఎనలేనివి



- మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్
- కేశవరంలో కార్మికులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-శామీర్‌పేట

కార్మికుల సేవలు ఎనలేనివని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్, కాంగ్రెస్ ఎంసీపల్లి మండలాధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అన్నారు. బతుకమ్మ, దసరా పండగ సందర్భంగా గురువారం కేశవరం గ్రామ పంచాయతీ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, ఉప్పెన జగదీశ్వర్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో అన్నదానం గొప్పది

- రియల్టర్ కౌకుంట్ల వరకాంత్ రెడ్డి



నవతెలంగాణ-కీసర

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని రియల్టర్ కౌకుంట్ల వరకాంత్ రెడ్డి అన్నారు. గురువారం నాగారం మున్సి పాలిటీ పరిధిలలోని రాంపల్లి గ్రామంలోని మహంకాళి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద కుటుంబ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. అన్నదానం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వారిని ఆలయ చైర్మెన్ ఎలాసాని భూమయ్య యాదవ్, కమిటీ సభ్యులు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో మీసాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.







వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

- దుర్గామాత మండపాల వద్ద ప్రజాప్రతినిధుల పూజలు
- పలు చోట్ల అన్నదానాలు

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కమ్యూనిటీ హాల్, హెచ్ బీ కాలనీ, మంగాపురం, ఓల్డ్ మీర్పేట్ కాలనీ, తిరుమలానగర్ అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు గురువారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాసం మహిపాల్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, రామ్మోహన్‌రావు, కోటిరెడ్డి, కృష్ణమూర్తి, చారి, రాజు, రాకేష్ గౌడ్, వేణు గౌడ్, శ్రీనివాస్, నవీన్ గౌడ్, కుమార్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీ నగర్‌లో దుర్గాదేవి అవతారంలో అమ్మవారు

ఎస్‌వీ నగర్ రోడ్డు నెంబర్ మూడు గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారు ఘనంగా పూజలందుకుంటుంది. శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. గురువారం ఠాకూర్ బాలాజీ సింగ్, మామిడి నవీన్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

అమ్మ వారి ఆశీసులతో ప్రజాలంతా సుఖసంతోషాలతో ఉండాలని అంబా భవాని టెంపుల్ చైర్మెన్ తోట కిట్టు అన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ సంతోష్ నగర్‌లోని అంబా భవాని టెంపుల్ వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మవారు గురువారం దుర్గమ్మ తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగభూషణం, రాము, నరసింహారావు, రాజు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలోని సఫీల్‌గూడలో..

మల్కాజిగిరి సర్కిల్ సఫీల్ గూడలోని శ్రీ విజయ దుర్గ కట్ట మైసమ్మ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గురువారం నుండి శనివారం విజయదశమి వరకు జరిగే దుర్గాదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం ఆర్గనైజర్ సెక్రెటరీ డి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. సామూహిక కుంకుమ అర్చన, ఎనిమిదవ రోజు గురువారం శ్రీశ్రీశ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో సామూహిక కుంకుమ అర్చన, ఉదయం ఎనిమిది గంటలకు దుర్గ దేవి హెూమంను నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలచందర్ గౌడ్, సంతోష్ కుమార్, ధర్మారెడ్డి, ప్రమోద్, వెంకటేష్, నరసింహ, నరేందర్ యాదవ్, జాంగిర్, మధు, శ్రీనివాస్ పంతులు, చిరంజీవి శర్మ పంతులు చిరంజీవి శర్మ, కేశవ్, తేజ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘట్కేసర్ రూరల్‌లో..

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది. మర్రిపల్లిగూడ దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు అమ్మవారి మూలాదారులు అమ్మవారికి కొబ్బరికాయలు పూలు సమర్పించి అర్చనాలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఈదిగల బాలకృష్ణ రాపోలు నరేష్ చీలుగురి మంకయ్య హరికృష్ణ చిలుకూరి లక్ష్మణులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అమ్మవారి మూలదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జై భవాని సేవా సమితి ఆధ్వర్యంలో..

కీసరలో..

నాగారం మున్సిపాలిటీ 20 వార్డులో జై భవాని సేవా సమితి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుతుతున్నాయి. నిత్యం పూజలు, మహిళలచే సామూహిక కుంకుమ అర్చన, చిన్న పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తున్నాయి. 20వ వార్డులో పనిచేసే మున్సిపల్ మహిళల కార్మికులకు కౌన్సిలర్ అన్నంరాజు సుమిత్రా సురేష్ ఆధ్వర్యంలో పసుపు కుంకుమ పువ్వులు, పండ్లు చీరలతో గౌరవించారు.





మేడ్చల్ మార్కెట్ కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయాలి

- నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా అధ్యక్షుడిపై మండల నాయకుల అసహనం
- మున్సిపాలిటీ, మండలాధ్యక్షులకు కనీస సమాచారం ఇవ్వని వైనం



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్, డైరెక్టర్‌లను ఏకపక్షంగా నియమస్తూ వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కాంగ్రెస్ మేడ్చల్ మండల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం మేడ్చల్ పట్టణంలోని నవభారత్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గ, జిల్లా కాంగ్రెస్ అధినాయకత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలు మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్, డైరెక్టర్లను ఏకపక్షంగా నియామకానికి పూనుకున్నారని మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. ఇలా ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్ల పార్టీ నష్టపోతుందని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ కోసం మేడ్చల్ నుండి తాము కూడా ప్రయత్నం చేశామని తెలిపారు. మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరికాదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణారెడ్డి అన్నారు. మేడ్చల్ ఉమ్మడి మండలానికి నాలుగు డైరెక్టర్ పదవులు రావాల్సి ఉండగా కేవలం రెండు పదవులతో సరిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. డబిల్‌పూర్ గ్రామం నుండి దివంగత శ్రీనివాస్‌రెడ్డి కుమారుడికి డైరెక్టర్ పదవి ఇస్తానని హామీ ఇచ్చి ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. తమ అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా నియమించిన కమిటీని రద్దు చేయాలని లేనిపక్షంలో సీఎం రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్తామన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు దక్కడం లేదని డబిల్ పూర్ మాజీ సర్పంచ్ దుద్దు సంజీవ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 25నుండి 30ఏళ్ల వరకు పార్టీ నమ్ముకొని సేవ చేస్తున్న తమకు పార్టీలో గుర్తింపేదని ప్రశ్నించారు. కనీసం ఉపాధ్యక్ష పదవి అయినా మేడ్చల్ వారికి కేటాయిస్తారనుకుంటే ఉప్పల్ ప్రాంతానికి ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ సర్పంచ్ దుద్దు సంజీవ రావు, సొసైటీ డైరెక్టర్ వెంకట్ రాం రెడ్డి, మున్సిపల్ మాజీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు వరదారెడ్డి, సద్ది సుదర్శన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సద్ది ప్రకాష్ రెడ్డిలు పాల్గొన్నారు.

నీటి కుంటలో పడి వ్యక్తి మృతి



రంగు సోమయ్య (ఫైల్)

నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి నీటి కుంటలో పడి మృతి చెందిన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. శామీర్ పేట సీఐ శ్రీనాథ్ తెలిపిన కథనం ప్రకారం.. శామీర్‌పేట మండల కేంద్రంలోని చాపలబావి సమీపంలో రంగు సోమయ్య (65) వాచ్ మెన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. బతుకమ్మ పండుగ సందర్భంగా పక్కనే ఉన్న నీటిగుంటలో తామర పువ్వు కోయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడిపోయాడని అతడి కుమారుడు నగేష్ శామీర్ పేట పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి నీటి కుంటలో పడిన సోమయ్య మృతదేహన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు



నవతెలంగాణ-శామీర్‌పేట

భారతదేశ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని బీఆర్ఎస్ నాయకులు తాళ్ల జగదీష్ గౌడ్ అన్నారు. రతన్ టాటా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. గురువారం శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలో జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నైతిక విలువలు పాటిస్తూ పారిశ్రామిక రంగానికి వన్నె తెచ్చిన మహనీయుడు రతన్ టాటా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, చందు, నవీన్, మన్మధాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించండి

- శామీర్ పేట సబ్ డివిజన్ ఏడీఈ వెంకటరమణారెడ్డికి విష్ణు, శివాలయం ఆలయ కమిటీ సభ్యుల వినతి



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దేమర్రి గ్రామ పరిధిలోని విష్ణు, శివాలయంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు శామీర్ పేట సబ్ డివిజన్ ఏడీఈ వెంకటరమణారెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆలయంలో విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులు పడుతున్నామనీ, దేవాలయం ప్రాంగణంలో సుమారు 10 ఇంటర్ పోల్స్‌తో పాటు, ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ స్తంభాలు గాలి, వాన వస్తే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందన్నారు. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఏడీఈ త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కమిటీ సభ్యులు, పూజారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్దేశ పూర్వకంగానే అసత్య ఆరోపణలు

- డాక్టర్ రాకేష్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి మాజీ మున్సిపల్ చైర్మెన్ గుడిమెట్ల సూర్యనారాయణ రెడ్డిపై చేస్తున్న ఆరోపణలను ఆయన కుమారుడు డాక్టర్ రాకేష్ రెడ్డి ఖండించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తిరుమలానగర్ లోని తన భూమికి సంబంధించిన పూర్తి వివరాలను తెలిపారు. ఆరోపణలు చేస్తున్న మాజీద్ షరీఫ్ బంధువు తాజ్‌మున్నీసా బేగం వద్ద 1969లో 19 ఎకరాల 20 గుంటల భూమి అగ్రిమెంట్ చేసుకున్నామని, ఆమె చనిపోయిన తర్వాత ఆమె కొడుకులు సుజ్జిత్ అలీ, బషారత్ అలీ, కూతురు వక్రున్నీసా బేగంలకు మళ్లీ డబ్బులు చెల్లించి 1974లో అగ్రిమెంట్, 1977లో సేల్ డీడ్ చేసుకున్నామన్నారు. అప్పటి నుంచి ఇప్పటిదాకా రెవెన్యూ పహానీలో సూర్యనారాయణరెడ్డి పేరు మీదనే ఉన్నాయన్నారు. భూమి కొండ ప్రాంతంగా ఉండడంతో 1986లో భూమి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి మున్సిపాలిటీ అనుమతి తీసుకున్నామన్నారు. 1989లో వక్ఫ్ బోర్డు గెజిట్ రావడంతో సూర్యనారాయణరెడ్డి హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఆ కేసు ఇప్పటికీ పెండింగ్ ఉందన్నారు. కొండ ప్రాంతం కావడంతో సూర్యనారాయణరెడ్డి తన వ్యాపారం కోసం క్వారీ నిర్వహణకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా 1995లో మంజూరైందన్నారు. క్వారీ నిర్వహణ జనావాసాల్లో ప్రభుత్వం రద్దు చేయడంతో ఆ తర్వాత తోట, డైరీ ఫారమ్ ఏర్పాటు చేశారన్నారు. ఇప్పటి వరకు తామే రెవెన్యూ పన్నుతో పాటు జీహెచ్ఎంసీ పన్ను, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. 2010లో రెవెన్యూ, వక్ఫ్ బోర్డ్ కుల్చివేయాలని చూడడంతో కోర్టును ఆశ్రయించామని (వక్ఫ్‌బోర్డు-18706/2010) సూర్యనారాయణ రెడ్డి పొజిషన్ డిస్టర్బ్ చేయవద్దంటూ హైకోర్టు ధర్మాసను ఉత్తరలు జారీ చేసిందన్నారు. 2021లో పాత షెడ్లు పునఃనిర్మాణం చేసినపుడు జీహెచ్ఎంసీ నోటీసులు ఇవ్వడంతో షెడ్లు కూల్చివేయవద్దని హైకోర్టు (వక్ఫ్-18942 /2021) ఆర్డర్ ఇచ్చిందన్నారు.

ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు

సూర్యనారాయణరెడ్డిపై మాజీద్ షరీఫ్ ఆరోపణలు ఉద్దేశ్యపూర్వకంగానే చేస్తున్నారే తప్ప వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. మాజీద్ షరీఫ్ పాటు ఆయన బంధువు డాక్టర్ మహ్మద్ షరీఫ్ ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికేట్ కోసం ఆర్డీవోకు దరఖాస్తు చేశారన్నారు. వారికి సంబంధించిన భూమి అయితే ఎందుకు మంజూరు చేయలేదని ఆయన ప్రశ్నించారు. హైకోర్టు కూడా స్టే ఇచ్చిందన్నారు. 315 ఎకరాలు మల్కాజిగిరిలో వారి పూర్వీకులకు సంబంధించినప్పుడు ఒక్క సూర్యనారాయణరెడ్డి భూమి పైనే ఆరోపణలు చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు ఎన్.ఓ.సి ఇచ్చివుంటే వక్ఫ్ బోర్డ్ సీఈవో 2021లో సూర్యనారాయణరెడ్డిపై మల్కాజిగిరి సీఎస్లో కేసు ఎందుకు నమోదు చేస్తారన్నారు. కోర్టు ద్వారా వారి పూర్వీకుల భూమేనని నిరూపిస్తే కోర్టు తీర్పుకు కట్టుబడి తాము వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుతం తమ భూమిలో టైల్స్ పరిశ్రమ ఉందని అందులో ఉద్యోగం చేస్తున్నవారు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మెన్‌గా ప్రజలకు సేవలు అందించి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తికే ఇబ్బంది ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు

మేడ్చల్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల వ్యాప్తంగా గురువారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగురంగు పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలకు పూజలు చేసి ఆటపాటలతో వేడుకలు జరుపుతున్నారు. సందర్భంగా బతుకమ్మ ఘాట్ వద్ద ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా పరిసరాలను పరిశుభ్రం చేసి లైటింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు.

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద పలు కాలనీలకు చెందిన నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు గురువారం కలిసి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేశారు. పలువురు తమ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు. సమస్యలపై స్పందించిన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్





నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులు వై. సత్యనారాయణ, వై.సూరిబాబులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి గురువారం రోజున హనుమాన్ దేవాలయంలో శ్రీ బాలా త్రిపుర సుందరి మహాదేవి అమ్మ వారిని దర్శించుకున్నారు. అదే విధంగా 12వ తేదీ టెంపుల్ ఎదురుగా శ్రీనివాస హౌసింగ్ సొసైటీ నందు శ్రీ బాలా త్రిపుర సుందరి మహాదేవి ఐస్ క్రీం పార్లర్‌ను ప్రారంభించుటకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించి, సత్కారించారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, బి.శ్రీనివాస్, నరసింహ యాదవ్, బి.అప్పారావు, వెంకన్న, కే.లక్ష్మీనారాయణ, వై .లక్ష్మీనారాయణ, వెంకట్, కొండ, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

ఘనంగా బతుకమ్మ సంబురాలు











ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంట్లో బతుకమ్మ..
ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంట్లో, బతుకమ్మ పండుగ వేడుకల్లో, భారీ బతుకమ్మతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, రాగిడి లక్ష్మారెడ్డి, కొండల్ రావు తదితరులు..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే ఇంట్లో బతుకమ్మ సంబురాలు..
సద్దుల బతుకమ్మ సందర్భంగా.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఇంట్లో బతుకమ్మతో తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు..బతుకమ్మతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మనవరాలు ఐరా..

బతుకమ్మ చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా, బతుకమ్మ తో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు..

సద్దుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ.. సభ్యులతో కలిసి పాల్గొన్నారు.



నవతెలంగాణ-కూకట్‌పల్లి
సద్దుల బతుకమ్మ సందర్భంగా, కూకట్పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గొట్టిముక్కల వెంగళరావు నివాసం వద్ద పేర్చిన భారీ బతుకమ్మతో వారి కుటుంబ సభ్యులు,ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలందరికీ బతుకమ్మ ,దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

పట్టు పట్టే రెండు ప్రభుత్వ కొలువులు కొట్టే

● గురుకుల టీజీటీ, డీఎస్సీ లాంగ్వేజ్ పండిట్‌కు ఎంపికైన జోగు నిర్మల



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
అహర్నిశలు అకుంఠిత దీక్షతో అక్షరమే ఆయుధంగా కన్న కలలు సాకారం చేసుకుంది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్టకు చెందిన జోగు నిర్మల వెంకట్ పట్టు వదలకుండా ఏకకాలంలో రెండు ప్రభుత్వ కొలువులు సాధించింది. ఆ కుటుంబంలో సంతోషానికి అవధులు లేవు. మహిళలకు ఆదర్శంగా యువతకు స్ఫూర్తిగా నిలుస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా జోగు నిర్మల ఎంపికైంది. అనేక ఒడిదుడుకులను పట్టు సాధించింది. తన మేనమామ జోగు రామచంద్రు ఆలోచనని అడుగు జాడల్ని అందిపుచ్చుకొని మేనమామ ఆదర్శమే ఆయుధంగా మలుచుకొని ముందుకు సాగి రెండు కొలువులు సాధించడంతో విజయం ఆమె సొంతమైంది. తన భర్త జోగు వెంకట్ తన తల్లిదండ్రుల కలలను నిజం చేసింది. ఎంచుకున్న లక్ష్యం కోసం ఎన్ని అవరోధాలు ఎదురైనా పట్టుదలతో శ్రమిస్తే విజయం సాధించవచ్చునని జోగు నిర్మల నిరూపించింది. చిన్ననాటి నుంచే ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కలలు కని అనేక ఇబ్బందులు ఎదుర్కొని తన కల నెరవేర్చుకుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి తెలుగు లాంగ్వేజ్ పండిట్ గా ఎంపికైంది.ఒకటి నుంచి ఐదో తరగతి వరకు జగద్గిరిగుట్ట రిక్షాపుల్లర్ కాలనీ ప్రయివేటు పాఠశాలలో చదివి గురుకుల ఆరో తరగతి ప్రవేశ పరీక్ష రాసి మహేంద్రహిల్స్ సీటు సంపాదించి ఆరు నుంచి పదోతరగతి వరకు మహేంద్ర హిల్స్ గురుకుల పాఠశాలలో ఇంటర్ మీడియట్ గౌలిదొడ్డి గురుకుల కళాశాల లో చదివి, డిగ్రీ బేగంపేట్ ప్రభుత్వ కళాశాలలో, పీజీ సూర్యాపేట లో సాహితి కాలేజ్ తిరుమలగిరిలో బీఈడీ పూర్తి చేసింది. అనేక ఆర్థిక ఒడిదుడు కులను అధిరోహించి భర్త జోగు వెంకట్ (జర్నలిస్ట్) సహకారంతో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించింది. చేవెళ్ల షాబాద్‌లో గురుకుల టీచర్ గా పనిచేస్తూ ఇప్పుడు తెలుగు పండిట్‌గా ఎంపికై బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతులమీదుగా నియామకపత్రం అందు కుంది. మేడ్చల్ జిల్లాలో తెలుగు పండిట్ పోస్ట్ ఒకటే ఉండగా ఆ పోస్ట్ దక్కించుకున్న ఘనత నిర్మలకు దక్కింది.

హర్షం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, స్థానికులు..
జోగు నిర్మల ప్రభుత్వ తెలుగు పండిట్‌గా ఎంపికవడం పట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేసారు. తమ ప్రాంతానికి చెందిన నిర్మల తమకు గౌరవం తెచ్చేలా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం హర్షనీయం అని అన్నారు.వివాహం అయి 20 ఏండ్ల అయినా తన పట్టు వదలని అకుంఠిత దీక్షతో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యాన్ని చేరుకుని ఎందరికో ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.

ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం



● సినీ నటి, యాంకర్ సుమ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ
ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం చెందుతుందని యాంకర్ సుమ కనకాల అన్నారు. హైదరాబాద్ కూకట్ పల్లి కేపీహెచ్‌బీలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలోనే ఆటిజం, ఎడీహెచ్‌డి ఇషయ్యస్ కోసం చిన్నపిల్లలకు పంచకర్మ చికిత్సలను అందించే ఏకైక హాస్పిటల్ శ్రీ ప్రథమ ఆయుర్వేద పంచకర్మ హాస్పిటల్‌ను ఆమె పాల్గొని ప్రారంభించారు. సినీ నటి సుమ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం అనేది చాలా పురాతనమైన వైద్యం ఇది ఎక్కువగా కేరళలో చేస్తారని, ఇపుడు అందరూ అక్కడకి వెళ్లసిన అవసరం లేకుండా ఇప్పుడు మన హైదరాబాద్ ఆయుర్వేద వైద్యం చేస్తున్నారన్నారు. చిన్న పిల్లలో ఆటిజం అనేది ఎక్కువగా వస్తుంది దాని సరే వైద్య చేస్తే తొందరా నయమై పోతుందన్నారు. అత్యవసరం అయితేనే అల్లోపతి వైద్య విధానాన్ని అనుసరించాలి తప్ప సాధారణ పరిస్థితిలో ప్రకృతి సిద్ధంగా వ్యాధులను నయం చేసే ఆయుర్వేద వైద్య అనుసరించాలని అన్నారు. ప్రకృతిలో లభించే పదార్థాలతో చేసిన మందులు మానవుని శరీరం పై చెడు ప్రభావం చూపించకుండా వ్యాధులను నయం చేస్తాయన్నారు. శ్రీ ప్రథమ ఆయుర్వేద పంచకర్మ హాస్పిటల్ వ్యవస్థాపకులు, డైరెక్టర్, ఆయుర్వేద వైద్య నిపుణురాలు అయిన డాక్టర్. టీశెట్టి శాంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలోనే ఆటిజం, ఎడీహెచ్డి ఇషయ్యస్ కోసం చిన్నపిల్లలకు పంచకర్మ చికిత్సలను అందించే ఏకైక హాస్పిటల్ శ్రీ ప్రథమ ఆయుర్వేద పంచకర్మ హాస్పిటల్ అన్నారు. మొట్టమొదటి హాస్పిటల్ వైజాగ్‌లో ప్రారంభించబడింది.. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి బెంగుళూరు హైదరాబాద్‌లో ఇప్పటికే తమ సేవలను అందిస్తూ వస్తున్నారన్నారు. అంతే కాకుండా వీరు ముంబై, కోల్కత్తా , ఢిల్లీలో స్పెషల్ విజిట్సు నిర్వహిస్తూ ఉంటారన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే





నవతెలంగాణ-కూకట్‌పల్లి
మూసాపేట్ హెచ్‌పీ రోడ్డులో ఏర్పాటు చేసిన, దుర్గా మాత అమ్మవారిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌లతో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తూము జగదీష్, సతీష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భ్రమరాంబా మల్లికార్జున ఆలయంలో హెూమం కార్యక్రమంలో కార్పొరేటర్..
ఆల్విన్ కాలని ఫేస్ 2లోని శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి ఆలయంలో భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హెూమం కార్యక్రమానికి, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామ కృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, సంతోష్ బిరాదర్, మల్లేష్, నరసింహులు పాల్గొన్నారు.

పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు..
ఆల్విన్ కాలని డివిజన్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ అండ్ టీమ్ ఆధ్వర్యంలో.. తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ సంబరాలను, పిజెఆర్ నగర్, ఎల్లమ్మబండలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి మాదాపూర్, హఫీజ్పేట్ కార్పొరేటర్లు, వి.పూజిత జగదీశ్వర్ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అందరికీ బతుకమ్మ, దసరా పండగల శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఆల్విన్ కాలని మహిళా సోదరిమణులు పాల్గొన్నారు. సంప్రదాయబద్ధమైన బతుకమ్మ ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు, పట్వారీ శశిధర్ ప్రతి ఒక్క మహిళా సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



జలమండలిలో సద్దుల బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో
జలమండలిలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకొన్నారు. గురువారం రోజున ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జలమండలి మహిళ ఉద్యోగులు పూలతో బతుకమ్మను పేర్చి ఆడి, పాడి ... ఆనందంగా గడిపారు. అఖరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, ఐఏఎస్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి... మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీంతో బోర్డు ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్ లో,చింతల్ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో కమిటీ నిర్వాహకులు ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద గురువారం సాయంత్రం స్థానిక కార్పొరేటర్ ,గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు శేషగిరి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రావుల శేషగిరి తనయుడు రిషికేశ్వరరావు, కమిటీ సభ్యులు నగేష్, పార్వతి, సునీల్ కుమార్, వర్మ రాంబాచన్, వినోద్ సహని, సతీష్ శర్మ,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన కొలన్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్
వ్యవసాయ, సహకార శాఖ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మార్కెట్ యార్డ్ కమిటీ నూతనంగా ఎన్నికైన వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం నూతనంగా ఎన్నికైన కమిటీ బొమ్మలపల్లి నర్సింహులు (ఛైర్మెన్), తున్కి బిక్షపతి (డైరెక్టర్), గాదె వినోద్ (డైరెక్టర్), ఈగ శ్వేతా (డైరెక్టర్)కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రజాక్, ముక్కు రామారావు, బాల నర్సింహులు, వెంకట్ రెడ్డి, యూసఫ్, మల్లేష్, నర్సింహులు, భాను చందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్
129 - సూరారం డివిజన్ మార్కండేయ నగర్‌లో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాబుద్దులు నేర్పుతో మనలోని అజ్ఞానాన్ని తొలగించే దైవం సరస్వతి అమ్మవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, కాలనీ వాసులు రవి, నవీన్, కృష్ణ, దీపక్, శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు
పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని గురువారం తమ పుట్టిన రోజు సందర్భంగా... 125 డివిజన్ అధ్యక్షులు విజయరాంరెడ్డి, 128 డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బస్వరాజులు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



సరస్వతి అమ్మవారి సేవలో ఎమ్మెల్యే ..
జగద్గిరిగుట్ట: అమ్మవారి దయతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరూ బాగుండాలని స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. బుధవారం సాయంత్రం చింతల్ డివిజన్ హనుమాన్ దేవాలయం, ఎన్.ఎల్.బి నగర్, పద్మశాలి బస్తీ,వల్లభాయ్ పటేల్ నగర్,వివేకానంద నగర్ బస్తీలలో ఏర్పాటుచేసిన మంటపాల వద్ద సరస్వతి అమ్మవారి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఎన్.ఎల్.బి.నగర్ లో..
అమ్మవారి నవరాత్రి వేడుకల్లో భాగంగా ఎన్.ఎల్.బి నగర్ లోని హనుమాన్ దేవాలయం మరియు బస్తీల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభాకర్ గుప్త,కూన జగన్ గౌడ్,ఆర్.కుమార్, చంద్రశేఖర్ రెడ్డి,గిరిధర్ గౌడ్, ప్రశాంత్,సంపత్ గౌడ్ పాల్గొన్నారు.

పద్మశాలి బస్తీలో..
పద్మశాలి బస్తీలో ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే హాజరై సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో శివ కుమార్, సాయి, సంతోష్, రాజు, కవిత, జ్యోతి, అనురాధ, జ్యోతి ప్రభ పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్ నగర్‌లో..
వల్లభాయ్ పటేల్ నగర్‌లో శేఖర్ రావు ఆధ్వర్యంలో.. ఏర్పాటుచేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కుమార్ యాదవ్, నర్సింహా రెడ్డి, సోహేల్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద నగర్‌లో..
వివేకానంద నగర్‌లో శేఖర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు స్వప్న, నాగ రాణి, రేణుక, శ్రీహరి, ప్రసాద్, పవన్, శ్రీధర్ రెడ్డి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలు నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, బస్వరాజు, శేఖర్ రావు, శౌకత్ అలీ పాల్గొన్నారు.





నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప సిద్ధి బ్లాక్స్ వద్ద వరహి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో అమ్మవారు దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో దర్శనమిచ్చారు. ఈ నవరాత్రి వేడుకలకు ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధన రాజ్ యాదవ్,ఎస్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ హాజరై అమ్మవారికి హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | అక్టోబర్ 11, 2024 | www.navatelangana.com


హిమాయత్ నగర్‌లో సద్దుల బతుకమ్మ సంబరాలు   నవతెలంగాణ-హిమాయత్ నగర్


ముషీరాబాద్ నియోజకవర్గంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. మహిళలు సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.
నవతెలంగాణ-ముషీరాబాద్

'ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అవసరం లేదు'

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మెన్ జి.చెన్నయ్య



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అవసరం లేదని ఎస్సీలలో ఎక్కువ మంది లబ్ది పొందింది మాదిగ కులస్తు లేనని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మెన్ జి.చెన్నయ్య అన్నారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి కో-చైర్మెన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, బేల బాలకిషన్, గోపోజు రమేష్, బత్తుల రాంప్రసాద్‌తో కలిసి జి.చెన్నయ్య మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి అత్యుత్సాహం తగ్గించుకోవాలని, అసలు వర్గీకరణ అంశం తెలంగాణకు వర్తించదనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అయినప్పటికీ దళితుల స్థితిగతులను అధ్యయనానికి ఉమ్మడి ఏపీ జనాభా లెక్కలు తీసుకుంటామని సీఎం చెప్పడాన్ని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందని చెన్నయ్య పేర్కొన్నారు.

2014 నుండి తెలంగాణలో దళితుల స్థితిగతులను అధ్యయనం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఎస్సీల అభివృద్ధికి ఏలాంటి పథకా లు ప్రవేశ పెట్టలేదన్నారు. ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులను ఎందుకు భర్తీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల మంత్రి లేని ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటీని రద్దు చేయాలని కోరారు. వర్గీకరణ కాంగ్రెస్ పార్టీ జాతీయ విధానమా లేక సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయమా అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో నోరు విప్పని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన పదవికి రాజీనామా చేయాలన్నారు. గురుకుల కార్యదర్శిగా ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పని చేసిన కాలంలో జరిగిన విద్యా, ఉద్యోగ పదోన్నతులు, కాంట్రాక్టులపై సీబీఐ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు మంచాల లింగస్వామి, జంగా శ్రీనివాస్, కరణం కిషన్, గుడిమల్ల వినోద్ కుమార్, మన్నె శ్రీరంగ, తాలూకా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం

- ఆనంద్ మల్లిగవాడ్‌తో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వీడియో సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

చెరువులే పర్యావరణానికి ఆదరువు. పర్యావరణ పరిరక్షణ కు చెరువు తల్లి లాంటిది. సాగునీరు, తాగు నీరందించే చెరువు లు పట్టణీకరణతో ప్రభావాన్ని కోల్పోయాయి. చాలా చెరువులు కనుమరుగైతే.. ఉన్నవి కొన్ని మురికి కూపాలుగా మారాయి. ఇప్పుడా చెరువులకు పునరుజ్జీవనం ఇచ్చేందుకు హైడ్రా చర్యలు తీసుకుంటోంది. చెరువుల పరిరక్షణ అందరి బాధ్యత. పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కాలనీ, బస్తీ వాసులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వా మ్యం చేసి చెరువులను పునరుద్ధరించనుంది. లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన ఆనంద్ మల్లిగవాడ్‌తో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వీడియో సమావేశం నిర్వహించారు. నేరుగా హైడ్రా కార్యాలయం నుంచి బెంగళూరులో చెరువుల పునరుద్ధరణ జరిగిన తీరును పరిశీలించారు. మురుగుతో, నీళ్ల లేకుండా ఉన్న వాటిని ఎలా మంచినీటి చెరువులుగా తీర్చిది ద్దారో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన ఆనంద్ వివరించారు. బెంగళూరులో మొత్తం 35 చెరువులను పునరు ద్ధరించిన విధానంపై ఆనంద్ వివరించారు. తక్కువ ఖర్చుతో చెరువులకు పునరుజ్జీవనం కల్పించిన తీరును హైడ్రా కమిషనర్ పరిశీలించారు. పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి స్వచ్ఛమై న నీరు చెరువుకు చేరేలా ఏర్పాట్లపై ఆరా తీశారు. మురుగు నీటి కాలువల నుంచే శుద్ధి చేసే ప్రక్రియను ప్రారంభించిన అనంతరం చెరువులోకి చేరే ముందు మూడు నాలుగు దశల్లో నీరు ఉంచి ఫిల్టర్ చేసిన తీరును పరిశీలించారు. మురుగు నీటి కాలువలకు రెండు వైపులా మొక్కలు నాటడం, చెరువుకు చేరేలోపే కొంతమేర శుద్ధి జరిగేలా బెంగళూరులో ఏర్పాటు చేసిన విధానంపై అధ్యయనం చేశారు. బెంగళూరు వెళ్లి అక్కడ చెరువులను పునరుద్ధరించిన తీరును క్షేత్రస్థాయిలో పరిశీలి ంచాలని ఆలోచనలో హైడ్రా ఉంది. ఆనంద్ మల్లిగవాడ్‌ను హైదరాబాద్‌కు పిలిపించిచ ఇక్కడ చెరువుల పునరుద్ధరణపై సహాయసహకారాలను అందజేయమని కమిషనర్ కోరారు. కూల్చివేతల వ్యర్థాలను తొలగించి ముందుగా సున్నం చెరువు, అప్పా చెరువు, ప్రగతినగర్ వద్ద ఉన్న ఎర్రకుంట, కూకట్‌పల్లి చెరువులకు పునరుజ్జీవనం కల్పించాలని హైడ్రా ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. చెరువులో శుద్ధ జలాలుంటే పరిసరాలు చల్లగా, ఏపుగా పెరిగిన మొక్కలతో చక్కటి పర్యావరణం స్థానికులకు అందుతుందని హైడ్రా కమిషనర్ అభిప్రాయపడ్డారు. అందుకే స్థానికులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కల్పించి, వారికే నిర్వహణ బాధ్యతలు స్వచ్ఛందంగా తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యాపార దిగ్గజం రతన్ టాటాకు 'భారత రత్న' ఇవ్వాలి

- ప్రముఖ వ్యాపారవేత్త, కళాబంధు డాక్టర్ జి.అనూహ్యా రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పేదవాడి 'కారు' కలలను తీర్చిన పారిశ్రామిక దిగ్గజం, టాటా సన్స్ గౌరవ చైర్మెన్ రతన్ నావల్ టాటా (86) మృతి పట్ల ప్రముఖ వ్యాపారవేత్త, కళాబంధు డాక్టర్ జి.అనూహ్యారెడ్డి గురువారం ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశ, విదేశాల్లో అనేక కంపెనీలు స్థాపించి బడుగు, బలహీన వర్గాల వారికి జీవనోపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలం పాటు పారిశ్రామిక రంగంలో తనదైన ముద్రవేసి, పేదల పక్షాన నిలిచి నేడు ఎందరికో ఆదర్శంగా ఉన్న టాటాకు కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.ఆయన సంపాదించిన ఆస్తిలో దాదాపు 65 శాతం పేదలకు అందించిన మానవతావాది టాటా అంటూ కొని యాడారు. తన ఆశయాలు ఎక్కడ పక్కదారి పడతాయో అనే ఆందోళనతో వైవాహిక జీవితానికి దూరంగా ఉన్న వ్యక్తి టాటా అని పేర్కొన్నారు. నేటి తరంతో పాటు, రానున్న తరాలకు టాటా ఒక ఆదర్శవంతమైన వ్యక్తి అని అనూహ్యా రెడ్డి తెలిపారు.









నగరంలో సుందరీకరణలో భాగంగా పలు ఫ్లై ఓవర్ అండర్ పాస్‌లలో సుందరీకరణ చేశారు. ఎల్‌బీ నగర్ జంక్షన్‌లో గల (శ్రీకాంతా చారి జంక్షన్) ఫ్లై ఓవర్ అండర్ పాస్ వద్ద, కామినేని అండర్ పాస్ ఆర్ట్ వేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట ఆదేశాల మేరకు జోనల్ కమీషనర్ పలు అండర్ పాస్ ఫ్లై ఓవర్ లా వద్ద ఆర్ట్ క్రియేషన్స్ ఆహ్లాదకరంగా ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారు.

అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ



నవతెలంగాణ-కూకట్ పల్లి

భగవంతుడిని పూజించేందుకు ఉపయోగించే పువ్వులనే పూజించే పండుగ బతుకమ్మ పండుగ, బతుకమ్మ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గురువారం కూకట్ పల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంటి వద్ద కుటుంబ సభ్యులు అత్యంత సుందరంగా బతుకమ్మలను ఏర్పాటు చేశారు. అనంతరం కూకట్ పల్లిలోని రామాలయం హనుమాన్ దేవాలయం వద్ద ఆడపడుచులు బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం అక్కడి నుండి భారీ బతుకమ్మలను వాహనాలలో రంగదాముని చెరువు వద్దకు తరలించి, చెరువు వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలు బాణాసంచా ఆకట్టుకున్నాయి. అత్యంత సుందరంగా



ఏర్పాటు చేసిన బతుకమ్మలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, ఎంపీ ఈటెల రాజేందర్ బహుమతులు అందించారు.



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మతో చిన్నారి..


ఎంపీ ఫోరం కన్వీనర్ మల్లు రవికి సన్మానం



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్‌గా ఎన్నికైన డాక్టర్ మల్లు రవిని తన నివాసంలో బీసీ సంక్షేమ సంఘం గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షుడు నీరడి భూపేష్ సాగర్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి. రాజ్ కుమార్ పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్త రతన్ టాటాకు ఘన నివాళి



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికి తీరని లోటని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రతన్ టాటా మృతిపై ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జేఏసీ నాయకులు సదానందం, లింగం, ప్రదీప్ కుమార్ ,రామ్ రెడ్డి, హనుమంతరావు, మల్లేశం, బద్రీ నాయక్, ఎల్లారెడ్డి, సత్య నారాయణరెడ్డి, అబ్దుల్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా చండీ హెూమం



నవతెలంగాణ-ముషీరాబాద్

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోలాపూర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు నల్లవెల్లి అంజిరెడ్డి ఆధ్వర్యంలో చండీ హెూమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ నల్లవెల్లి ఊర్మిళ, మల్లికార్జున్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తేజగౌడ్, సుదేశ్, నవీన్, జి.రాంరెడ్డి, చంద్ర శేఖర్ నేత, సురేష్, రామకృష్ణ, లింగం గుప్త, వైపి.రాజు, శ్రీధర్ చారి, బొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు వక్స్ సమస్యలకు పరిష్కారం కాదు

నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న వక్ఫ్ సవరణ బిల్లు-2024 ఆశించిన సత్ఫలితాలను సాధించడంలో పూర్తిగా విఫలమవుతుందని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ అబ్దుల్ అజీజ్ ఓ పత్రికా ప్రకటనలో అభిప్రాయపడ్డారు. ఈ సవరణ బిల్లు కేవలం వక్ఫ్ బోర్డు, వక్స్ ట్రిబ్యునల్ అధికారాలపై ఆంక్షలు విధించే ఉద్దేశ్యం తో ప్రభుత్వం తీసుకువస్తున్న బిల్లు అని ఆయన విమర్శించారు. ఈ బిల్లు ముసాయిదాను రూపొందించే సమయంలో ముస్లిం మేధావులకుగానీ, విద్వాంసులకుగానీ పిలువకుండా సవరణ పేరిట అత్యుత్సాహం కనబరచడాన్ని బట్టి ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని శంకించాల్సి వస్తోందన్నారు. ఒకవేళ ప్రభుత్వం నిజంగానే ముస్లిం వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించదలిస్తే ముస్లిం సంఘాలను, మేధావులను సంప్రదించి ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి వేడుకలు


అంబర్‌పేటలో


అంబర్‌పేటలో


సుల్తాన్‌బజార్‌లో


అంబర్‌పేటలో


ఇసామియా బజార్‌లో


ముషీరాబాద్‌లో

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట డివిజన్ పరిధిలోని బాపునగర్‌లో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి వేడుకల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీమంత్ గిరి, చందు పటేల్, తదితరులు పాల్గొన్నారు.

బుజిలి మహంకాళి ఆలయంలో

బుజిలి మహంకాళి ఆలయంలో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఆలయ కమిటీ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయంలో

బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని మైసమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మెన్ కోట శివకుమార్, సభ్యులు కోట్ల కిరణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సుల్తాన్ బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జే.అనురాధ, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ స్వప్నం, డాక్టర్ జ్యోతి, డాక్టర్ నీలిమ, డాక్టర్ నితీష, సిబ్బంది తదితరులు

ఇసామియా బజార్‌లో

గోషామహల్ నియోజకవర్గంలోని ఇసామియా బజార్‌లో దుర్గామాత ఆలయంను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ గోషామహల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌వి. మహేందర్ కుమార్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించిన ఆర్గనైజర్ రవి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముషీరాబాద్

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాంధీ నగర్ డివిజన్‌లోని దుర్గాదేవి మండపాలను బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఎం.ఉమేష్, కుమార్ ,సబర్మతి నగర్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కుమార్, యాదగిరి, నర్సింగ్ రావు, లక్ష్మయ్య, అరుణ్, టీ.యాదగిరి, సాయి, పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
13
శుక్రవారం | అక్టోబర్ 11, 2024 | www.navatelangana.com




దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అంబర్‌పేటలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గురువారంనిర్వహించిన ఆయుధ పూజ, వాహన పూజా కార్యక్రమాలలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు వాహనాలకు పూజలు చేయడంతో పాటు శాస్త్రయుక్తంగా మంత్రోచ్చారణల మధ్య పోలీసు తుపాకులకు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ అడ్మిన్ డీసీపీ ఇందిర, అడిషనల్ డీసీపీ శ్యాంసుందర్, ఏసీపీ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ఈనెల 4న పవిత్రమైన మక్కా, మదీనాలో ఉమ్రా చేయడానికి కుటుంబ సభ్యులతో వెళ్లారు. పవిత్రమైన కాబా ప్రార్థన స్థలంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఆ సంఘం ముఖ్య నాయకులు, ప్రాథమిక సభ్యులు, 33 జిల్లా సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని భారత దేశంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని మనసారా కోరుకున్నానని ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ తెలిపారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



హెచ్ఎంఆర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ బేగంపేట్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను తీర్చిదిద్దిన మహిళలు పాటలు పాడుతూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మగా వేడుకను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి మహిళలకు, మహిళ ఉద్యోగులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతికి నివాళులర్పించి.. స్త్రీలను గౌరవించే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఈ పండుగ ఒక గర్వకారణమని, సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న ఈ పండుగ అంతర్జాతీయ స్థాయిలో గొప్ప ఖ్యాతినార్జించిందని మెట్రో ఎండీ తెలిపారు. ఈ వేడుకల్లో హెచ్ఎంఆర్ఎల్ మహిళ ఉద్యోగులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా బతుకమ్మ పండుగలో చివరిరోజైన సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మియాపూర్‌లోని మాతృశ్రీ నగర్‌కు చెందిన అల్లాడి కుటుంబ సభ్యురాళ్లు కళ్యాణి, యాంసాని శరణ్య, ఇషాని, పబ్బా కుటుంబ సభ్యురాళ్లు సౌమ్య, మిత్తింటి ఫ్యామిలీ మెంబర్స్ శ్రీదేవి, కరుణ, అభిజ్ఞ, చిదురాల కుటుంబసభ్యురాళ్లు దుర్గ భవాని, తులసి కలిసి తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను తీర్చిదిద్దారు. అనంతరం ఆ బతుకమ్మల చుట్టూ ఆడి పాడారు. ఆ తర్వాత వాటిని గంగమ్మ ఒడికి చేర్చారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



సిటీ పోలీస్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ సిటీ పోలీస్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో దసరా నవ రాత్రులు, దుర్గాష్టమి సందర్భంగా ఆయుధ పూజ, వాహన పూజను నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ గురువారం నిర్వహించారు. అనంతరం సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా నిర్మించిన పోలీసు సబ్సిడరీ క్యాంటీన్‌ను ప్రారంభించి, అందరికీ సభ్యత్వ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంలో భాగంగా ఆయుధపూజ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. దుర్గా మాత ఆశీస్సులతో మీరందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని, ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఉద్యోగం చేసుకోవాలని సిబ్బందిని, అధికారులను కోరారు. హైదరాబాద్ సిటీ పోలీసులందరికీ దుర్గాష్టమి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే, సౌత్‌జోన్ డీసీపీ స్నేహమేరా, సీసీఎస్ డీసీపీ ఎన్. శ్వేత, సౌత్ ఈస్ట్ జోన్ జోన్ పాటిల్ కాంతిలాల్ సుభాష్, అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్.భాస్కర్, అదనపు డీసీపీ (డిస్ప్లే) బి.





'సంగీత నృత్య నాటక ప్రదర్శనలు మానసిక ఒత్తిడికి నివారణ'



నవతెలంగాణ-కల్చరల్

సంగీతం వినటం వల్ల వయస్సు తగ్గుతుందని దేవాలయంలో ఉన్న అనుభూతి కలుగుతుందని అలాగే నృత్య నాటకప్రదర్శనలు కూడా మానసిక ఒత్తిడి " నివారణకు మాధ్యమాలు అని రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్‌పర్సన్ నిర్మలా రెడ్డి చెప్పారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై రాష్ట్ర సంగీత నాటక అకాడమీ నిర్వహణలో జరుగుతున్న యువ కళా ఉత్సవంలో భాగంగా బుధ వారం నాటికల ప్రదర్శన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నిర్మలా రెడ్డి మాట్లాడుతూ సినిమాల వల్ల నాటక ప్రక్రియ ఇబ్బంది పడుతోంది అన్నారు. నాటి సినిమాల కన్నా నేటి సినిమాల లో ఎక్కువ శాతం సమాజానికి మేలు చేసేవిగా లేవు అనీ నాటకాలు సామాజిక పరివర్తనకు దోహద పడతాయి అని అన్నారు. నాటక కళా ప్రక్రియను నిలుపు కొంటూ ఆ కళాకారులకు చేయూత ప్రభుత్వం తో పాటు సమాజానికి ఉందని చెప్పారు. చిన్న నాడే పిల్లలో దాగివున్న ప్రతిభ తెలుసుకొని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారిని ఆ రంగంలో ప్రోత్సహించాలని సూచించారు. స్వాగతం పలికిన అకాడమీ చైర్ పర్సన్ డాక్టర్ అలేఖ్య పుంజల మాట్లాడుతూ ప్రతి విద్యా సంస్థ లలిత కళలను బోధన అంశం గా చేర్చుకొని పిల్లలను ప్రోత్సహిస్తే సమాజం లో జరుగుతున్న పలు రుగ్మతలు రూపుమాపవచ్చు అన్నారు. యువ కళా ఉత్సవం లో పాల్గొంటున్న యువత ను పిల్లలను చూస్తే భవిష్యత్తులో మన కళల పరిరక్షణ తప్పక కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. తాను చైర్ పర్సన్ గా ఉన్న సమయంలో తప్పక కళాకారుల శ్రేయస్సు కోసం ప్రభుత్వ పెద్దలతో చర్చి స్థానాన్ని తెలిపారు. అనంతరం పూర్వ ప్రధాని పి వీ నరసింహా రావు రచించిన గొల్ల రామవ్వ కథను నాటకీకరణ చేసి అజయ్ మంకెనపల్లి బృందం ప్రదర్శించింది. సురభి జయ చంద్ర వర్మ హరిక వర్మ బృందం భక్త ప్రహ్లాద పౌరాణిక పద్య నాటకం ప్రదర్శన జరిగింది. కోస మెరుపు: మూడు రోజులు జరిగిన సంగీత నృత్య నాటక ప్రదర్శనలలో యువత కి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయం కాగా సాధారణం గా ప్రత్యేకించి తెలుగు నాట సాంస్కృతిక కళా సంస్థలు కళల ప్రదర్శన కన్నా సభలో అతిథులుగా పలువురు ప్రముఖుల ప్రసంగాలకు ప్రాధాన్యత ఇస్తాయి కానీ సంగీత నాటక అకాడమీ ఇందుకు భిన్నంగా ప్రతి రోజూ ఒక్క అతిథి క్లుప్త ప్రసంగం తో కళా ప్రదర్శనకి ప్రాధాన్యత ఇవ్వడం విశేషం. ఇందుకు చైర్ పర్సన్ స్వయంగా కళా కారిణి కావటం వల్ల కళా కారుల బాధ తెలియటమే కారణం.

'కళాకారులకు ప్రకృతికి అనుబంధం'



నవతెలంగాణ-కల్చరల్

కళాకారులకు స్పందించే గుణం సున్నిత మనస్సు ఉంటుందని ప్రకృతికి వారికి అనుబంధం ఉందని సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నతాధికారి డాక్టర్ కె వి రమణ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణలో నాట్య గురువులు రేణుకా ప్రభాకర్, టి వి శిరీష అర్చన, రజిత ఆచార్య లను రంగస్థల వ్యాఖ్యాతలు పద్మశ్రీ లత, ఎం.రమణా చారి, కె సుధా మయి,బుర్ర మోహన్ కృష్ణలను సత్కరించి నగదు పురస్కారం బహుకరించి మాట్లాడారు. పురస్కారం అందుకోవటం గొప్ప గౌరవం అని దశాబ్ద కాలంగా పురస్కార గ్రహీతలు వారి రంగంలో విశేష కృషి చేస్తున్నారని అభినందించారు అధ్యక్షత వహించిన ప్రముఖ గాయకుడు త్రినాథ రావు మాట్లాడుతూ రమణా చారి వంటి ఉన్నత మనిషి నుంచి పురస్కారం అందుకోవటం జీవితానికి సార్థకత అని చెప్పారు. సభా ప్రారంభం చేసిన కలాభిమానీ వెంకట రావు మాట్లాడుతూ గురువును సత్కరించటం శిష్యులు అందరికీ దక్కిన గౌరవం అని అభివర్ణించారు. విశ్వక వ్యాఖ్యానం చేసిన కార్యక్రమంలో టి సుధీర్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి రాఘవ రెడ్డి స్వాగతం పలుకగా కవి వెంకట దాసు వందన సమర్పణ చేశారు. తొలుత నాట్య గురువులు శాస్త్రీయ నృత్యం ప్రదర్శించారు.



ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సద్దుల బతుకమ్మ కావడంతో మహిళలు,యువతులు చిన్నారులు బతుకమ్మ ఆటా పాటలతో సందడి చేశారు.జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్ లోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో పాఠశాల డైరెక్టర్లు శివరాత్రి మంగ యాదగిరి,శ్రీనివాస్ నగర్ బస్తీ దవాఖాన వైద్యురాలు డాక్టర్ శివరాత్రి శృతి విద్య లు ఉపాధ్యాయురాళ్లతో విద్యార్థులతో వేడుకలు జరుపుకున్నారు.

రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలో...

గిరినగర్ లోని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ మండపం లో మహిళలు,యువతులు సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.బతుకమ్మ డీజే పాటలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు.అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఎస్.నీరజ, ఎస్.అరుణ, మల్లిక, శృతిక, అంజలి, నిఖిత,షణ్ముఖ ప్రియ పాల్గొన్నారు.



సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని శుక్రవారం రాత్రి జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్ లో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నాయకులు కొలుకుల జైహింద్ ల కుమార్తెలు కొలుకుల శివాని,కొలుకుల కీర్తి లు బతుకమ్మ ఆడారు.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట





దసరా మహోత్సవాల సందర్భంగా ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లాస్ట్ బస్ స్టాప్ వద్ద జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గురువారం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, ఎం కృష్ణారావు, కట్టా శ్రీనివాసరావు, దయానంద్, ఎల్లగౌడ్, పోశెట్టిగౌడ్, ధీరజ్, డి శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, రఘు, స్వరాజ్యం, కొండారెడ్డి, నవీన్ రెడ్డి, పవన్ కుమార్, ప్రవీణ్, సంతోష్ బిరాదర్, మల్లేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - కూకట్‌పల్లి

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: CHEVELLA
I.A.No.760 of 2018
IN
O.S.No.79 OF 2022

Between:
Valluru Sudhakar Raju ...Petitioner/PLAINTIFF
And
Puram Janardhan Reddy & another ...Respondents/DEFENDANTS

To,
(R-2)Moon Chowdhury, S/o. Shamsul Haq, A/a.55 yrs, Occ:Business, R/o.20-6-287, Rooplal Bazar, Shah Ali Banda, Hyderabad.

Notice

Whereas the above named Petitioner has made an application to the Hon'ble court in the suit OS.No. 79 of 2022 u/0.39 rule 1,2 & 3 C.P.C. You are hereby wanted to appear in the Hon'ble court in person or by a pleader duly instructed **on 14-10-2024 at 10-30 AM** to show cause against the application, failing which the said application will be heard and determined ex-party.

// BY ORDERS OF THE COURT//
Sd/-
N.VIJAY KUMAR
Advocate
Ph.No.8639759549
(counsel for Petitioner)

CHANGE OF NAME

I, **A. SRIKANTH S/o. NAGESHWAR RAO** Aged about 36 yrs, Pvt. Employee, R/o. H. No.1-11-59, Chinna Thokatta, Occ New Bowenpally, Secunderabad, do hereby I submit that I have change of Name from **A.SRIKANTH to ALURI SRIKANTH YADAV** as per Aadnar Card & Pan Card.
All Record And Same May Be Submitted To The Concerned Authorities.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE :: CITY CIVIL COURTS:: AT : HYDERABAD
OS NO. 3315 / 2021

Between:
State Bank of India, Retail Assets Central Processing Centre -I, SARC Wing, Patny Centre, Secunderabad, Rep. by its Manager ......Plaintiff
And
Mrs Koluguri Archana and another .....Defendants

To
1. Mrs Koluguri Archana W/o Koluguri Ravi Kiran
2. Mr. Koluguri Ravi Kiran, No.1 & 2 are Residents of Plot No.6, 2nd Floor, 3-10-50, Ist Portion, Ghokale Nagar, Ramanthapur, Hyderabad- 500 013
Perminant Adress: H.No.2-3-89, Pittalewada Jammikuta Mandal, Near Railway Station Gate, Karimnagar, TS-505122.

Take notice that the above named plaintiff instituted the suit against both of you for recovery of **Rs. 4,81,179-00 Ps.** You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **30-10-2024 at 10.30 AM.** Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

By order of the Court
Ms. D.K. Lakshmi Kumari, Advocate
Flat No.304, H.No. 8-90/34/5 & 8-90/35/5, Manikanta Paradise Apartment, Dwarakanager, Phase-II, Uppal, Hyderabad, Pin Code- 500 039, Cell No.: 99488 68080
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.5996 of 2023

Between:
Canara Bank, Ameerpet Branch, Hyderabad ...Petitioner/Plaintiff
And
Sri Bheema Sankar Rao V ...Respondent/Defendant

To,
Sri Bheema Sankar Rao V S/o Late Lakshmana Das, aged about 43 yrs, Occ: Manager, R/o 403, Pent House, Royal Arcade, Beside Hari Villu, Pleasant Valley Colony, Manikonda, R.R. Dist-500089.
PH NO: 9989078659.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.5,10,844/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person **on the 25th October, 2024, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot No.2/P
Road No:4. S.R.L.colony
Kothapet. Hyderabad.

IN THE COURT OF HON'BLE IST ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT::ATHVELLY
O.S.NO.46 OF 2022

BETWEEN:
Union Bank of India
Nizampet Branch, Hyderabad,
Rep.By its Branch Manager
...PLAINTIFF
AND
M/s.D.V.Rao Diagnostic Centre and Another
..DEFENDANTS

To,
1. M/s. D.V.Rao Diagnostic Centre, Plot No.763, Shop No.1, Near Monkeys Statue, Pragathi Nagar, Hyderabad, Telangana-500 090, rep. by its Sole Proprietor Mr.Damarasingh Venkateswar Rao
2. Mr.Damarasingh Venkateswar Rao, S/o. Late Seetharamaiah, Sole Proprietor of M/s.D.V.Rao Diagnostic Centre, R/o. Plot NO. 763, Shop No.1, Near Monkeys Status, Pragathi Nagar, Hyderabad, Telangana-500 090
...DEFENDANTS

Whereas the Plaintiff above named has filed the above O.S.No.46 of 2022 for Recovery of Money and the matter stands posted on 28/10/2024 for your appearance.

You are all concerned are hereby required to appear in this court in person or by a pleader on **28/10/2024** at 10.30.a.m. failing which the matter would be decided in your absence in accordance with law.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. M.V.S. PRASAD, K.SUBBA RAO
ADVOCATES FOR PLAINTIFF
Plot No.135/5, Street No.5, M.J.Colony, Gayatri Nagar, Moula Ali, Hyderabad-500 040
Email: mvsprasad.advocate@gmail.com

IN THE COURT OF THE HON'BLE 1ST ADDL DISTRICT AND SESSIONS JUDGE - CUM- MSJ-CUM- ADDL FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT : KUSHAIGUDA
O.S.NO. 588 OF 2022

BETWEEN:
Deepak Parshad ....Plaintiff
AND
Mohd Hussain & Others ....**Defendants**

To,
1. Ajeet Kumar Jaiswal, S/o. Late Tulja Prasad, Aged about 56 years, Occ: Business, R/o. H.No. 5-1-650, Troop Bazar, Hyderabad **....Defendant No.2**
2. Jagdish Kumar Jaiswal, S/o. Late Tulja Prasad, Aged about 56 years, Occ: Business, R/o. H.No. 5-1-650, Troop Bazar, Hyderabad. **...Defendant No.3**
3. Smt. G. Manjula W/o. Sri. G. Dharmender Reddy, Aged about 44 years, Occ: House wife, R/o. Plot No.2-A, Kalyanpuri Nagar, Bora banda, Gajalaxmi Towers, Hydera bad. **....Defendant No.4**

Whereas the above named plaintiff instituted a SUIT FOR CANCELLATION OF WRITTEN INSTRUMENTS, AND RECOVERY OF POSSESSION against defendants the said case is posted on 29-10-2024 in view of this you the above addressee may be present before the above said court on 29-10-2024 at 10.30 either in person or through counsel or else, suit may be decreed accordingly and future no claims will be entertain in any manner.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
M.A. Rasheed
Mohammed Ibrahim Faraz
Advocates,
D.No.17-1-211/7/A, CRIDA Road, Santosh Nagar, Hyderabad - 59
Cell : 9348557547-9989709370

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE CUM-I ADDL ASSISTANT SESSIONS JUDGE, MALKAIGIRI DISTRICT, AT:: KHUSHAIGUDA
O.S.NO.1397 OF 2022

Between:
N.Ranjit Kumar ...Plaintiff
And
V.Racharayudu & others ...Defendants

To
1)Vadlakunta Ravi S/o.V.Racharayudu, R/o.H.No.4-9-6, Surya Towers, HMT Nagar, Nacharam, Hyderabad, T.S.-500076.
2)B.Mahender Reddy S/o. B.Reddy, M.Jagadessh S/o.Late M.Satyanarayana, R/o.H.No.4-9-6, Surya Towers, HMT Nagar ...Defendant No.2 & 4

Please take notice that, the Plaintiff has filed the above Suit before the Hon'ble I Addl. Senior Civil Judge cum-I Addl. Assistant Sessions Judge, Malkajgiri District at Khushaiguda against Defendants and Suit for Perpetual Injunction, and the above matter is posted to 22-10-2024 for appearance of Defendant No.2 & 4 in the above said Suit, if, you fail/s to attend the above Court on above said date, the matter will be heard and decided against Defendant No.2 & 4.

//BY ORDER OF THE COURT//
M/s.J.RAJESWAR,
(Advocate)
H.No.20-112/A, ROAD NO.4, SHARADA NAGAR, RANGA REDDY DISTRICT
AT:: HYDERABAD, PIN: 500060
CELL NO. 9346468920

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE, SECUNDERABAD AT : SECUNDERABAD
O.S. 668 of 2024

BETWEEN:
Laxmi Devi Sekhani and others ...Plaintiffs
AND
Mandal Revenue Officer and another .... Defendants

To,
1. Mandal Revenue Officer, Balanagar Mandal, C22/4, IDA, Balanagar,Hyderabad - 37
2. All Concerned .... Defendants

WHEREAS the plaintiffs namely Laxmi Devi Sekhani, Nishant Sekhani and Rahul Sekhani have filed an original suit in OS No. 668 of 2024 on the file of the I Junior Civil Judge, Secunderabad seeking the court to declare them as the legal heirs of the deceased Late Sri Raj Kumar Sekhani who died intestate on **16.10.2023** to enjoy all the benefits as per law.

If any person(s) has / have any objection(s) in respect of the said claim he/she/they may file an objection by appearing before the court on or before **21.10.2024** at 10.30 a.m. either personally or through their pleader along with sufficient proof of the objection, failing which the case will be decided as per the law and the materials available on record. You are hereby directed to appear on 21-10-2024 at 10:30 A.M.

//BY ORDER OF THE COURT//
Raghu Gurram
Counsel for Petitioner/Plaintiff
6-3-883/A/I, Flat No 302, 3rd Floor, Imperial Plaza, Situated at Panjagutta, Hyderabad – 500 0082
Mobile: 8096032018

LOST OF DOCUMENT

I, **V.Premsagar Rao S/o Late V.Gopal Rao** Resident of A23-301, Sanskruti Township, Pocharam, Hyderabad-500088 **LOST ORIGINAL SALE DEED DOCUMENT NO.2532/2006** on purchase of A23-301 Apartment.

LOST OF DOCUMENT

I, LINGALA SRINIVAS GOUD F/O LAQSHYA LINGALA R/o.Happy Homes, Qutbullapur have lost my daughter's ICSE statement of marks sheet, while travelling from Begumpet to Qutbullapur. If anyone found pl **Call 8096369602**

IN THE COURT OF IX ADDITIONAL DISTRICT JUDGE, R.R. DISTRICT AT: L.B.NAGAR
O.S.No. 841 of 2022
(Old OS No.49 of 2021)

Between:
Smt.Anees Fatima &Others ...PLAINTIFFS
Vs.
Smt.Raziya Begum & others ...DEFENDANTS

To,
15)Ashfaq Ahmed, S/o mohd. Abdul Waheed, Aged about 53 yrs, Occ: Private service, R/o H.No. 17-3B-247, Chander Nagar, Yakutpura, Hyderabad- 5000023.
23) Smt.Khatiza Fatima, W/oAbdul Majid Gori & D/o Late Syed Mumtazuddin, Aged about 41 Yrs, Occ: House Hold, R/o: PA-A-13-06, Perl Avenue Condo, Jalan Pasir Emas, Sg Chua, Kajang- 430000, Selangor, Malaysia.
24)Smt.Mariam, W/o Mohammed Moihuddin &D/o Late Mumtazuddin, Aged about 35Yrs, Residing at Al Oraid, Jaber Almuzzni 3107, Al Madinah Al-Munarwwarah-42314-6627, Saudi Arabia.
28) Syed Moosa, S/o Late Syed Hussain, Aged about 72Yrs, Occ: Business, R/o H.No.9-8-110/C/47, Dhankota, Golconda, Hyderabad.
29)Syed Younus, S/o Late Syed Hussain, Aged about 44 Yrs,Occ: Business,R/o H.No.9-8-110/ C/47 Dhankota, Golconda, Hyderabad.
...DEFENDANTS NOS. 15, 23, 24, 28 & 29

Please take notices that the above named Plaintiffs instituted the above suit against the Defendants for Declaration, Partition and Rectification of entries. The said Suit is posted to 15.10.2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court **at 10.30 A.M. on 15.10.2024.** Other wise the matter will be decided in ex-parte.

(BY ORDER OF THE COURT)
P. RAM REDDY
Advocate
Plot No.5, M.L.A.& M.P.s Colony, Road No.10-C, Jubilee Hills, Hyd.Phone No-040-23554244.
(COUNSEL FOR THE PLAINTIFFS)

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.S.No.275 OF 2016

Between:
Col.Satyanarayana Prasad Putchala. (Retd) S/o.Late P.Mallikarjuna Rao, Aged about 74 yrs, Retired Colonel, R/o.230, Sector-A, AWHO Colony,Gautam Enclave, Secunderabad-500 009 ...Plaintiff
And
1) Mrs.Tulja Chaudhary, (died) W/o Late Ramsingh Choudhary, Flat/Dwelling Unit No.229, Sector-A, AWHO Colony, GautamEnclave, Secunderabad-500 009.
2)Army Welfare Co-operative Housing Society Limited rep by its Secretary, 178, Sector-A, AWHO Colony, Gautam Enclave, Secunderabad-500 009.
3)Ashok Choudhary, S/o Late Ramsingh Choudhary, Aged about 61yrs, Occ: Retired from Army, Flat/Dwelling Unit No.229, Sector-A, AWHO Colony, Gautam Enclave Secunderabad-500 009.
4)Geeta Yadav, W/o Ravinder Singh Yadav, Dwelilking Unit No.17, Sector-A, AWHO Colony, Gautamenclave, Secunderabad-500009.
5)Arun Kumar Choudhary, S/o Late Ramsingh Choudhary, Aged about 58yrs, R/o Flat/ Dwelling Unit No.227, Sector-A, AWHO Colony, Gautam Enclave, Secunderabad-500 009
6)Sumita Yadav, W/o.Sushil Kumar Yadav, Aged about 57yrs, Occ: Housewife, R/o H.No.4/276,G, Flat No.104, Srishti Kalpana Appartments, Parwathi Bagla Road, Tilak Nagar, Kanpur, Uttar Pradesh -208002 ...Defendants

To Geeta Yadav, W/o Ravinder Singh Yadav, Dwelilking Unit No.17, Sector-A, AWHO Colony, Gautamenclave, Secunderabad-500009. ...Defendant No.4

WHEREAS, the above named Plaintiff has filed the above suit OS.No.275 of 2016 for Mandatory Injunction and Recovery amount by way of Damages against the defendant No.1, Mrs.Tulja Chaudhary. Since Mrs.Tulja Chaudhary died, plaintiff has filed I.A.No.17 of 2022 in OS.No.275 of 2016, to bring the legal heirs on record and accordingly they are brought on record. Take Notice that, the above OS.No. 275 of 2016, stands posted to 25-10-2024 for your appearance in the said Court **at 10.30 A.M.** If you fail to appear in the above said Court either in person or through Advocate, the OS.No. 275 of 2016 and suit will be heard and decided Ex-parte.

//BY ORDER OF THE COURT//
I.V.Radhakrishna Murthy,
Advocate,
Flat No-412, Jagadamba Apartments Near Andhra Café, Gandhinagar, Hyderabad-20
Cell:9848884190
COUNSEL FOR THE PLAINTIFF

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | అక్టోబర్ 11, 2024 | www.navatelangana.com



దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఓల్డ్ గ్యాస్ బండి ఫ్రెండ్స్ అసోసియేషన్ సిటీ లైట్ హొటల్ దర్గా గల్లీలో ఆర్గనైజర్ జే .చక్రం ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన జాగారం కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ పాల్గొని దుర్గామాత వద్ద పిల్లలకు బుక్స్ ,పెన్‌లు, స్లేట్స్, బాక్సెస్ పంచారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్, ఎస్ ఆర్ శివ కుమార్, పెరమల చందు, ఆవుల శ్రీనివాస్, నాగరాజ్, విన్ను, బస్తీ వాసులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట్



హైదరాబాద్ రామకృష్ణపురంలో బతుకమ్మను పూలతో పేరుస్తున్న మహిళలు -సిటీబ్యూరో



డా.కొండా నాగేశ్వర్‌కు విజయనందిని పురస్కారం

నవతెలంగాణ-ఓయూ

వివిధ రంగాలలో చేస్తున్న కృషికి గుర్తింపుగా శిఖరం ఆర్ట్స్ అకాడమీ వారు అందజేస్తున్న విజయనందిని పురస్కారం విద్యాపరమైన, సామాజిక విషయాల్లో డాక్టర్ కొండ నాగేశ్వర్‌కు అందజేశారు. ఆయన చేస్తున్న సేవకు గుర్తింపుగా ఈ ఏడాది పురస్కారం ప్రదానం చేశారు. హైదరాబాద్‌లో త్యాగరాయగాన సభలో జరిగిన రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో పూర్వ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి చేతులు మీదుగా డాక్టర్ కొండా నాగేశ్వర్ పురస్కారం అందుకున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ. తమ సంస్థ ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో కృషి చేస్తున్న వ్యక్తులకు, సంస్థలకు విజయనందిని అవార్డుతో సత్కారం చేస్తున్నదని, ఈ ఏడాది ఈ అవార్డుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి ఐదుగురిని ఎంపిక చేసామని, తెలంగాణ నుంచి ఓయూలో వివిధ రకాల సామాజిక కార్యక్రమాలలో ముందుండి పని చేస్తున్న యువ విద్యావేత్త డాక్టర్ కొండా నాగేశ్వర్ ని ఎంపిక చేసినట్టు పేర్కొన్నారు. డాక్టర్ కొండా నాగేశ్వర్ మాట్లాడుతూ. ఈ అవార్డుకు తనను ఎంపిక చేయటం కేవలం సంతోష కరమైన విషయం మాత్రమే కాక, తన బాధ్యతను మరింతగా పెంచిందని తెలిపారు. రానున్న కాలంలో గ్రామీణ, పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మరిన్ని విద్యాపరమైన, సేవాపరమైన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ కొండాను విద్యావేత్తలు, మేధావులు, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు అభినందించారు.



డీఎస్సీ విజేతలకు సత్కారం

నవతెలంగాణ-ఓయూ

డీఎస్సీలో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులకు, గురుకులం డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ టీచర్లకు, పోలీస్ ఎస్ఐ ఫలితాలలో ఉద్యోగాలు సాధించిన విజేతలు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ విద్యార్థులు కావడం గర్వ కారణం అని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గదరాజు చందు అన్నారు. తెలుగు శాఖ విద్యార్థులు భారీ ప్రభంజనం సృష్టించి ఉద్యోగాలు సాధించిన సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఎదుట వారిని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ. ఇంకా మునుముందు మంచి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని ప్రస్తుతం చదువుతున్న పీజీ విద్యార్థులు ఈ విజేతలను ఆదర్శంగా తీసుకొని వారు కూడా ఈ బాటలో నడవాలని ఆశిస్తున్నట్టు తెలియజేశారు.

ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

- ఓయూ పూర్వ విద్యార్థి డా.మౌలాలి దాసరి ఘనత
- ఓయూ నుంచి రెండు డాక్టరేట్స్



నవతెలంగాణ-ఓయూ

నాగర్ కర్నూలు జిల్లాలోని బల్మూర్ మండలంలో కొండనాగుల గ్రామానికి చెందిన మౌలాలి దాసరి మొదటగా గురుకులలో టీజీటీ హిందీ ప్రభుత్వ ఉగ్యం సాధించి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల (బాలురు) అంబటిపల్లిలో విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే రెండు నెలల్లోనే మరో ప్రభుత్వ ఉద్యోగం.. డీఎస్సీలో లాంగ్వేజ్ పండిట్ హిందీ సాధించాడు. అలాగే టీజీపీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో మరో ఉద్యోగం కోసం సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకొని జాబ్ కోసం ఎదురుచూస్తున్నాడు. తెలంగాణ వచ్చిన తర్వాత ఓయూలో పీహెచ్డీలో రెండు డాక్టరేట్స్ కూడా ఆయన సాధించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో జాబ్స్ నోటిఫికేషన్ ఇవ్వక తనలాంటి నిరుద్యోగులకు నిరాశ మిగిల్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం మారడం వల్ల ఒకే సంవత్సరం వివిధ నోటిఫికేషన్స్ రావడం, ఒకే సారి రెండు ఉద్యోగాలు సాధించడం పట్ల అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు.



బ్రాండ్ వాల్యూ కాపాడుకోవడం అందరికీ సాధ్యం కాదు

ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ...

నవతెలంగాణ-బంజారాహిల్స్

55 సంవత్సరాల కన్యాకాపరమేశ్వరి సిల్క్ స్టోర్ 1969 లో గుంటూరులో ప్రారంభించి ఇప్పటికీ ఆ బ్రాండ్ వాల్యూ కాపాడుకోవడం చాలా గొప్ప విషయమనిఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. బ్రాండ్ వాల్యూ కాపాడుకోవడం అందరికీ సాధ్యం కాదన్నారు. గురువారం జూబ్లీహిల్స్‌లో ఏచూరి సత్యనారాయణ ఆశీస్సులతో రెండు తెలు గు రాష్ట్రాల ప్రజలకు పట్టు వస్త్రాల ప్రపంచాన్ని అందిస్తున్న వారాహి సిల్క్స్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై సినీనటి మీనాక్షి చౌదరి, వారాహి సిల్క్స్ ఛైర్మెన్‌లు ఏచురి స్పందన, ఏచురి మణిదీప్‌లతో కలిసి ప్రారంభించారు.

అనంతరం వారు మాట్లాడుతూ చీరల్లో రారాణి అయిన కంజీవరం పట్టు సిల్క్స్ స్టోర్‌ను మహిళలకు నచ్చే బనారస్ బందిని, ఉప్పాడ లాంటి చాలా రకాల వస్త్ర ప్రపంచాన్ని జూబ్లీహిల్స్‌లోని రోడ్ నెంబర్ 36 లో ఏర్పాటు చేయడం గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా అద్భుతమైన ఆఫర్లు కస్టమర్స్ కోసం అందుబాటులో ఉన్నాయ ని చెప్పారు. ప్రతి రూ.25,000 కొనుగోలు పై 0.500 గ్రాముల గోల్డ్ కాయిన్, రూ.50 వేల కొనుగోలుపై 1 గ్రాము బంగారు కాయిన్, ఒక లక్ష కొనుగోలు పై రూ. 2 గ్రాముల గోల్డ్ కాయిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మును పెన్నడు లేని విధంగా చాలా రకాల వెరైటీ వస్త్రాలను కొనుగోలు చేసుకునేందుకు అందరికి అందుబాటు ధరలో ఉన్నాయని అన్నారు. ఇదే తమ ఆహ్వానంగా భావించి అందరూ రాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారాహి స్టోర్ మేనేజర్లు, సూపర్వైజర్లు,సేల్స్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









నగరంలో బతుకమ్మ సంబరాలు



కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీస్‌లను క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు యూజీసీ పే స్కేల్స్ అమలు చేస్తూ తద్వారా వారి సర్వీస్‌లను క్రమబద్ధీకరించాలని కోరుతూ యూజీసీ ఛైర్మెన్ ప్రొ. మామిడాల జగదీష్ కుమార్‌ను, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మెన్ ప్రొ. ఆర్. లింబాద్రి సమక్షంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ రాష్ట్ర నాయకులు డా.ఈ. ఉపేందర్, డా. సనత్ లు మాట్లాడుతూ 15 సంవత్సరాలకు పైగా విశ్వవిద్యాలయాలను నమ్ముకుని బోధన, పరిశోధనలపై ఉన్న ఆసక్తి మేరకు విశ్వవిద్యాలయలలో కాంట్రాక్టు అధ్యాపకులుగా 1445 మంది పనిచేస్తున్నామని తెలిపారు. యూజీసీ నిబంధనల ప్రకారం వీరికి అన్ని విద్య అర్హతలు ఉండి అంతర్జాతీయ, జాతీయ స్థాయిలలో గుర్తింపు ఉన్న మ్యాగ్జిన్స్ లో వ్యాసాలు ప్రచురితం అయినప్పటికీ వారికి యూజీసీ పే స్కేల్స్ అమలు చేయకపోవడం అత్యంత శోచనీయమన్నారు. విశ్వవిద్యాలయాలలో తాము చేస్తున్న విద్యా బోధనకు సరైన గుర్తింపు లేని లేకుండా పోయిందని, ఏండ్ల తరబడి అనేక విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పినప్పటికీ తాము నిర్లక్ష్యానికి గురవుతున్నామని కులం కుశంగా వివరించి ఈ సమస్యకు పరిష్కారం చూపే వైపుగా యూజీసీ నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందించాలనికోరినట్టు తెలిపారు. అంతేగా కుండ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 విశ్వవిద్యాలయాలు కేవలం కాంట్రాక్ట్ అధ్యాపకుల చేత నిర్వహిస్తున్నారని, బోధన పరిశోధనలు మాత్రమే కాకుండా అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలను తీసుకొని యూనివర్సిటీల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నప్పటికీ చాలీచాలని వేతనాలతో తమ జీవితం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ యూనివర్సిటీలు పటిష్టం కావాలంటే తప్పకుండాకాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల సర్వీసులను క్రమబద్ధీకరిస్తూ తక్షణమే యూజీసీ పే స్కేల్స్ ను అమలుపరిచే విధంగా కృషి చేయాలని కోరారు.

ప్రొఫెసర్ మామిడాల జగదీష్ కుమార్ స్పందిస్తూ యూనివర్సిటీ కాంటాక్ట్ టెస్టింగ్ ప్రొఫెసర్‌కు యూజీసీ పే స్కేల్స్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకుంటే తప్పకుండా యూజీసీ నుంచి ఎటువంటి ఆటంకాలు లేకుండా సహకరిస్తామని,యూజీసీ నియమ నిబంధనలు ప్రకారం పే స్కేల్స్ అమలు చేసుకోవచ్చని తెలిపారు. యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలపై సాను కూలంగా స్పందించిన యూజీసీ ఛైర్మెన్‌కు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ సనత్, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ యాదయ్య, డాక్టర్ కృష్ణ, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ అనురాధ, డాక్టర్ రవి కిరణ్, పాల్గొన్నారు.

నాగార్జున నగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

నాగార్జున నగర్ కాలనీలోని విద్యా టవర్స్‌లో మహిళల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ పద్మరాజు, కొమ్మనాపల్లి గణపతి రావు, అచ్యుత రాంప్రసాద్, పాల్గొని మహిళలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో వేముల దుర్గ, ఇందిరా, సరస్వతి ,రజిత, నిర్మల, సుధా, లలిత స్థానిక మహిళలు భారీగా పాల్గొనివేడుకలను ఘనంగా నిర్వహించారు.

పనులు పూర్తి చేయండి..

- అలకుంట హరి



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్‌లోని బూడిది గడ్డలో గడిచిన మూడు సంవత్సరాల క్రితం డ్రయినేజీ పైపులైన్లు వేశారు కానీ ఇంతవరకు రెస్టరేషన్ చేయకుండా వదిలేయడం వలన బూడిది గడ్డ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ యూత్ వింగ్ హైదరాబాద్ అధ్యక్షుడు అలకుంట హరి అన్నారు. గురువారం ఆయన దృష్టికి స్థానికులు తీసుకు రావడంతో బూడిది గడ్డ ప్రాంతంలో పర్యటించారు. జలమండలికి సంబంధించిన డ్రయినేజీ పైపులైన్ల వేసినారు కాబట్టి దానికి సంబంధించిన సెక్షన్ ఆఫీసర్ యోగేష్‌ను పిలిపించి ఈ సీసీ ప్యాచ్ వెంటనే పూర్తి చేయాలని, దుర్గామాతను నిమజ్జనం చేసేందుకు వీలుగా ఆ గుంతలను పూడ్చాల్సిందిగా కోరారు. అలాగే బూడిది గడ్డలో రెగ్యులర్‌గా శానిటేషన్‌కు సంబంధించిన సిబ్బంది రావడంలేదని హరి దృష్టికి తీసుకువచ్చారు. శానిటేషన్ జవాన్‌ను పిలిపించి రెగ్యులర్‌గా వర్కర్స్ పనిచేసే విధంగా చూడాలని, కొంతమంది స్థానికులు ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పద్మారావు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను తీర్చే విధంగా చర్యలు తీసుకుంటామని హరి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు బలరాం,దేవన్నహరి స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ప్రాణాలకు తెగించి దొంగను పట్టుకున్న యువకులు

- పశంసా పత్రం అందిం చిన వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్



పశంసపత్రం అందుకుంటున్న ఇద్దరు యువకులు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మధురనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సారథి స్టూడియోస్ దగ్గర మహిళ మెడలో గొలుసు దొంగతనం చేసి పారిపోతున్న దొంగను ఇద్దరు యువకులు ప్రాణాలకు తెగించి చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారిని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ అభినందించి ప్రశంసా పత్రం అందించారు. మధుర నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 8న నో యువతి ఆఫీస్‌కు నడుచుకుంటూ డ్యూటీ కి వెళ్తున్నది. ఈ క్రమంలో తమిళనాడుకు చెందిన నితిన్ 22 వెనుక నుండి వచ్చి ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కొని పారిపోబోయాడు. అయితే సమీపంలో ఉన్న ఇద్దరు యువకులు కె. శివ, ఏ .తేజ వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ధైర్య సాహసాలతో చాకచక్యంగా దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మధుర నగర్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరిపి దొంగను జైలుకు తరలించారు. విషయం తెలుసుకున్న వెస్ట్ జోన్ డీసీపీ.. ఇద్దరు యువకులను గురువారం డీసీపీ కార్యాలయంలో అభినందించి ప్రశంసా పత్రాలను అందించారు. అడిషనల్ డీసీఎ హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-బేగంపేట

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం రాంగోపాల్ పేట, బన్సీలాల్ పేట డివిజన్ లలో నిర్వహించిన పూజలలో పాల్గొన్నారు. రాంగోపాల్ పేట డివిజన్ లోని కళాసిగూడ లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహకులు ఆయనను సన్మానించారు. మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, కిరణ్మయి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, విజయ్ తదితరులు ఉన్నారు.

బన్సీలాల్ పేట డివిజన్ లోని అరుణ్ జ్యోతి కాలనీ, మెట్ల బావి వద్ద గల ఎర్ర పోచమ్మ దేవాలయం, డీ క్లాస్, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం, న్యూ బోయిగూడలోని ఉప్పలమ్మ దేవాలయం, ఐడీహెచ్ కాలనీలోని పార్థివాడ, హమాలీ బస్తీలలో అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఎమ్మెల్యేను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. పూజలలో కార్పొరేటర్ కుర్మ హేమలత, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్, కుమార్ యాదవ్, వినోద్, గజ్జెల శ్రీనివాస్, దుర్గ, కౌసల్య తదితరులు ఉన్నారు.

మెడికల్ అధికారులతో కార్పొరేటర్ ప్రత్యేక సమావేశం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బోరబండలోని పీ.హెచ్.సి సెంటర్, బస్తీ దవాఖానాలకు సంబంధించిన మెడికల్ ఆఫీసర్స్‌తో, ఎస్‌ఆర్‌ఆర్ పురం సైట్ -2 లోని తన క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్ బాబా పసివుద్దీన్ గురువారం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బస్తీ దవాఖానాలలో ఎధైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బస్తీ దవాఖానాలో ప్రజలకు అవగాహన కల్పించి చికిత్స చేయలని, డాక్టర్లుగా చెప్పుకుంటూ నకిలీ అర్.ఎం.పి. డాక్టర్లు క్లినిక్ లు నడుపుతున్నారని, వారి వద్దకు వెళ్లకుండా చేసి బస్తీ దవాఖానాలో మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మమత, ప్రియాంక, అనురాగ, సుభాన్ , దివ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఎదుగుదల వెనుక రమాబాయి కృషి



- ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల.లక్ష్మి నారాయణ
- ఓయూలో రమాబాయి భీమ్ రావు

డిజిటల్ కాన్ఫిరెన్స్ హాల్ ప్రారంభం

నవతెలంగాణ-ఓయూ

డా.బి.ఆర్.అంబేద్కర్ ఎదుగుదల వెనుక రమాబాయి విశేష కృషి దాగిఉందని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల.లక్ష్మి నారాయణ అన్నారు. ఓయూ సీఎఫ్ఆర్‌డీ కార్యాలయంలో గురువారం నూతనంగా షాదన్ ఎడ్యుకేషన్ సొసైటీ, డాక్టర్ వి ఆర్ కె ఎడ్యుకేషన్ సొసైటీ తో పాటుగా కొంత మంది ఓయు ప్రొఫెసర్స్ ఆర్థిక సాకారంతో నూతనంగా ఆధునిక టెక్నాలజీ హంగులతో నిర్మాణం చేసిన రమాబాయి భీమ్రావు అంబేద్కర్ డిజిటల్ కాన్ఫరెన్స్ హాల్‌ను ఓయూ రిజిస్ట్రార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మెట్ట మెదటి సారిగా రమాబాయి పేరుమీద అన్ని టెక్నాలజీలను జోడించి నిర్మించిన డిజిటల్ కాన్ఫరెన్స్ హాల్ ఇది అన్నారు. గతంలో మొదటిసారి అంబేద్కర్ కు గౌరవ డాక్టరేట్ ఓయూ ఇచ్చిందని, ఇప్పుడు రమాబాయి పేరుమీద కాన్ఫిరెన్స్ హాల్ కూడా ఓయూలో నిర్మాణం చేయడం హర్షణీయం అన్నారు. ఈ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో సెమినర్స్, సదస్సులు, చర్చ గోష్టి , కాన్ఫరెన్స్‌లు, వర్క్‌షాప్స్ , శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు చెప్పారు. అన్ని అధునాతన హంగులతో నిర్మాణం చేసినట్టు ప్రొ.లక్ష్మీ నారాయణ చెప్పారు. కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొ. రెడ్యా నాయక్ , ప్రొ. పెరుమాళ్ళ నవీన్ కుమార్ , ప్రొ. శ్రీ నగేష్ , చీఫ్ ఇంజినీర్ రాధిక, డెరైక్టర్ ప్రొ.సందీప్త బూర్గుల,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ నరసిం హులు సాకే , రగుపతి ,ఫ్యాబ్రిక్‌తో పాటుగా ఆర్థిక చేయూతను ఇచ్చిన ఇలి యాస్ రహమాన్, హఖీల్ హమ్మద్‌లు ఆచార్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ కోర్టులో మహిళల ఆటాపాట



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేవి శరన్నవరాత్రులలో భాగంగా సికింద్రాబాద్ కోర్టులో సిబ్బందితోపాటు మహిళా ఉద్యోగులు నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలలో భాగంగా రకరకాల పూల మొక్కలను పేర్చి పాట పాడుతూ ఆడి పాడారు. దీనితో ప్రాంగణమంతా బతుకమ్మ పాటలతో సందడి నెలకొంది. కొంతమంది మహిళా న్యాయవాదుల సైతం కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ప్రతి ఏటా మహిళా ఉద్యోగులు ఇదేవిధంగా బతుకమ్మకు రకరకాల పూలని అమర్చి ఆడి పాడుతారు. ఎంతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని మహిళలను అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులతో పాటు మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కాన్పు తర్వాత...

ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. అయితే సిజేరియన్ తర్వాత కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ఆ తర్వాత కూడా దీర్ఘకాలంలో పలు అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఉంటాయని కొంతమంది భావిస్తుంటారు. కానీ కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

విశ్రాంతిని మించింది లేదు!

సిజేరియన్ తర్వాత తల్లులు ఎంత విశ్రాంతి తీసుకుంటే అంత త్వరగా కోలుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కుట్లపై ఒత్తిడి పడకుండా అవి త్వరగా మానిపోవడానికి ఇది దోహదం చేస్తుందట! కాబట్టి తల్లైన తొలినాళ్లలో నిద్రలేమిని, ఒత్తిడిని జయించాలంటే ఇతర పనులు పక్కన పెట్టి పాపాయి నిద్రపోయినప్పుడే తల్లులూ నిద్రకు ఉపక్రమించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇలా ఈ సమయంలో ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో నడుంనొప్పి సమస్య కూడా రాకుండా జాగ్రత్తపడొచ్చట!

పాలిస్తే కోలుకుంటారు!

ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడం దగ్గర్నుంచి కుట్లు త్వరగా మానిపోవడానికి, తిరిగి సౌందర్యాన్ని పెంపొందించుకోవడానికి, వెంటనే మళ్లీ గర్భం



ధరించకుండా ఉండడానికి.. ఇలా ఎలా చూసినా బ్రెస్ట్‌ఫీడింగ్ బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. అయితే పిల్లలకు పాలిచ్చే క్రమంలో తల్లులు కూర్చునే పొజిషన్ కూడా ఇక్కడ కీలకమే అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా ముందుకి, వెనక్కి వంగిపోకుండా నిటారుగా కూర్చొని చిన్నారికి పాలివ్వాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల సిజేరియన్ కారణంగా దీర్ఘకాలంలో నడుంనొప్పి రాకుండా జాగ్రత్తపడొచ్చు!

పోషకాహారం కావాల్సిందే!

సిజేరియన్ తర్వాత ఇది తినకూడదు, అది తాగకూడదు.. అన్న నియమనిబంధనలు ఇప్పటికీ చాలా ఇళ్లలో ఉండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే పాలిచ్చే తల్లులకు ఎలాంటి పత్యాలూ అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. గర్భిణిగా ఉన్న సమయంలో సంపూర్ణ పోషకాలు లభించే పదార్థాలన్నీ ఎలాగైతే తీసుకుంటారో ప్రసవానంతరం కూడా అవే ఆహార నియమాలు పాటించాలని, తద్వారా సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే పాలు ఎక్కువగా ఉత్పత్తి కావడం కోసం ఆకుకూరలు, వెల్లుల్లి, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం, ఓట్‌మీల్, సోంపు.. వంటివన్నీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ముఖ్యం. ఇక సిజేరియన్ కారణంగా శరీరం కోల్పోయిన నీటి స్థాయుల్ని తిరిగి భర్తీ చేసుకోవడానికి, పాల ఉత్పత్తికి బాలింతలు రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగడం మంచిదట!

బహుముఖ కళల్లో రాణించే మహిళలు చాలా అరుదుగా ఉంటారు. కుటుంబం, పిల్లల బాధ్యతల్లో చాలా వరకు ఏదో ఒక రంగానికే పరిమితమ వుతుంటారు. అయితే దీప అలా కాదు. అన్ని రంగాల్లోనూ తన సత్తాను చాటుతున్నారు. ఇటు చదువు, అటు సంగీత సాహిత్యాల్లో తన చిన్నారి కవల పిల్లల్ని చూసుకుంటూనే ముందుకు దూసుకుపోతున్నారు. ఆకాశవాణిలో ఆర్.జెగా రాణిస్తూనే నిదానం కవిగానూ పేరుతెచ్చుకున్నారు. ఇలా ఆల్ రౌండర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

ఆల్ రౌండర్ ఆర్‌జె దీప

దీప హైదరాబాద్‌లోని జంగమ్‌మెట్‌లో పుట్టి పెరిగారు. తండ్రి ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.ఆర్.వెంకటేశం, ఉస్మానియా యూనివర్శిటీలో ఆచార్యులుగా పనిచేశారు. తల్లి లలిత తన ఆరుగురు ఆడపిల్లలను అత్యున్నతంగా తీర్చిదిద్దారు. చదువుతో పాటు వారంతా ఏదో ఒక కళారంగంలో రాణించేందుకు ఎంతో ప్రోత్సహించారు. ఏడవ తరగతిలో దీప అన్నాజీరావు వద్ద సంగీతం నేర్చుకున్నారు. బడిలో విద్యార్థినిగా అనేక బహుమతులు అందుకున్నారు. ఇక ఇంజనీరింగ్ చదివేటప్పుడు కూడా పాటల్లో ఎన్నో బహుమతులు పొందారు. ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో పి.హెచ్.డి.చేయడంలో భర్త వేణుగోపాల్ ఆమెకు ఎంతో సహకరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి హెచ్‌ఓడీ వరకు ఎదిగిన ఆమె ప్రస్తుతం ఆర్.జెగా కొనసాగుతున్నారు.

విభిన్న కళల్లో...

కళారంగంపై ఉన్న అభిరుచితో 2007లోనే ఆకాశవాణితో కలిసి పని చయడం మొదలుపెట్టారు. అక్కడ యువవాణి కార్యక్రమంతో తన ప్రయాణం కొనసాగించారు. తర్వాత జ్ఞానవాణి అనే కార్యక్రమం కూడా చేశారు. ఆకాశవాణిలో యువవాణితో ఆరంభమై నేడు ఎఫ్.ఎం.రేడియో జాకీగా 16 ఏండ్లుగా కొనసాగడ మంటే చెప్పుకోదగ్గ విశేషం. అలాగే ఫ్రీలాన్స్ యాంకర్‌గా, బుక్ రిలీజ్ ఫంక్షన్స్‌లో, ఫ్యామిలీ కౌన్సిలర్‌గా, మోటి వేషన్ స్పీకర్‌గా, పలు విద్యా సంస్థల్లో ఆన్లైన్, ఆఫ్లైన్ పద్ధతుల్లో జనాల్లో చైతన్యం తెస్తున్నారు. బెస్ట్ ఆర్.జె. అవార్డులు, బెస్ట్ టీచర్ అవార్డులు సైతం అందుకున్న దీప కవిత్వం కూడా రాస్తున్నారు. ఆమె కవితలు వివిధ పత్రికల్లో అచ్చయ్యాయి. డిప్లొమా లెవల్ బేసిక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పుస్తకం రాయటంతో పాటు చాలా పుస్తకాల్లో చాప్టర్స్ కూడా రాశారు.







రేడియో జాకీగా ప్రయాణం

దీప రేడియో జాకీగా ఎంతో మంది అంతరంగాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా ఎంతోమంది డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు, మాటల రచయితలు, మ్యూజిక్ డైరెక్టర్లు, పాటల రచయితలు, సాహితీవేత్తలు, సంఘసంస్కర్తలు, సామాజికవేత్తలు, సింగర్లు, డాన్సర్లు, యాక్టర్లు, విద్యాసంస్థల అధినేతలు, రకరకాల విభాగాలకు సంబంధించిన డాక్టర్లు ఇంతమందిని కలిసి వాళ్ల అనుభవాలను ప్రపంచానికి పరిచయం చేసి, తనూ ఎంతో స్ఫూర్తి పొందారు. వీరిలో కొందరి జీవితాల్లోని సంఘటనలు ఆమెను కదిలించాయి. 'మనం ఎలా కనబడుతున్నాం, ఎలా వినపడుతున్నాం అన్నది కాదు. వ్యక్తిగా సమాజానికి మనం ఏం చేస్తున్నాం అనేది ముఖ్యం. మన వల్ల సమాజంలో మంచి జరగకపోయినా పర్వాలేదు, మంచి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులుగా మసులుకుంటే బాగుంటుంది అనేదాన్ని నేను నమ్ముతాను. దాన్నే ఓ వ్యక్తిగా నేను ఆచరిస్తాను. మంచిని మన పెదవుల ద్వారా పదిమందికి పంచుదాం, చెడుకి చెవిని దూరంగా ఉంచుదాం' అంటారు దీప.

బాధ బయటకు కనబడకుండా...

రేడియో జాకీ అనగానే ఏముంది వాళ్ళు ఏదో ఒకటి మాట్లాడేస్తూ ఉంటారు, మనం వింటాం అని అనుకుంటారు చాలా మంది. కానీ ఈ వృత్తిలో ప్రెజెన్స్ ఆఫ్ మైండ్ అన్నది చాలా చాలా ఇంపార్టెంట్. కొన్ని సందర్భాల్లో మనం ఊహించని సంఘటనలు మనకు ఎదురవుతూ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో టెక్నికల్ ఇష్యూస్ వస్తూ ఉంటాయి. సిస్టమ్స్ పని చేయకపోవడం లాంటివి, సడన్‌గా అప్పటికప్పుడు ఏదో ఒక ఇంపార్టెన్స్ ప్రోగ్రాం వచ్చినప్పుడు, ముఖ్యంగా కాలర్స్‌తో సంభాషించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాల్సి వస్తుంది. మరీ ఇబ్బంది పడాల్సిన విషయం ఏమిటంటే మా ఆరోగ్యం బాలేకున్నా లేదా ఇంట్లో ఏదైనా బాధాకర సంఘటన జరిగినా, పర్సనల్ లైఫ్‌లో సమస్యలు ఉన్నా, పై అధికారుల వల్ల ఇబ్బందులకు గురవుతున్న ఏవేవీ మా గొంతులో వినిపించకూడదు. ఆ బాధలన్నీ దిగమింగి ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ప్రేక్షకులతో మాట్లాడా ల్సిందే. ఇలాంటి సంఘటనలు నా ఆర్.జె ప్రయాణంలో ఎన్నో వచ్చాయి. ఏం జరిగినా సరే ప్రజలను ఎంటర్టైన్ చేయగలిగే శక్తి మన లోపల ఉండాలి. ఒక్క మాటలో చెప్పాలంటే క్రియేటివ్ స్కిల్స్ అనేవి చాలా ఇంపార్టెంట్. ప్రతి సవాల్‌ని చిరునవ్వుతో ఎదుర్కొని కష్టపడి ఈ ప్రయాణంలో కొనసాగుతున్నం దుకు నాకు చాలా సంతోషంగా ఉంది' అంటూ ఆమె తన మాటలు ముగించారు.

- అచ్యుతుని రాజ్యశ్రీ



ప్రజా గొంతుకగా పనిచేస్తా

(మొదటిపేజీ తరువాయి)

రకాల గురుకుల ఉపాధ్యాయ సంఘాలు మైనార్టీ, ట్రైబల్, బీసీ, సోషల్ వెల్ఫేర్ సంఘాల నాయకులు అలుగుబెల్లి నర్సిరెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్షులు రాములు, రాష్ట్ర కార్యదర్శులు ఈ నాగమణి, రాజశేఖర్ రెడ్డి, మోడల్ స్కూల్ రాష్ట్ర కన్వీనర్ కొండయ్య, మైనార్టీ గురుకులాల రాష్ట్ర కన్వీనర్ రాంబాబు, బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ జనరల్ సొసైటీ గురుకుల జిల్లా బాధ్యులు, పాలిటెక్నిక్ కళాశాల సంఘం బాధ్యులు, టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పండుగవేళ పస్తులే..!

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నారు.

ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు : గోపాల్‌నాయక్, టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

నెల నెలా క్రమం తప్పకుండా వేతనాలు వస్తేనే ఉపాధ్యాయ కుటుంబాల జీవనం సాఫీగా సాగుతుంది. ఏ ఒక్క నెల జీతం వెనకాముందు అయినా ఉపాధ్యాయుల జీవనచక్రం ఆగిపోయినట్టే అవుతుంది. జులై నెలలో రావాల్సిన వేతనం సాంకేతిక సమస్యలతో పెండింగ్‌లో ఉండటంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే వేతనం చెల్లించాలి.

ఈ- కుబేరులో పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి : వెంకటప్ప, టీఎస్ యూటీఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి

రంగారెడ్డి జిల్లాలో పదోన్నతులు, బదిలీలు పొందిన ఉపాధ్యాయుల జులై వేతనం ఈ-కుబేరులో పెండింగ్‌లో ఉంది. ఉపాధ్యాయులు నెలసరి చెల్లించాల్సిన పిల్లల స్కూల్ ఫీజులు, ఈఎమ్ఐలకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాలు దృష్టిలో పెట్టుకుని వేతనాలు చెల్లించాలి.

మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పాలని తన లీగల్ నోటీసులలో పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీస్ గడువు తీరిన నేపథ్యంలో చట్ట ప్రకారం సురేఖపై కేటీఆర్ కేసు నమోదు చేశారు.మంత్రి కొండా సురేఖ గతంలో కూడా అసత్య ఆరోపణలు, అడ్డగోలు వ్యాఖ్యలు చేసినప్పుడు భారత ఎన్నికల సంఘం ఆమెకు చివాట్లు పెట్టి, మొట్టికాయలు వేసిన విషయాన్ని కేటీఆర్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయపరమైన వ్యాఖ్యలు మాత్రమే కావనీ, తన పరువుకు భంగం కలిగించేలా ఉద్దేశపూర్వకంగా, ప్రణాళిక బద్ధంగా చేసిన కుట్రగా చూడాలని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సురేఖ చేసిన వ్యాఖ్యలను, వాటి వెనుక ఉన్న నేరపూరిత దురుద్దేశాలను పరిగణనలోకి తీసుకుని, ఆమెకు చట్ట ప్రకారం శిక్ష వేయాలని కేటీఆర్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సురేఖ గతంలో చేసిన వ్యాఖ్యల చరిత్రను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. త్వరలోనే వీటితోపాటు పరువు నష్టం తాలూకు సివిల్ దావాను కూడా కేటీఆర్ నమోదు చేసే అవకాశం ఉన్నది.

సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు :కేటీఆర్

రాష్ట్రంలోని మహిళలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని తెలిపారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుతమైన పండుగని చెప్పారు. దేశంలోనే ఎక్కడా లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తు చేసుకున్నారు. చిన్నా పెద్దా అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

ఎన్సీ ఎల్పీ నేతగా ఒమర్ ఏకగ్రీవం

శ్రీనగర్: నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) లెజిస్లేచర్ పార్టీ నేతగా ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నవాయ్ సుబహ్ పార్టీ కార్యాలయంలో గురువారం గుఫ్వారా బిజ్‌బెహార్ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే బషీర్ వీరే ఈ విషయాన్ని వెల్లడించారు. ఒమర్ అబ్దుల్లాను సీఎం పదవికి ఎన్నుకోవడం తమకు ఎమోషనల్ మూమెంట్ అని మరో నేత సల్మాన్ సాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటామన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు బలమైన, శక్తివంతమైన నాయకత్వం అవసరమని.. ఒమర్ అబ్దుల్లా కంటే గొప్పవారు ఎవరూ ఉండరని తాననుకోవడం లేదని హస్నైన్ మసూది పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్టికల్ 370 పునరుద్ధరణకు కృషి చేస్తామన్నారు. ఎన్సీ తమ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేస్తామన్నారు. ఫరూక్ అహ్మద్ షా మాట్లాడుతూ ప్రజలు నేషనల్ కాన్ఫరెన్స్‌పై విశ్వాసం చూపించారన్నారు. 2019 ఆగస్టులో తొలగించిన హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై దృష్టి పెడతామని జావేద్ బేగ్ పేర్కొన్నారు.

ఎన్సీకి స్వతంత్రుల మద్దతు

జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచిన నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ)కి నలుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతిచ్చారు. దీంతో ఈ పార్టీ జమ్మూకాశ్మీర్‌లో మెజారిటీ పార్టీగా రాణించింది. బ్లాక్‌లో భాగమైన కాంగ్రెస్ పార్టీపై ఆధారపడకుండా సొంత బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థాయికి చేరింది. 90 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఎన్సీ 42 సీట్లు, బ్లాక్‌లో భాగమైన కాంగ్రెస్ పార్టీ 6 సీట్లు గెలుచుకున్నాయి. దీంతో కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటుకు ఒమర్ అబ్దుల్లా సన్నద్ధమయ్యారు. కాగా, స్వతంత్ర ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్యారే లాల్ శర్మ, సతీష్ శర్మ, చౌదరి మహ్మద్ అక్రమ్, డాక్టర్ రామేశ్వర్ సింగ్ తాజాగా ఎన్సీకి తమ మద్దతు ప్రకటించారు. దీంతో అసెంబ్లీలో మెజారిటీ మార్క్ అయిన 46 స్థానాలకు ఎన్సీ బలం పెరిగింది.

ఈ నేపథ్యంలో కేవలం ఆరు స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సభ్యుల సపోర్ట్ లేకుండానే ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్సీకి వీలుంది. బీజేపీ 29 సీట్లు గెలుచుకున్నది. ముగ్గురు స్వతంత్రుల మద్దతుతో ఆ పార్టీ సంఖ్యా బలం 32కు చేరింది. అయితే మెహబూబా ముఫ్తీ నేతృత్వంలోని పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పీడీపీ) ఈ ఎన్నికల్లో కుప్పకూలింది. 2014లో 28 స్థానాలు గెలిచిన ఆ పార్టీ ఈసారి దారుణంగా మూడు సీట్లలో మాత్రమే గెలిచింది. దీంతో జమ్మూకాశ్మీర్‌లో హంగ్ ఏర్పడితే కింగ్‌మేకర్ కావాలని భావించిన మెహబూబా ముఫ్తీ ఆశలు ఆవిరయ్యాయి.

అమ్మకానికి డేటా

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. కొందరు పాలసీదారుల సమాచారాన్ని హ్యాకర్ శాంపిల్‌గా ప్రదర్శించాడు కూడా. సమాచారాన్ని విక్రయించేందుకు ఓ ఛాట్‌బాట్‌ను ఏర్పాటు చేశాడు. మొత్తం సమాచారాన్ని గంపగుత్తగా లక్షన్నర డాలర్లకు అమ్మేస్తానని బేరం పెట్టాడు.

ఆ వివరాలు వాస్తవమే

పార్కర్‌కు హ్యాకర్ అందించిన పాలసీదారుల సమాచారం వాస్తవమా కాదా అని తెలుసుకునేందుకు 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక వారిలో కొందరిని సంప్రదించింది. వీరిలో ప్రభుత్వ అధికారులు కూడా ఉన్నారు. వారంతా ఆ వివరాలు వాస్తవమైనవేనని ధృవీకరించారు. ఓ సంస్థకు చెందిన ఐటీ బృందంలో పనిచేస్తున్న వెంకటరాఘవన్ ఈ ఉదంతంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'మేము మా వ్యక్తిగత సమాచారాన్ని స్నేహితులతో కూడా పంచుకోము. కానీ ఈ కంపెనీపై నమ్మకం ఉంచి ఇచ్చాము. నా గుర్తింపును రుణ మోసం కోసమో లేదా ఇతర క్రిమినల్ చర్యల కోసమో దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. దీనిపై కంపెనీ తక్షణమే స్పందించి, ఆ వెబ్‌సైట్లను బ్లాక్ చేసే ప్రయత్నం చేయాలి. అత్యవసర బృందాలను రంగంలోకి దింపి పబ్లిక్ డొమైన్ నుండి ఆ డేటాను తీసుకోవాలి. ఎందుకంటే వ్యక్తులుగా ఎవరూ ఈ పని చేయలేరు' అని ఆయన చెప్పారు.

స్టార్ హెల్త్ ఏమన్నదంటే...

ఈ ఉదంతంపై స్టార్ హెల్త్ స్పందించింది. కొంత సమాచారం సేకరించి ఉండవచ్చునని అంటూ దీనిపై కూలంకషంగా, క్షుణ్ణంగా ఫోరెన్సిక్ దర్యాప్తు జరుపుతున్నామని తెలిపింది. విచారణకు స్వతంత్ర సైబర్ సెక్యూరిటీ నిపుణులు నేతృత్వం వహిస్తున్నారని చెప్పింది. జరిగిన మోసాన్ని ఇన్స్యూరెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ రెగ్యులేటరీ అధికారుల దృష్టికి తీసికెళ్లామని తెలియజేసింది. కాగా స్టార్ హెల్త్ సంస్థ తన సీఐఎస్ఓని వెనకేసుకొచ్చింది. విచారణలో ఆయన సహకరిస్తున్నారని, ఆయన తప్పు చేసినట్లు ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ధారణకు రాలేదని చెప్పింది. తన పాలసీదారుల సమాచారాన్ని ప్రచురించకుండా, అందించకుండా మెసేజింగ్ ప్లాట్‌ఫారం టెలిగ్రామ్‌ను, ఐటీ మేనేజ్‌మెంట్ సర్వీస్ కంపెనీ క్లౌడ్‌ఫేర్‌ను నిరోధించాలంటూ స్టార్ హెల్త్ కంపెనీ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ వేసింది.

కొండా సురేఖకు కోర్టు నోటీసులు

23కు విచారణ వాయిదా

నాగచైతన్య-సమంత విడాకులపై వ్యాఖ్యల నేపథ్యంలో

హైదరాబాద్: తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన న్యాయస్థానం మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేసింది. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారమే రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్టను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

జమిలీకి నో

(మొదటిపేజీ తరువాయి)

'ఒకే దేశం, ఒకే ఎన్నికలు' అమలును కేంద్రం ఉపసంహరించుకోవాలని అసెంబ్లీ తీర్మానంతో ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను కూడా నిర్వహించాలన్న అత్యున్నత స్థాయి కమిటీ సూచన దేశ వైవిధ్యానికి తావు లేకుండా చేస్తుందని తీర్మానం ప్రవేశపెడుతూ మంత్రి ఎంబి రాజేష్ పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల నాటికి ఐదేండ్లు పూర్తికాని శాసనసభల కాలపరిమితిని తగ్గించాలని అత్యున్నత కమిటీ ప్రతిపాదించిందని, ఇది రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను, ఎన్నుకున్న ప్రజలను అవమానించడమేనని విమర్శించారు. దీంతో ప్రజాస్వామ్య హక్కులను తీవ్రంగా ఉల్లంఘిస్తుందని ధ్వజమెత్తారు. ఇది ప్రజల సార్వభౌమాధి కారాన్ని సవాలు చేస్తోందని అన్నారు. స్థానిక ఎన్నికలను నిర్వహించడంతో దేశ సమాఖ్య నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగ కర్తవ్యాన్ని అతిక్రమించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. అవిశ్వాస తీర్మానంతో ప్రభుత్వాన్ని గద్దె దించి, అసెంబ్లీని రద్దు చేస్తే, ఉప ఎన్నికల ద్వారా ఏర్పడే అసెంబ్లీకి గత ప్రభుత్వ పదవీకాలం మాత్రమే మిగిలి ఉంటుందని కమిటీ సిఫారసు చేస్తోందని విమర్శించారు. ఇది ఖర్చు తగ్గించే చర్య అనే వాదనకు విరుద్ధంగా ఉందని, ఎన్నికలను కేవలం ఖర్చుగా చూడడం అప్రజాస్వామికమని అన్నారు. ఇది సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే, రాష్ట్రాల హక్కులను హరించి, ప్రజల సార్వభౌమాధికారాన్ని సవాలు చేసే చర్య అని మండిపడ్డారు. కేంద్రీకృత ప్రభుత్వ వ్యవస్థను సాకారం చేయాలన్న ఆర్ఎస్ఎస్, బీజేపీ ఎజెండాను అమలు చేసే ప్రయత్నమని విమర్శించారు. ఇది శాసనసభ అధికారాలను, హక్కులను నిర్వీర్యం చేస్తుందని కూడా తీర్మానంలో పేర్కొన్నారు.

దక్షిణ కొరియా రచయిత్రి హాన్ కాంగ్‌కు నోబెల్

(మొదటిపేజీ తరువాయి)

ఆమె తన గద్య కవిత్వంతో కండ్లకు కట్టారని స్వీడిష్ అకాడమీ పేర్కొంది. అంతకుముందు ఏడాది (2023) నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోసె అవార్డును అందుకున్నారు. వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14 వరకు కొనసాగనుంది. వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో నోబెల్ గ్రహీతల పేర్లను ఇప్పటికే వెల్లడించారు. గురువారం సాహిత్యంలో విజేతను ప్రకటించగా 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డు ప్రదానం చేస్తున్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్ఫ్రెడ్ నోబెల్ మరణించగా 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు) నగదు అందుతుంది. వీటిని డిసెంబర్ 10న అవార్డు గ్రహీతలకు అందజేస్తారు.

అల్విదా

రతన్ టాటాకు కడసారి వీడ్కోలు


ముంబయి : దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గౌరవ చైర్మెన్ రతన్ టాటా అంత్యక్రియలు ప్రభుత్వలాంఛనాలతో ముగిశాయి. గురువారం ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్ నుంచి వర్లి స్మశాన వాటిక వరకు రతన్ టాటా అంతిమయాత్ర జరిగింది. అంతకు ముందు రాజకీయ, పారిశ్రామిక వేత్తలు, క్రీడాకారులు సహచరులు పలువురు ఆయన్ను చివరి సారిగా చూసేందుకు తరలి వచ్చారు. వేలాది ప్రజలు, అభిమానులు కడసారి వీడ్కోలు పలికారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. కేంద్రం తరపున హోం శాఖ మంత్రి అమిత్ షా పాల్గొన్నారు.

పారిశ్రామిక సంఘాల నివాళ్లు

వ్యాపార సామ్రాజ్యానికి రతన్ టాటా రోల్ మోడల్ (మార్గదర్శి) అని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) పేర్కొంది. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొంది. రతన్ టాటా భారత దేశంపైనే చెరగని ముద్ర వేశారని ఫిక్కీ ప్రెసిడెంట్ అనీష్ షా పేర్కొన్నారు. రతన్ టాటా భారత పరిశ్రమకు లెజెండ్ అని కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఛైర్మన్ సంజీవ్ పూరి పేర్కొన్నారు. ఆయన నుంచి తాము ఎన్నో నేర్చుకున్నామని తెలిపారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలోనూ రతన్ టాటా చెరగని ముద్ర వేశారన్నారు.

పాక్‌లోనే అత్యధిక 'మరణశిక్షలు'

ప్రపంచవ్యాప్తంగా 26 శాతం ఇక్కడే



ఇస్లామాబాద్: మరణశిక్షలు విధించడంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ అగ్రగామిగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షలు ఎదుర్కొంటున్న వారిలో 26శాతం ఇక్కడే ఉన్నట్టు తాజా నివేదిక వెల్లడించింది. మొత్తంగా 2024 నాటికి పాకిస్థాన్‌లో 6161 మంది దోషులు మరణశిక్షను ఎదుర్కొంటున్నారని తెలిపింది.

'పాకిస్థాన్‌లో మరణశిక్షలు' పేరుతో లాహోర్ కేంద్రంగా పనిచేసే జస్టిస్ ప్రాజెక్ట్ పాకిస్థాన్ (జేపీపీ) అనే న్యాయసేవల స్వచ్ఛంద సంస్థ వార్షిక నివేదికను విడుదల చేసింది. గతేడాది వరకు ఉన్న మరణశిక్షల సంఖ్య 2024 నాటికి 6161కి పెరిగిందని తెలిపింది. ఇటువంటి ఖైదీలు అత్యధికంగా పంజాబ్ ప్రావిన్సులోనే అత్యధికంగా 2505 మంది ఖైదీలు మరణశిక్ష ఎదుర్కొంటుండగా.. ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలో 2,311 మంది మరణశయ్యపై ఉన్నట్టు తెలిపింది.ప్రపంచవ్యాప్తంగా విధిస్తోన్న మరణశిక్షల్లో ఇది 26శాతమని, ప్రపంచవ్యాప్తంగా మరణశిక్షలు అమలవుతున్న వాటిలో 13శాతం ఇక్కడేనని తాజా నివేదిక పేర్కొంది. 2004 నుంచి ఇప్పటివరకు 4,500 మందికి మరణశిక్ష విధించిందని, కనీసం రోజుకు ఒకరికి ఈ శిక్ష పడుతుందని తెలిపింది.



గాజా స్కూలుపై ఇజ్రాయిల్ దాష్టీకం

- 28మంది మృతి, 54 మందికి తీవ్రగాయాలు
- సైనిక కాన్వాయ్‌పై దాడి చేశామన్న హమాస్
- లెబనాన్‌లో ఐరాస స్థావరాలపై దాడులు

దేర్ అల్ బాలాహ్, గాజా, బీరుట్ : గాజాపై ఇజ్రాయిల్ కర్కశ దాడులు కొనసాగుతున్నాయి. నిర్వాసితులైనవారు తలదాచుకున్న స్కూలుపై ఇజ్రాయిల్ ఆర్మీ దాడులు చేయడంతో 28మంది ప్రాణాలు కోల్పోగా, మరో 54మంది తీవ్రంగా గాయపడ్డారు. దాడి చేయడానికి ముందు ఇజ్రాయిల్ ఆర్మీ ఎటువంటి హెచ్చరికలు చేయలేదు. బాంబు దాడుల ధాటికి పిల్లలు, మహిళల శరీరాలు ఛిద్రమై రోడ్లపై చెల్లాచెదురుగా పడివున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దుస్తులను బట్టి అందులో తమవారెవరో గుర్తించడానికి కుటుంబ సభ్యులు తంటాలు పడుతున్నారు. క్షతగాత్రులను, మృతదేహాలను అంబులెన్సుల్లో దేర్ అల్ బాలాహ్‌లోని అల్ అక్సా ఆస్పత్రికి తీసుకొచ్చినట్లు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. ఖాన్ యూనిస్ నగరంలో నలుగురు పాలస్తీనియన్లను, జాబాలియా శరణార్థ శిబిరంలో ముగ్గురిని ఇజ్రాయిల్ బలగాలు హత్య చేశాయి. వరుస దాడులతో పరిస్థితులు భయానకంగా మారడంతో ఉత్తర గాజాలో ఐక్యరాజ్య సమితి స్కూళ్లు, ఆస్పత్రులను మూసివేశారు. ఏడాది కాలంగా సాగుతున్న ఈ దాడుల్లో ఇప్పటివరకు గాజాలో 42,065మంది మరణించగా, 97,886మంది గాయపడ్డారు. ఇదిలావుండగా, ఇజ్రాయిల్ సాయుధ వాహనాలు, సైనికులు వున్న ప్రాంతంపై తాము దాడి జరిపినట్లు హమాస్ తెలిపింది.

లెబనాన్‌లో యుఎన్ బలగాలపై దాడులు

మరోవైపు లెబనాన్ దక్షిణ సరిహద్దుల్లో ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక బలగాలు వున్న స్థావరాలపై ఇజ్రాయిల్ దాడులు జరిపింది. ఈ దాడిలో ఇద్దరు శాంతి పరిరక్షకులు గాయపడ్డారు. సరిహద్దుకు దగ్గరగా వున్న స్థావరాల నుండి ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ కోరినప్పటికీ యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్ తిరస్కరించింది.

నెతన్యాహుకు బైడెన్ ఫోన్ కాల్

మరోవైపు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఫోన్ చేశారు. ఇజ్రాయిల్‌కు పూర్తి స్థాయిలో తమ మద్దతుందని బైడెన్ హామీ ఇచ్చారు. కమలా హారిస్ కూడా ఈ చర్చలో పాల్గొన్నట్లు వైట్‌హౌస్ తెలిపింది. ఇరాన్‌పై దాడి చేసే అంశంపై ఇరువురు నేతలు దాదాపు 30 నిముషాలు చర్చించినట్లు అధ్యక్ష భవనం వర్గాలు పేర్కొన్నాయి.పశ్చిమాసియాలో పరిణామాలపై కతార్ విదేశాంగ మంత్రితో కీలకమైన చర్చలు జరిపినట్లు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ భాగే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాల్పుల విరమణ కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయని లెబనాన్ తాత్కాలిక ప్రధాని నజీబ్ మికాతి చెప్పారు. అమెరికా, ఫ్రాన్స్ నేతల మధ్య చర్చలు జరుగుతున్నాయన్నారు.

ఢిల్లీలో మళ్లీ కొకైన్ స్వాధీనం

- పట్టుబడిన రూ.2వేలకోట్ల విలువైన సరుకు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు భారీ మొత్తంలో కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. గురువారం రమేశ్‌నగర్‌లో దాదాపు 200 కిలోల కొకైన్ పట్టుకున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దాని ధర రూ.2వేలకోట్లకుపైగా ఉంటుందని అంచనా. నైరుతి ఢిల్లీలోని మహిపాల్‌పూర్‌లో రూ.5వేలకోట్లపైగా విలువైన 562 కిలోల డ్రగ్స్‌ను సీజ్ చేశారు. పశ్చిమ ఢిల్లీలోని రమేశ్‌నగర్ ప్రాంతంలో దాడులు కొనసాగుతున్నాయని ఓ అధికారి పేర్కొన్నారు. ప్రస్తుతం ఒకరిని అరెస్టు చేశామని.. నిందితుడిని మహ్మద్ షఫీగా గుర్తించారు. రమేష్ నగర్‌లో కొకైన్‌ను స్వాధీనం చేసుకున్న గోదాములో డ్రగ్స్‌ను ఉంచిన వ్యక్తి బ్రిటిష్ పౌరుడు కాగా.. కొకైన్‌ను అక్కడే ఉంచి అతను పరారయ్యాడు. ఇంతకు ముందు అక్టోబర్ 2న మహిపాల్‌పూర్ ప్రాంతంలోని ఓ గోదాం నుంచి 560 కిలోలకుపైగా కొకైన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ జోరు సాగేనా?

గుజరాత్‌తో రంజీ పోరు నేటి నుంచి

నవతెలంగాణ-హైదరాబాద్



అపెక్స్ కౌన్సిల్‌లో అంతర్గత కుమ్ములాటలు, జట్టు సెలక్షన్స్‌లో అవినీతి మరకలతో హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఇంతకాలం వార్తల్లో నిలిచింది. సుదీర్ఘ విరామం అనంతరం క్రికెట్‌లో ప్రతిభ, విజయాలతో పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తోంది. గత సీజన్లో రంజీ ప్లేట్ చాంపియన్‌గా నిలిచిన హైదరాబాద్.. ఇటీవల ఆల్ ఇండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ టోర్నమెంట్ విజేతగా అవతరించింది. దీంతో, హైదరాబాద్ రంజీ జట్టుపై అంచనాలు ఏర్పడటం మొదలైంది. గత సీజన్ నుంచి రెడ్‌బాల్ ఫార్మాట్‌లో అజేయంగా నిలిచిన హైదరాబాద్ ఈ ఏడాది రంజీ ట్రోఫీపై కన్నేసింది. స్టార్ ఆటగాడు తిలక్ వర్మ సారథ్యంలో హైదరాబాద్ బరిలోకి దిగుతుంది. భారత్, బంగ్లాదేశ్ టీ20 సిరీస్ జట్టులో ఉన్న తిలక్ వర్మ.. తొలి మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. దీంతో రాహుల్ సింగ్ సారథ్య బాధ్యతలు తీసుకోనున్నాడు.

అందరూ ఫామ్‌లోనే.. : హైదరాబాద్ జట్టులో అందరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. రాహుల్ సింగ్, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు బ్యాటింగ్ బాధ్యతలను మోయనున్నారు. కార్తికేయ కక్, సి.వి మిలింద్‌లతో కలిసి రవితేజ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ కెరీర్ భీకర ఫామ్‌లో ఉన్నాడు. అతడి మాయ ముంగిట ప్రత్యర్థి బ్యాటర్లు నిలువటం లేదు. నేడు గుజరాత్‌తో మ్యాచ్‌లో త్యాగరాజన్ స్పిన్ మాయజాలం జట్టు విజయావకాశాలను ప్రభావితం చేయనుంది. మరోవైపు, గుజరాత్ సైతం బలమైన జట్టు. యువ ఆటగాళ్లతో ఉత్సాహం మీదున్న గుజరాత్‌ను సొంతగడ్డపై హైదరాబాద్ ఏ మేరకు నిలువరిస్తుందో చూడాలి. హైదరాబాద్, గుజరాత్ రంజీ మ్యాచ్ నేడు ఉదయం 9.30 గంటలకు సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో ఆరంభం కానుంది.

ఇదిలా ఉండగా, రంజీ ట్రోఫీ ఈ సీజన్‌లో కొత్తగా కనువిందు చేయనుంది. గతంలో ఒకే షెడ్యూల్‌లో టోర్నమెంట్ పూర్తయ్యేది. ఈ సీజన్ నుంచి టోర్నమెంట్ షెడ్యూల్‌లో కీలక మార్పులు చేశారు. ప్రతి జట్టు గ్రూప్ దశలో తొలి విడతలో ఐదు మ్యాచులు ఆడనుంది. ఆ తర్వాత సయ్యద్ ముస్తాక్ అలీ టీ20, విజయ్ హజారే 50 ఓవర్ల టోర్నమెంట్లు జరుగుతాయి. అనంతరం మళ్లీ రెండో విడతలో రంజీ ట్రోఫీ షురూ అవుతుంది. టోర్నమెంట్‌ను రెండు దశల్లో నిర్వహించటం ఆటగాళ్లకు ఉపయుక్తంగా ఉంటుందని అనుకున్నా...ఆ ప్రభావం ఏ విధంగా ఉండేది టోర్నమెంట్ ఫలితంపైనే ఆధారపడి ఉంటుంది.

దసరాకు క్రికెట్ ధమాకా

ఉప్పల్‌లో రేపు భారత్, బంగ్లా టీ20
తెలుగు అభిమానుల్లో కనిపిస్తున్న జోష్

నవతెలంగాణ-హైదరాబాద్



తెలంగాణ క్రికెట్ అభిమానులకు పూల పండుగ, పరుగుల పండుగ ఒకే రోజు వచ్చింది. తెలంగాణలో అతిపెద్ద పండుగ దసరా. హైదరాబాద్ అంటే బిర్యాని, చాయ్‌తో పాటు క్రికెట్ కూడా గుర్తుకొచ్చేలా ఇక్కడి అభిమానులు స్టేడియానికి పోటెత్తుతారు. ఇప్పుడు ఈ రెండు పండుగలు ఈ శనివారం ఉప్పల్ స్టేడియంలో జరుగనున్నాయి. దసరా రోజే భారత్, బంగ్లాదేశ్ టీ20 మ్యాచ్ జరుగనుంది. దీంతో అభిమానులు దసరా ధమాకా మ్యాచ్ పట్ల సూపర్ క్రేజ్‌తో ఉన్నారు. తొలి రెండు మ్యాచుల్లో ఏకపక్ష విజయాలు సాధించిన టీమ్ ఇండియా 2-0తో ఇప్పటికే సిరీస్‌ను సొంతం చేసుకుంది. మూడో మ్యాచ్‌లోనూ నెగ్గి క్లీన్‌స్వీప్ విజయంపై సూర్యసేన కన్నేసింది.

నగరంలో క్రికెటర్లు: మూడో టీ20 మ్యాచ్ కోసం భారత్, బంగ్లాదేశ్ క్రికెటర్లు హైదరాబాద్‌కు చేరుకున్నారు. న్యూఢిల్లీలో రెండో టీ20 మ్యాచ్‌లో గెలుపొందిన భారత జట్టు గురువారం హైదరాబాద్‌లో అడుగుపెట్టింది. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో భారత్, బంగ్లాదేశ్ క్రికెటర్లకు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అపెక్స్ కౌన్సిల్ సభ్యులు, అభిమానులు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా హోటల్‌కు చేరుకున్న క్రికెటర్లు శుక్రవారం ప్రాక్టీస్ సెషన్లో పాల్గొననున్నారు.

టీమ్ ఇండియా తీన్‌మార్

ఆసియా టీటీలో వరుసగా మూడో కాంస్యం



న్యూఢిల్లీ : భారత టేబుల్ టెన్నిస్ మెన్స్ జట్టు ఆసియా చాంపియన్‌షిప్స్‌లో హ్యాట్రిక్ పతకాలు సాధించింది. వరుసగా మూడోసారి కాంస్య పతకం సొంతం చేసుకుంది. గురువారం జరిగిన మెన్స్ సెమీఫైన్లో అగ్రజట్టు చైనా చేతిలో భారత్ పరాజయం పాలైంది. అచంట శరత్ కమల్, మానవ్ ఠాకర్, హర్మీత్ దేశాయ్‌లు తమకంటే మెరుగైన ర్యాంకర్ల చేతిలో పరాజయం పాలయ్యారు. చైనాతో సెమీస్ సమరంలో పరాజయం పాలైనా.. టీమ్ ఇండియా పతకం ఖాయం చేసుకుంది. సెమీస్‌కు చేరుకుని కనీసం కాంస్య పతకం సొంతం చేసుకుంది. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు ఇది ఓవరాల్‌గా ఏడో పతకం. భారత మహిళల జట్టు తొలిసారి ఆసియా పోటీల్లో కాంస్య పతకం సాధించి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. వరల్డ్ నం.11 యున్ జు చేతిలో శరత్ కమల్ 7-11, 10-12, 9-11తో ఓటమి చెందగా..వరల్డ్ నం.22 చేతిలో మానవ్ 9-11, 11-8, 3-11, 11-13తో పోరాడి ఓడాడు. దేశాయ్ 6-11, 7-11, 7-11తో వరల్డ్ నం.70 హుయాంగ్ చేతిలో ఓటమి చెందాడు. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో పతకాలు సాధించిన టేబుల్ టెన్నిస్.. అదే జోరు ఆసియా క్రీడల్లో చూపించకపోవటం గమనార్హం. 2018 ఆసియా క్రీడల్లో మాత్రమే భారత టేబుల్ టెన్నిస్ పతకం సాధించగలిగింది.

స్పెయిన్ బుల్ అల్విదా

రిటైర్మెంట్ ప్రకటించిన నాదల్



న్యూఢిల్లీ : ప్రపంచ టెన్నిస్ దిగ్గజం, స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్ ప్రొఫెషనల్ టెన్నిస్‌కు వీడ్కోలు పలుకనున్నాడు. నవంబర్‌లో జరిగే డెవిస్ కప్ ఫైనల్స్ తన కెరీర్‌కు ఆఖరు అని నాదల్ ఓ వీడియో సందేశంలో వెల్లడించాడు. ' ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి వీడ్కోలు తీసుకుంటున్నానని మీకు చెప్పేందుకు మీ ముందుకొచ్చాను. గత కొన్నేండ్లు కఠినంగా సాగాయి. ముఖ్యంగా గత రెండేండ్లుగా ఇబ్బంది పడ్డాను. గతంలో అవధుల్లేని ఆట ఆడలేనని అర్థం చేసుకున్నాను. డెవిస్ కప్ ఫైనల్స్ నా కెరీర్‌లో ఆఖరు పోరు కానుంది' అని నాదల్ తెలిపాడు. టెన్నిస్ ఓపెన్ శకంలో అత్యధికంగా 14 ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్స్ సాధించిన రఫెల్ నాదల్.. ఓవరాల్‌గా 22 గ్రాండ్‌స్లామ్ విజయాలు సాధించాడు. రోజర్ ఫెదరర్, నొవాక్ జకోవిచ్‌లతో సుదర్ఘ కాలం పోటీపడిన రఫెల్ నాదల్ 92 ఏటీపీ టైటిల్స్ సైతం సాధించాడు.

బ్రూక్ ట్రిపుల్, రూట్ డబుల్

ఇంగ్లాండ్ బ్యాటర్ల శతకాల మోత



ముల్తాన్ (పాకిస్థాన్) : ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (317, 322 బంతుల్లో 29 ఫోర్లు, 3 సిక్స్‌లు) ట్రిపుల్ సెంచరీతో చెలరేగగా.. స్టార్ ఆటగాడు జో రూట్ (262, 375 బంతుల్లో 17 ఫోర్లు) డబుల్ సెంచరీతో కదంతొక్కాడు. జీవం లేని ముల్తాన్ పిచ్‌పై బ్రూక్, రూట్‌లు శతకాల మోత మోగించటంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. జాక్ క్రాఫ్లీ (78, 85 బంతుల్లో 13 ఫోర్లు), బెన్ డకెట్ (84, 75 బంతుల్లో 11 ఫోర్లు) సైతం రాణించగా 150 ఓవర్లలో 823/7 పరుగులకు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లరేషన్ ప్రకటించింది. పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో 556 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 152/6తో ఎదురీదుతోంది. మరో 115 పరుగుల వెనుకంజలో నిలిచిన పాకిస్థాన్.. బ్యాటింగ్ లైనప్‌ను కోల్పోయింది. తొలి టెస్టులో నేడు ఆఖరు రోజు. ఉదయం సెషన్లోనే చివరి నాలుగు వికెట్లు పడగొట్టి మరోసారి బ్యాట్ పట్టే అవసరం లేకుండా విజయం సాధించాలని ఇంగ్లాండ్ భావిస్తోంది.



ఆద్యంతం నవ్వుతూనే ఉంటారు

సుహాస్, సంగీర్తన హీరో, హీరోయిన్లుగా 'జనక అయితే గనక' చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల తెరకెక్కించారు. శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రాన్ని హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. దసరా సందర్భంగా ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గురువారం మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు డైరెక్టర్ బలగం వేణు, వశిష్టలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

దిల్ రాజు మాట్లాడుతూ, 'దసరా సందర్భంగా చాలా చిత్రాలు వస్తున్నాయి. వస్తున్న ఆరేడు చిత్రాల్లో ఇలాంటి మంచి చిత్రం వచ్చినప్పుడు.. మీడియానే ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇలాంటి చిన్న చిత్రాలు తీయాలనే ఆత్రుత, భయం రెండూ ఉంటాయి. చిన్న చిత్రాలతోనే ఎక్కువ టాలెంట్ బయటకు వస్తుంది. ఈ చిత్రం బాగా ఆడితేనే టెక్నీషియన్లు, ఆర్టిస్టులకు మంచి పేరు, ఆఫర్లు వస్తాయి. ఆద్యంతం నవ్వించేలా ఉందని అందరూ చెబుతున్నారు' అని అన్నారు.

'మా మూవీని చాలా చోట్ల ప్రదర్శించాం. మీడియా కూడా మా సినిమాను చూసింది. అందరూ మంచి ప్రశంసలు కురిపించారు. నాకు ఇంత మంచి టీం ఇచ్చిన దిల్ రాజుకి థ్యాంక్స్. సుహాస్ వల్లే ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లింది. మలయాళీ అయినా సంగీర్తన తెలుగులో డబ్బింగ్ చెప్పారు. ఈ మూవీలో చేసిన ఆర్టిస్టులందరికీ, టెక్నికల్ టీంకు థ్యాంక్స్' అని సందీప్ రెడ్డి బండ్ల చెప్పారు.

సుహాస్ మాట్లాడుతూ, 'మా చిత్రానికి అన్ని చోట్లా మంచి రెస్పాన్స్ వచ్చింది. మీడియా కూడా మా చిత్రంపై ప్రశంసలు కురిపిస్తోంది. ఇంత మంచి సినిమాను నాకు ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్' అని తెలిపారు. 'నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన మా దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్. సినిమా చూసిన వారంతా కూడా ఎంతో సంతోషంగా థియేటర్ నుంచి బయటకు వస్తున్నారు. వారి ప్రేమను కురిపిస్తున్నారు' అని సంగీర్తన అన్నారు.

ఒకేసారి 5 సినిమాలు




మహేష్‌రెడ్డి, రామ్ నందా, హిమనందా

కొత్త కంటెంట్‌తో సినిమాలను అందించేందుకు టాలీవుడ్ మేకర్లు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో హెచ్‌ఎన్ క్యూబ్ ప్రొడక్షన్ అనే కొత్త సంస్థ టాలీవుడ్‌లోకి అడుగిడింది. హెచ్‌ఎన్ క్యూబ్ ప్రొడక్షన్ లోగో, మోషన్ పోస్టర్‌ను గురువారం వ్యాపారవేత్త మహేష్ రెడ్డి చేతుల మీదుగా లాంచ్ చేయించారు. ఈ ప్రొడక్షన్ హౌస్‌లో ప్రస్తుతం ఐదు చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నాయి. హిమ నందా గజా సమర్పణలో రామ్ నందా దర్శక, నిర్మాతగా హెచ్‌ఎన్ క్యూబ్ ప్రొడక్షన్‌లో వరుసగా ఐదు చిత్రాలు రాబోతోన్నాయి.

దర్శక, నిర్మాత రామ్ నందా మాట్లాడుతూ, 'రియల్‌ఎస్టేట్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చాను.2002 నుంచి సినిమా ఫీల్డ్‌లో ఉన్నాను. నాకంటూ ఓ మూవీ ఆఫీస్ 2002 నుంచే ఉండేది. 'ప్రాణం' సినిమాని నా ఫ్రెండ్ మల్లి చేసినప్పుడు ఫస్ట్ నుంచి లాస్ట్ వరకు ప్రయాణించాను. సినిమాల మీద నాకు చాలా పట్టు ఉంది. హెచ్‌ఎన్ క్యూబ్ లోగోలో నా ఫ్యామిలీ మొత్తాన్ని సూచించేలా లోగోను నేనే రూపొందించాను. ప్రస్తుతం మా ప్రొడక్షన్ నుంచి ఐదు చిత్రాలు 'ప్రేమలు- పెళ్లిళ్లు', 'మనసు', 'ఎల్‌ఎస్‌ఎల్‌ఎమ్', 'గతి', 'రామున్ని నేనే- రావణున్ని నేనే' రాబోతోన్నాయి. అన్ని చిత్రాలకు సంబంధించిన కథలు, స్క్రిప్టులు రెడీగా ఉన్నాయి. ఇప్పుడు ఒక దాని తరువాత ఒక చిత్రాన్ని చేస్తాను. ప్రేమలు, పెళ్లిళ్ల మూవీని ముందుగా సెట్స్ మీదకు తీసుకొస్తాను. ఇందులో కొత్త వారినే తీసుకోవాలని అనుకుంటున్నాను. ఆల్రెడీ ప్రేమలు,పెళ్లిళ్ల సాంగ్స్ అన్నీ కంప్లీట్ చేశాను' అని తెలిపారు.

'రామ్ నందాతో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. ఆయన సినిమాల్లోకి రావడం, ఒకేసారి ఐదు చిత్రాలు నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. ఆయనకు మంచి సక్సెస్ దక్కాలి' అని వ్యాపార వేత్త మహేష్ రెడ్డి అన్నారు.

పక్కా మాస్ బీట్‌తో గుంగురు..



గోపీచంద్, కావ్యాథాపర్

గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల ఫస్ట్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. దసరా కానుకగా నేడు (శుక్రవారం) గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనేపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్, సాంగ్స్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలని మరింతగా పెంచాయి.

మేకర్స్ గురువారం 'గుంగురు గుంగురు..' సాంగ్‌ని రిలీజ్ చేశారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మాస్ బీట్స్‌తో పెర్ఫెక్ట్ ఫెస్టివల్ నెంబర్‌గా కంపోజ్ చేసిన ఈ సాంగ్ అదిరిపోయింది. సురేష్ గంగుల రాసిన మ్యాసీ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. భీమ్స్ సిసిరోలియో, 'మాయిపిలో' రోహిణి సోరట్ తమ ఎనర్జిటిక్ వోకల్స్‌తో అదరగొట్టారు. ఈ సాంగ్‌లో గోపీచంద్, కావ్యా థాపర్ మాస్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అదరగొట్టారు. వైబ్రెంట్ సెట్స్‌లో షూట్ చేసిన ఈ సాంగ్‌లోని విజువల్స్ గ్రాండ్‌గా ఉన్నాయి. థియేటర్స్‌లో ఈ సాంగ్ పండగలా ఉండబోతోంది అని చిత్ర బృందం తెలిపింది.

శ్రీనువైట్ల సినిమా అంటే ఎమోషన్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా ఉంటుంది. ఈ సినిమా కూడా ఆయన మార్క్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో గోపీచంద్ విశ్వంగా భిన్న క్యారెక్టర్ చేశారు. గతంలో ఆయన ఇలాంటి పాత్రను చేయలేదు. ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న ఓ బర్నింగ్ ఇష్యూని కూడా ఈ సినిమాలో చూపించబోతున్నాం. ఈ పాయింట్ అందరికీ కచ్చితంగా కనెక్ట్ అవుతుంది. అలాగే ఇందులో ఫాదర్, డాటర్ ఎమోషన్ కూడా అందరిని భావోద్వేగానికి గురి చేస్తుంది. దసరా పండగ నేపథ్యంలో వస్తున్న మా సినిమా కచ్చితంగా బిగ్ హిట్ అవుతుందని ఆశిస్తున్నాం అని మేకర్స్ తెలిపారు. ఈచిత్రానికి దర్శకత్వం: శ్రీను వైట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కృతి ప్రసాద్, సహ నిర్మాత: వివేక్ కూచిబొట్ల, డీవోపీ: గుహన్, సంగీతం: చైతన్ భరద్వాజ్, రైటర్స్: గోపీ మోహన్, భాను-నందు, ప్రవీణ్ వర్మ, ఎడిటర్: అమర్ రెడ్డి కుడుముల, ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె, ఫైట్ మాస్టర్: రవి వర్మ దినేష్ సుబ్బరాయన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కొల్లి సుజిత్ కుమార్, ఆదిత్య చెంబోలు.

నవచిత్రం

ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో



రానా, శ్రావ్య, తిరువీర్


వైవిధ్యమైన పాత్రలు, సినిమాలతో వెర్సటైల్ యాక్టర్‌గా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు తిరువీర్. ఆయన హీరోగా కొత్త సినిమా 'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభమైంది.

బై 7పి.ఎం.ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వంలో సందీప్ అగరం, అష్మితా రెడ్డి ఈ మూవీని నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రోళ్ళు' ఫేమ్ టీనా శ్రావ్య కథానాయిక. ముహూర్తం సన్నివేశానికి రానా దగ్గుబాటి క్లాప్ కొట్టగా, సందీప్ అగరం కెమెరా స్విచ్ ఆన్ చేశారు. రాహుల్ శ్రీనివాస్ గౌరవ దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా నిర్మాతలు సందీప్ అగరం, అష్మితా రెడ్డి మాట్లాడుతూ, 'మా సినిమాను సపోర్ట్ చేయటానికి వచ్చిన రానాకి, ఇతర సినీ పెద్దలు, ప్రముఖులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలలు. కామెడీ డ్రామా జోనర్‌లో సినిమాను రూపొందిస్తున్నాం. దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ కొత్త పాయింట్‌తో సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ కథని అంగీకరించి, మా బ్యానర్‌లో నటిస్తున్న హీరో తిరువీర్‌కి థ్యాంక్స్' అని అన్నారు.

'ఈ సినిమా కామెడీ డ్రామా మూవీగా అలరించనుంది. నవంబర్ 7 నుంచి ఎస్.కోట, వైజాగ్ ప్రాంతాల్లో చిత్రీకరణను జరుపబోతున్నాం. అవకాశం ఇచ్చిన హీరో తిరువీర్‌కి, నిర్మాతలు సందీప్ అగరం, అష్మితారెడ్డికి ధన్యవాదాలు' అని దర్శకుడు రాహుల్ శ్రీనివాస్ చెప్పారు. తిరువీర్, టీనా శ్రావ్య రోహన్ రాయ్, నరేంద్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: రాహుల్ శ్రీనివాస్, కో ప్రొడ్యూసర్: కల్పనా రావ్, సినిమాటోగ్రఫీ: ఎస్.సోమశేఖర్, మ్యూజిక్: కళ్యాణ్ నాయక్, ఎడిటర్: నరేష్ అడుప, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: పజ్జయ్ కొనిగారి, ప్రొడక్షన్ డిజైనర్: ఫణి తేజ ముసి.

ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్



నేహా పాండే, రాహుల్ విజయ్

'డియర్ మేఘ', 'భాగ్ సాలే' వంటి డిఫరెంట్ మూవీస్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న నిర్మాణ సంస్థ వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్. అర్జున్ దాస్యన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సంస్థ ప్రస్తుతం తమ ప్రొడక్షన్ నెం.4గా 'ఖేల్ ఖతమ్ దర్వాజా బంద్' చిత్రాన్ని నిర్మిస్తోంది.

ఈ చిత్రంలో రాహుల్ విజయ్, నేహా పాండే హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్‌ను హీరో రానా దగ్గుబాటి లాంచ్ చేశారు. టైటిల్ ఇంట్రెస్టింగ్‌గా ఉండి ఆకట్టుకుందన్న ఆయన మూవీ టీమ్‌కు బెస్ట్ విషెస్ అందించారు.

ఈ సినిమాను హిలేరియస్ ఫన్ రైడ్‌గా నూతన దర్శకుడు అశోక్ రెడ్డి కడదూరి రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

అజయ్ ఘోష్, మురళీధర్ గౌడ్, గెటప్ శ్రీను, రచ్చ రవి, రవివర్మ, గంగవ్వ, జయశ్రీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కాస్ట్యూమ్స్ - స్ఫూర్తి రావు, ఆర్ట్ డైరెక్టర్ - మోహన్ జి, కొరియోగ్రఫీ - ఈశ్వర్ పెంటి, ఎడిటర్ - ఉదయ్ కుమార్ డి, క్రియేటివ్ హెడ్ - బాబ్ సునీల్, డీవోపీ - కార్తీక్ కొప్పెర, మ్యూజిక్ డైరెక్టర్ - సురేష్ బొబ్బిలి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.